ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 70, పేజీలు : 12 వెల : 6.50

కారు నంబరుకు రూ. 132 కోట్ల ధర!

అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్ ప్రీత్‌సింగ్ అరెస్టు

5లో


ఎన్‌సిపి అధినేత పవార్


సిపిఐ అగ్రనేత డి. రాజా


టిఎంసి అధినేత్రి మమత

# 3 పార్టీలకు ఝలక్


## ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల జాతీయ హోదాను రద్దు చేసిన సిఇసి

### ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదా

### ఆరు పార్టీలకు రాష్ట్ర హోదా రద్దు

### బిఆర్ఎస్‌కు ఏపిలో రాష్ట్ర హోదా లేదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటుకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనేక సమీకరణాలు హటాత్తుగా తెరపైకి వస్తున్నాయి. అందులోభాగంగానే సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటివరకూ జాతీయ పార్టీలుగా చెలామణి అయిన తృణమూల్‌కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీలకు జాతీయ హోదాను తొలగిస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీనితో కేంద్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా మారుతున్న శరద్‌పవార్, బెంగాల్ టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీలకు ఒకవిధంగా ప్రతిష్టకు భంగం వాటిల్లినట్లే భావించాలి. అంతేకాకుండా కేంద్ర ఎన్నికలసంఘం ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి జాతీయ హోదాను కల్పించింది. పంజాబ్, ఢిల్లీల్లో అధికారంలో ఉన్న ఆపార్టీ జాతీయ హోదాకు అవసరమైన అన్ని నిబంధనలు భర్తీచేసుకుంది. గతనెలలోనే ఎన్నికల సంఘం ఎన్‌సిపి, టిఎంసి, సిపిఐల వాదనలను విన్నది. ఇందుకు సంబంధించి గతంలోనే ఈపార్టీలకు నోటీసులు జారీచేయడంతో వారంతా తమతమ వాదనలు వినిపించారు. సార్వత్రిక ఎన్నికలవరకూ తమ పార్టీలకు జాతీయ హోదాను కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆపార్టీల న్యాయవిభాగాలు వాదనలు వినిపించాయి. ప్రస్తుత లోక్‌సభలో వాటి జయాపజయాల ఆధారంగానే వాటికి నోటీసులు జారీచేసామని చెపుతోంది. ఎన్నికల సంఘం నిబంధనలప్రకారం ఎన్నికల చిహ్నాలు గుర్తింపు కేటాయింపుల ఉత్తర్వులు 1968 ప్రకారం లోక్‌సభ ఎన్నికల్లో ఏదేని రాష్ట్రంలో ఒక పార్టీకి ఆరుశాతం ఓట్లు లభిస్తేనే జాతీయ హోదా లభిస్తుంది. లేదా ఆపార్టీనుంచి గెలిచిన ఎంపిల్లో కనీసం ≫2



# కలవరపెడుతున్న కరోనా

### దేశంలో ఒక్కరోజులోనే ఆరువేల కేసులు

### విస్తరిస్తున్న కొత్త వేరియంట్లు

### మొదలైన మాక్ డ్రిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశంలో కొవిడ్ 19 కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి కేంద్ర ఆరోగ్యశాఖ దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తోంది. గత కొన్ని రోజులుగా కొత్త కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతుండటం కలవరపెడుతోంది. వైరస్ వ్యాప్తి కట్టడికి ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు మళ్లీ నిబంధనలను అమల్లోకి తెచ్చాయి. అటు కేంద్ర ప్రభుత్వంకూడా అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించే ఆసుపత్రుల్లో సౌకర్యాలపై సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు మాక్‌డ్రిల్ నిర్వహిస్తోంది. కొవిడ్ 19 కట్టడికి ఆస్పత్రుల సంసిద్ధతను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది.

దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు సోమవారం మాక్‌డ్రిల్ మొదలుపెట్టగా, మంగళవారం కూడా ఈప్రక్రియ కొనసాగనుంది. ఆస్పత్రుల్లో పడకలసామర్థ్యం, ఐసోలేషన్, ఆక్సిజన్ వసతి ఉన్న బెడ్‌లు, వెంటిలేటర్, ఐసియు బెడ్ల ≫2

# ఇంటర్ దాకా అమ్మ ఒడి

### ● పాఠ్యాంశాల వారీగా టీచర్లకు ప్రత్యేక శిక్షణ ● ఒప్పంద ఉపాధ్యాయులకు వేసవిలో తర్ఫీదు ● 3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు, ఉత్తీర్ణులకు టోఫెల్ ప్రైమరీ సర్టిఫికెట్ : సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్త ప్రతినిధి:** బడిఈడు పిల్లలు కచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యే దిశలో చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. స్కూళ్లకు వస్తున్న విద్యార్ధులపై నిరంతరం ట్రాకింగ్ ఉండాలన్నారు.సచివాలయాల,వాలంటీర్ల వ్యవస్థతో క్షేత్రస్థాయిలో విద్యాశాఖ సమన్వయంలో ఉందన్నారు. దీన్ని మరింత సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు. పిల్లలు పాఠశాలలకు రాని పక్షంలో కచ్చితంగా తల్లిదండ్రులకు సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. అమ్మఒడి కార్యక్రమాన్ని ఇంటర్ విద్యవరకు అందజేస్తామన్నారు. సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు.వచ్చే సంవత్సరంలో విద్యాకానుక, పాఠ్యాంశ ఉపాధ్యాయులు, 1998 డీఎస్సీ అభ్యర్ధులకు వేసవిలో శిక్షణ తరగతులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్(ఐఎఫ్‌పీ) ఏర్పాట్లు తదితరంశాలపై చర్చించారు.ఈ సమీక్షా సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ పిల్లలను కచ్చితంగా బడికి పంపే విధంగా అమ్మ ఒడిని వర్తింప చేస్తున్నామన్నారు. అమ్మఒడిని ఇంటర్ విద్యకు విస్తరిస్తున్న క్రమంలో ప్రతి విద్యార్ధిని ట్రాక్ చేయాలన్నారు.అందుకే డ్రాప్ అవుట్ అనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.దీనిపై ఎప్పటికప్పుడు సమర్ధవంతమైన పర్యవేక్షణ జరగాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆరంభం నాటికి ప్రతి విద్యార్ధి కానుకను అందించాలన్నారు. విద్యార్ధులకు పంపిణీ చేయాల్సిన పుస్తకాల ముద్రణ ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. మే 15 నాటికి అన్ని రకాలుగా సిద్ధమవుతున్నాయని సమావేశంలో అధికారులకు సిఎం జగన్ తెలిపారు.ఈ తేది నాటికి పుస్తకాల ముద్రణ పూర్తి చేసి, సకాలంలో విద్యార్థులకు అందించే విధంగా ముందుకు సాగాలన్నారు.

ప్రతి పాఠశాలల్లోను ప్రాథమిక విద్యాస్థాయి నుంచే పిల్లలకు ప్రతి సబ్జెక్టులోను పట్టుకోసం ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. దీనివల్ల చక్కటి పునాది ఏర్పడుతుందన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. గతంలో పాఠ్యంశాల ఉపాధ్యాయులకు మంచి శిక్షణ ఇవ్వా లని సీఎం ఆదేశాల నేపథ్యంలో పాఠ్యంశాల టీచర్లుకు ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సుల ఏర్పాటు సిఎం జగన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో బోధనా పద్ధతుల్లో నైపుణ్యాలను పెంచేలా కోర్సు ఉంటుందన్నారు. వచ్చే రెండేళ్ల పాటు ఈ సర్టిఫికేట్ కోర్సు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించుతున్నట్లు వెల్లడించారు. పిల్లల సంఖ్యకు తగినట్లు సమీక్ష చేసుకుని వారి అవసరాలకు అనుగుణంగా టీచర్లను నియమించాలని సిఎం జగన్ ఆదేశించారు. పిల్లలకు ఎక్కడా కుడా ఉపాధ్యాయులు సరిపోలేదన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ (ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సిఎం జగన్ సమీ ≫2


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శివారెడ్డి

### వైఎస్సార్సీ నేత హత్యకేసు:

# 8 మంది అరెస్టు

### కొనసాగుతున్న దర్యాప్తు

**కమలాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నేత హత్య కేసులో 8 మందిని అరెస్టు చేసినట్లు కడప డిఎస్పీ బి.వెంకట శివారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు కమలాపురం పట్టణం 20వ వార్డు పరిదిలోని తెలుగువీధిలో నివాసముంటున్న జయశంకర్ రెడ్డికి గిడ్డంగి వీధిలో నివాసం ఉంటున్న పల్లె రామసుబ్బారెడ్డి కుటుంబానికి అమ్మాయి ప్రేమ వివాహం విషయంలో మనస్పర్థలు ఉన్నాయి. పల్లె శేఖర్‌రెడ్డి కుమార్తెను మృతుడు కె.జయశంకర్‌రెడ్డి కొడుకు ప్రేమ వివాహం చేసుకోవడంతో ఆ వివాహం ముద్దాయి పల్లె రామసుబ్బారెడ్డి, శేఖర్‌రెడ్డి కుటుంబాలకు ఇష్టం లేకపోవడంతో పాటు ఈవిషయంలో మృతుడు తన కుమారున్ని ప్రోత్స ≫2

# అమెరికాలో మళ్లీ కాల్పులు

### ఐదుగురు మృతి

**లూయిస్‌విల్లే,ఏప్రిల్ 10:** అమెరికాలోని కెంటకీ రాష్ట్రం లూయిస్‌విల్లేలో కాల్పుల ఘటన జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా, 8మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరు పోలీస్ అధికారులున్నారు. కాల్పులకు పాల్పడ్డ అనుమానితుడు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతడు బ్యాంక్ మాజీ ఉద్యోగిగా తెలుస్తోంది. అయితే, ఐదుగురు మృతుల్లో ఇతడు కూడా ఒకడా..? అన్న దానిపై స్పష్టతలేదు. డౌన్‌టౌన్ ప్రాంతంలోని ఓల్డ్ నేషనల్ బ్యాంక్ వద్ద ఈ కాల్పుల ఘటన జరిగింది. ఓ దుండగుడు బ్యాంక్ వద్ద గుమికూడిన జనంపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ్డట్లు ప్రత్యక్ష్య సాక్షులు తెలిపారు. పోలీస్ బృందాలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నాయి. పౌరులు ఎవరూ అక్కడికి రావొద్దని పోలీసులు సూచించారు.

### ● రూ. 3 వేల కోట్లతో

# భావనపాడు పోర్టు

### 19న సిఎం శంకుస్థాపన, పోర్ట్‌సిటీగా శ్రీకాకుళం ప్రాంతం

### రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్


భావనపాడు పోర్టుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరొక చారిత్రాత్మక ఘట్టానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంకురార్పణ చేయబోతోంది వెనకబడిన ప్రాంతంగా ముద్రపడిన శ్రీకాకుళం జిల్లాకు మహర్ధశ పట్టనుంది చాలాకాలంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి సుముహూర్తం నిర్ణయమైంది. ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భావనపాడు పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఉపముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాసు, మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సుమారు 3వేల కోట్ల రూపాయలతో 230 ఎకరాలలో పోర్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. పోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని సేకరించి సిద్ధంగా ఉంచామని తెలిపారు. రాష్ట్రంలో విశాఖ పట్నం పోర్ట్ తర్వాత భావనపాడు పోర్టుకు అంత ప్రాధాన్యత లభించనున్నదని చెప్పారు. రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణాన్ని ≫2

### 24-30 నెలల్లో

# భోగాపురం ఎయిర్‌పోర్టు

### మే 3న శంకుస్థాపన : మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భోగాపురం అంతర్జాతీ విమానాశ్రయానికి మే నెల 3వ తేదీన శంకుస్థాపన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, మౌలిక వసతుల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుందని మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణానకి సేకరించిన భూములను మంత్రి అమర్నాథ్ సోమవారం సందర్శించారు. ట్రంపెట్ రహదారి నిర్మాణం జరిగే ప్రదేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలెవన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో అంతకుముందు సన్‌రేరీసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు ఇప్పటివరకు జరిగిన భూ సేకరణ ప్రక్రియను తెలుసుకున్నారు.

శంకుస్థాపన ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మీడియాతో భోగాపురం, విమానాశ్రయ నిర్మణాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తోందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల సుదీర్ఘ స్వప్నం నెరవేరే రోజు ఆసన్నమయ్యిందని అన్నారు. శంకుస్థాపన జరిపేందుకు అవసరమైన అన్ని రకాల లాంఛనాలను పూర్తి చేశామని చెప్పారు. సుమారు ≫2

### వైద్య పరిషత్‌లో

# అవినీతి తిమింగలం

### అక్రమాలు గుట్టురట్టు చేసిన సిసిఆర్ సంస్థ

### జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎం.కృష్ణవేణిని వెంటనే సస్పెండ్ చేయాలి

**విజయవాడ, ఏప్రియల్ 10, ప్రభాతవార్త :** అనంత వైద్య విధాన పరిషత్‌లో అవినీతి తిమింగలం సాక్షాత్తు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ఎం.కృష్ణవేణి జిల్లా డిసిహెచ్‌ఎస్‌లో తప్పుడు ధృవీకరణతో పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తూ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి అక్రమ బదిలీలు చేయడం, రెండుసార్లు ఎన్నికలు కోడ్ ఉల్లఘించిన ఎం.కృష్ణవేణి, జూనియర్ అసిస్టెంట్ డైసీ విజయరాణీపై చర్యలు తీసుకోకపోవడంపై తదితర అక్రమాలపై గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సిసిఆర్ జాతీయ సంస్థ ఫిర్యాదు చేసింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ డిసిహెచ్ కార్యాలయంలో పలుమార్లు ఆర్‌టిఐ చట్టాన్ని నిర్వీర్యం చేయడంతో 40మంది ఉద్యోగులు డిసిహెచ్‌ఎస్ అధికారినిపై ఫిర్యాదు చేయడం, ప్రభుత్వ డిసిహెచ్‌ఎస్ కార్యాలయంలో మద్యం సేవిస్తూ జల్సా చేస్తున్న ఉద్యోగులు రామ్‌ప్రసాద్, పవన్‌పై నేటి వరకు చర్యలులేవు. ఇంత అవినీతికి పాల్పడిన ఎం.కృష్ణవేణిని సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

రాష్ట్రంలో అనంతపురం జిల్లా నుండి వచ్చిన ఫిర్యాదుల కారణంగా అనంతపురం జిల్లా వైద్య విధాన పరిషత్‌లో కౌన్సిల్ ఫర్ సిటీజెన్స్ రైట్స్ (పౌర మానవ హక్కుల సంస్థ) 6 నెలలుగా జరిపిన ఆసుపత్రుల రికార్డుల తనిఖీలు మరియు సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సర్వేలు మరియు విచారణలలో వెలుగులోకి వచ్చిన అవినీతి అక్రమాలు, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలతో సహా 200 పేజీల పూర్తి నివేదిక వివరాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు మరియు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి పంపడం జరిగింది. ఆదర్శంగాఉండాల్సిన అధికారి ఆర్‌టిఐ చట్టాన్ని పలుమార్లు ≫2


సోమవారం శింగనమల నియోజకవర్గంలో బిసిలతో నిర్వహించిన ముఖాముఖిలో లోకేష్

# ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

### 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు: లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో వైఎస్సార్సీ హయాంలో సిఎం జగన్ రద్దు చేసిన పథకాలన్నీ టిడిపి అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక 10 నియోజకవర్గాల్లో బిసి భవనాలు నిర్మిస్తాం, మొబైల్‌లో బటన్ నొక్కగానే ప్రభుత్వమే మీ ఇంటికి శాశ్వత బిసి కుల దృవీకరణ పత్రాలు పంపించే ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు. యువగళం పేరుతో యువనేత నారాలోకేష్ చేపట్టిన పాదయాత్ర 66 వ రోజు సోమవారం అనంత ≫2



సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ హోమియోపతి సదస్సులో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ తదితరులు

# భావనపాడు పోర్టు

చేపడుతున్నామని ఇందులో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో ఒక పోర్టు నిర్మాణం జరుగుతుందని ఆయన చెప్పారు. భావనపాడు పోర్టు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన చెప్పారు. ఈ పోర్టు వలన శ్రీకాకుళం పోర్టు సిటీగా మారబోతుంది అని కూడా అమర్నాధ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఈ పోర్టుకు ఎటువంటి అనుమతులు రాకుండానే శంకుస్థాపన చేసిందని అయితే తమ ప్రభుత్వం ఈ పోర్టు నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను సిద్ధంచేసిన తర్వాతే శంకుస్థాపన చేస్తోందని మంత్రి అమర్నాధ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పోర్టుకు ఇచ్చిన నిర్వాసితులకు కూడా పూర్తి స్థాయిలో పరిహారం చెల్లిస్తున్నామని చెప్పారు. రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిసెంబర్ నాటికి తొలి నౌకను ఆ పోర్టుకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అమర్నాధ్ వెల్లడించారు. భావనపాడులో పోర్టు నిర్మాణంతో ఈప్రాంతంలో రూపురేఖలుమారనున్నాయని రాష్ట్రం పోర్టులు నిర్మాణం త్వరితగతిన చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ వెల్లడించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ పోర్ట కోసం అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. భావనపాడు వద్ద పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లాలకు నాలుగు దశాబ్దాల వెనుకబాటు తొలగిపోతుందని చెప్పారు. ఈ ప్రాంతం ప్రజలు తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందుగానే నిర్వాసితులకు ఉన్న సమస్యలను క్లియర్ చేస్తామన్నారు. మారిటైమ్ బోర్డు నిధులతో పోర్ట నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి అమర్నాధ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్,జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు

2,200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమయ్యే ఈ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే దాదాపు 2,195 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యిందని మిగిలిన కొద్దిపాటి భూసేకరణ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పారు. శంకుస్థాపన అనంతరం 24 నుంచి 30 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పర్యటనలో జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, మారిటైమ్ బోర్డు చైర్మన్ కె వి రెడ్డి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అర్‌డిఓ ఎం వి సూర్యకళ, తహశీల్దార్ కె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ దాకా అమ్మ ఒడి

క్షలో ప్రస్తావించారు. స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోపెల్ పరీక్షలు,ఉత్తీర్ణులైన వారికి టోపెల్ ప్రైమరీ సర్టిఫికేట్ ఇస్తామన్నారు,6 నుంచి 10 గ్రేడ్లు వారికి జూనియర్ టెఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్ట్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం మూడు దశల్లో వీరికి టోపెల్ పరీక్ష, ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు.ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్, రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు.ఈ పరీక్షల కోసం విద్యార్థులను,టీచర్లును సన్నద్ధం చేసేలా ఇ-కంటెంట్ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ, వారు వినియోగిస్తున్న తీరుపై సిఎం జగన్ అధికారులు వివరించారు. ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారు చేసామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూల్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్థులకు అప్పగిస్తున్నామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందిగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడా ప్రశ్నా పత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నో మొబైల్ జోన్స్‌గా పరీక్షా కేంద్రాలను మార్చామన్నారు. ఎవ్వరికి కుడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.ఈ చర్యలు కారణంగా టెన్త్ పరీక్షలు సమస్యలు లేకుండా జరుగుతున్నాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లోను ఇలాంటి చర్యలే తీసుకున్నామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తి స్థాయిలో చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 1000 ప్రభుత్వ పాఠశాలలు సీబీఎస్ఈ అఫిలియట్ అయ్యాయన్నారు. మిగిలిన స్కూళ్లలో కుడా చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు,నేడు కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విద్యావ్యవస్థలో మనం తీసుకుని వస్తున్న మార్పులు మంచి ఫలితాలను తీసుకుని వస్తున్నాయని సీఎం జగన్ అన్నారు.పేద విద్యార్థులకు ఈ మార్పులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు.ప్రతి విద్యార్ధి ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకుంటున్నాడన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం లేదనే దిశలో విపక్షాలకు అనుకూల మాధ్యమాలు కట్టుకథలు అల్లుతున్నాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఎంతో మార్పు వస్తుందన్నారు.ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎ,సాంబశివరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్‌మీడియట్ విద్యా కమీషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యాశాఖ(మౌలిక వసతులు) కమీషనర ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్ మీడియట్ విద్యా కమీషనర్ ఎంవీ శేషగిరిబాబు, పాఠశాల విద్యశాఖ(మౌలిక వసతులు) కమీషనర్ కాటమనేని భాస్కర్, ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి.శ్రీనివాసులు, మిడ్‌డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఎండి సీఎస్ దివాస్‌రెడ్డి, నాడు,నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

పురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. సోదనపల్లి శివారులో గొర్రెల పెంపకం దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర దారిలోనే ఎస్సీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై పారుతున్న మురుగు నీటిని పరిశీలించి అధికారంలోకి రాగానే డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సలకం చెరువు బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించి వారి ఇక్కట్లను తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం తాడిపత్రి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా బిసిలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లా డుతూ. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసిలందరినీ మోసగించిందని, బిసిలకు చెందాల్సిన సబ్‌ప్లాన్ నిధులను దారి మల్లించారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడి రుణాలు ఇస్తామన్నారు.



సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో బాలలకు అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

# కలవరపెడుతున్న కరోనా

వివరాలను ఈ మాక్‌డ్రిల్‌లో సేకరించనున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, అంబులెన్స్‌ల వివరాలను తెలుసుకోనున్నారు. దీంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు, ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు, కిట్ల లభ్యత, పిపిఇ కిట్లు, ఆక్సీమీటర్‌లు, మాస్కులు, వెంటిలేటర్ల సంఖ్య వంటి కీలక అంశాలు గుర్తించి వైద్యారోగ్యశాఖకు నివేదిస్తారు. వీటన్నింటినీ పరిశీలించి వైరస్‌ను ఎదుర్కొనే సంసిద్ధతపై కేంద్ర వైద్యారోగ్యశాఖ అంచనా వేస్తుంది. హర్యానాలోని ఝుజ్జర్ ఎయిమ్స్‌లో జరిగిన మాక్ డ్రిల్‌ను కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ పరిశీలించారు.

**24 గంటల్లో 5880 కేసులు, 14 మరణాలు**

దేశంలో 24 గంటల్లో 5,880 కొత్త కేసులు నమోదయ్యాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 6.91 శాతానికి చేరింది. వైరస్ కారణంగా ఆదివారం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో నాలుగు చొప్పున మరణాలు నమోదవ్వగా, కేరళలో ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. అటు క్రియాశీల కేసుల సంఖ్య 35,199కి చేరింది. రికవరీ రేట్ 98.74 శాతంగా, మరణాల రేట్ 1.19 శాతంగా నమోదైంది. దేశంలో ఇప్పటివరకు కరోనా సోకినవారి సంఖ్య 4,41,96,318గా, మరణాల సంఖ్య 5,30,979గా నమోదైంది.

# అవినీతి తిమింగలం

ఉల్లంఘించారు. రాష్ట్ర ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా 70 డిప్యుటేషన్స్ వేయడం, ఇందుకు సిడి ఆసుపత్రిలో పనిచేసే దుర్గామహేష్ అనే ఉద్యోగి దళారి వ్యవస్థను ప్రోత్సహించడం జరిగింది. అయిదు నెలల క్రితం రాజీనామా చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో 50% వాటాతో ఒప్పందం కుదుర్చుకొని, వారికి జీతాలు వేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం, ఆసుపత్రుల నిధులు దుర్వినియోగం చేయడం, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి వాహనం తెలుపు బోర్డును పసుపు బోర్డుగా మార్చి మోటార్ వెహికల్ చట్టమును ఉల్లంఘించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఆర్‌టిఐ తిరస్కరించిన వారిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా జిల్లా అధికారే విధుల్లో నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం జరుగుతోంది. ఆ క్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ 8 నెలలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు.

## కొత్త వేరియంట్‌పై పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కొత్త వేరియంట్ వ్యాపిస్తుందన్న వైద్యుల సూచనల నేపథ్యంలో అన్ని రకాలుగా ఈ రోగ స్థితులను ఎదుర్కొనే దిశలో సిద్ధంగా ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఫ్యామిలీ డాక్టర్,విలేజీ క్లినిక్స్ వ్యవస్థను కోవిడ్ విస్తృతిని అడ్డుకో వడానికి, మంచి అందించే చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు.

ఎపిలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌కు చెందిన ఎక్స్‌బీబీ1.16 (అర్క్టురస్) కోవిడ్ కేసులు నమోదవుతున్నట్లు వైద్యఆరోగ్యశాఖ గుర్తించింది.ఇవి తీవ్ర స్థాయిలో లేనప్పటికి ముందస్తుగానే నివృత్తి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు.ఇందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు వైద్యయంత్రాంగం అప్రమత్తంకావాలని ఆదేశించారు.

# 8 మంది అరెస్టు

హించి తమను అవమాన పరిచాడని కక్ష పెంచుకొని జయశంకర్‌రెడ్డిని హత్య చేయాలని పథకం ప్రకారం నెల 7వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గంగవరం గ్రామ పంచాయతీ పొలాల్లో మూలగడ్డ సమీపంలో జయ శంకర్‌రెడ్డి, అతని కుమారుడు కలిసి తమ కొర్ర పొలా నికి నీరు పారిస్తుండగా ముద్దాయిలు కాపు కాచి పథకం ప్రకారం దాడిచేసి ఇనుపరాడ్లతో తలపై శరీరంపై కొట్టి బలమైన రక్త గాయాలు కలుగ జేసి హత్య చేసిన విషయం విధితమే.

**కేసు దర్యాప్తు ముద్దాయిలు అరెస్ట్**

హత్య విషయమై మృతుడు జయశంకర్‌రెడ్డి 2వ కుమారుడు నవీన్ కల్యాణ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమలాపురం పోలీసు స్టేషన్‌లో ఎస్సై చిన్న పెద్దయ్య కేసు నమోదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సీఐ సత్యబాబు కేసు దర్యాప్తు చేసి అందులో భాగంగా లభించిన సాక్షాధారాలను బట్టి శంకర్‌రెడ్డి హత్యలో వరుసగా పల్లె రామసుబ్బారెడ్డి, పల్లెశేఖర్‌రెడ్డి, పల్లె రవీంద్రారెడ్డి, నరేంద్రరెడ్డి, మహేష్, పల్లె వెంకట సుబ్బారెడ్డి, పుత్తా శ్రీనివాసులరెడ్డి, ముుండ్ల శ్రీనివాసులు, రిజర్వర్, కాని వెంకటరమణ అలియాస్ చిన్నలపై కేసు దర్యాప్తులో భాగంగా కమలాపురం సీఐ సత్యబాబుకు రాబడిన సమాచారంపై తన సిబ్బందిపై 8 మంది ముద్దాయిలను కమలాపురం మండలం సంబటూరు గ్రామ సమీపంలో సోమవారం ఉదయం 8.30 గంటలకు అరెస్టు చేసి నేర ఒప్పుదలమేరకు వారి వద్దనుంచి హత్యకు ఉపయోగించిన 6 ఇనుప రాడ్లు, 2 మోటారు సైకిళ్లు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఈ హత్యలో ఇంకా ఇతరుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అరెస్టు కాబడిన పై ముద్దాయి లను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. త్వరితగతినర ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ, డీఎస్పీలు కమలాపురం సీఐ సత్యబాబు, ఎస్సై చిన్నపెద్దయ్య, సిబ్బందిని అభినందించారు.

# 3 పార్టీలకు ఝలక్

నలుగురు మళ్లీ ఆపార్టీ తరపున ఎన్నిక కావాల్సి ఉంటుంది. లేదా సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం సీట్లలో రెండుశాతం గెలుచుకున్న పార్టీలకు మాత్రమే జాతీయ హోదా లభిస్తుంది. అలాగే కనీసం నాలుగు రాష్ట్రాల్లో ఆపార్టీకి గుర్తింపు ఉన్న పార్టీగా కొనసాగి ఉండాలని నిబంధనలు చెపుతున్నాయి. 2014 ఎన్నికలతరహాలో కాకుండా ఈసారి ఎన్నికలసంఘం కఠినంగా వ్యవహరించాలని చూస్తోంది. రాజకీయ పార్టీలు తమ హోదాను కొనసాగించాలని నిర్ణయిస్తే అందుకు తగిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ప్రస్తుతం జాతీయ హోదా కలిగిన ఎనిమిది పార్టీలు ఇకపై ఐదు పార్టీలకు తగ్గుతాయి. ఇప్పటివరకూ కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌సిపి, ఎఐటిసి పార్టీలకు జాతీయ హోదా ఉంది. తాజాగా మణిపూర్‌మేఘాలయ, నాగాలాండ్‌లో గుర్తింపుపొందిన నేషనల్‌పీపుల్స్ పార్టీకి జాతీయ హోదా లభించింది. ఇపుడు టిఎంసి, ఎన్‌సిపి, సిపిఐ మాయావతి బిఎస్‌పి పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీచేసి వాటి వివరణ ఇవ్వాలనికోరింది. అయితే ఆపార్టీలనుంచి వచ్చిన విజ్ఞప్తులమేరకు ఎన్నికల సంఘం నిబంధనలు కూడా సవరించింది. ఒక్క ఎన్నిక ఆధారంగా జాతీయ హోదా కాకుండా రెండు ఎన్నికల్లో ఆపార్టీకి వచ్చి, ఓట్లశాతం ఆధారంగా జాతీయ హోదా నిర్ణయించేటట్లు సవరించింది. ఈసారి కేవలం బిఎస్‌పి ఒక్కటే ఎన్నికలసంఘం నుంచి బయటపడింది. ఇతర రాష్ట్రాల్లోకూడా బిఎస్‌పి అభ్యర్థులు పోటీచేసి గెలిచారు. మరికొన్ని రాష్ట్రాల్లో ఆపార్టీ ఇతర పార్టీలమద్దతుతో గెలిచింది.మిగిలిన మూడు పార్టీలు మరోసారి ఇపుడు జాతీయ హోదాను కోల్పోతున్నాయి. ఎన్‌సిపి ఈశాన్యప్రాంతంలో పేలవంగా ఓట్లశాతం రాబట్టింది. తృణమూల్ కాంగ్రెస్‌కు కూడా ఇతరరాష్ట్రాల్లో అంతగా ఓట్లశాతం లభించలేదు. అభ్యర్థులుసైతం గెలవలేదు. జాతీయ పార్టీహోదా ఉన్న పార్టీకి ఒకే గుర్తుతో అన్ని రాష్ట్రాల్లోపోటీచేసేందుకు వెసులుబాటు ఉంటుంది. న్యూఢిల్లీలోపార్టీ కార్యాలయంతోపాటు జాతీయ స్థాయిలో ప్రచారానికికూడా అనుమతులు లభిస్తాయి. ఇపుడు ఈ మూడు పార్టీల జాతీయ హోదాకు బ్రేక్‌పడుతుండటంతో శరద్‌పవార్, తృణమూల్‌కాంగ్రెస్, సిపిఐలు తమతమ ఓటుబ్యాంకును పటిష్టంచేసుకోవాల్సిన ఆవశ్యకతను సూచిస్తోంది. కాగా ఎన్నిసవాళ్లు సమస్యలు ఎదురయినా అన్నింటినీ ఎదుర్కొంటూ జాతీయ హోదాను ఆమ్ ఆద్మీపార్టీ కొనసాగిస్తోంది. అన్ని రాష్ట్రాల్లోను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అవుతోంది. త్వరలో జరిగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీ అభ్యర్థులను పోటీకి దించుతోంది. కర్ణాటకలోని 224 స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ప్రకటించారు.

**ఆరుపార్టీలకు రాష్ట్రహోదా రద్దు**

మూడు పార్టీలకు జాతీయ హోదానురద్దుచేసిన కేంద్ర ఎన్నికల సంఘం మరో ఆరు పార్టీలకు రాష్ట్రహోదాను కూడా రద్దుచేసింది. వీటిలో తెలంగాణనుంచి ఆవిర్భవించిన భారత రాష్ట్రసమితి (బిఆర్‌ఎస్)కు ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రహోదాను తిరస్కరించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ లోక్‌దళ్, మణిపూర్‌లో పిడిఎ, పుదుచ్చేరిలో పిఎంకె, పశ్చిమబెంగాల్‌లో ఆర్‌ఎస్‌పి, మిజోరంలో ఎంపిసి పార్టీలకు రాష్ట్రహోదాను రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. ఈ తాజా కార్యాచరణతో ఇపుడు దేశంలో జాతీయ పార్టీలు ఆరుకే పరిమితం అయ్యాయి. బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, బిఎస్‌పి, ఎన్‌పిపి, ఆప్‌లుగా ఉన్నాయి. అయితే ఎన్‌సిపి, తృణమూల్‌కాంగ్రెస్ పార్టీలను మేఘాలయ, నాగాలాండ్‌లలో రాష్ట్రపార్టీలుగా గురిస్తున్నట్లుప్రకటించింది ఇటీవలి అసెంబ్లీఎన్నికల్లో ఆపార్టీలు గణనీయంగా ఓట్లశాతం సాధించినట్లు వెల్లడించింది. లోక్‌జనశక్తిపార్టీ (రామ్‌విలాస్)కు నాగాలాండ్‌లో రాష్ట్రపార్టీ హోదా కల్పించింది. మేఘాలయలో వాయిస్ ఆఫ్‌ది పీపుల్‌పార్టీకి, టిప్రామోతా పార్టీకి త్రిపురలోను రాష్ట్రపార్టీ హోదానుకల్పించింది.

## వారం - వర్జ్యం

**11-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పంచమి ఉ.06-30; త.షష్ఠి తె.04-40
జ్యేష్ఠ మ.12-19; వర్జ్యం లేదు
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి. పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**తుల:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్వల్ప ఆనారోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు ఫలించే సూచనలున్నాయి.

**మకరం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 561713
2nd Prize Rs.7000/- 83047
3rd Prize Rs.3500/-
07595 16601 32611 32690 60556
72269 75843 77456 86152 95426
4th Prize Rs.200/-
1558 2031 2721 3328 4938 5393 5427
6766 7541 8676
5th Prize Rs.100/-
0504 0624 1852 2107 3941 5074 5485
5514 7764 9035
6th Prize Rs.50/-
0066 1336 2630 4758 6142 7546 9064
0074 1402 2754 4761 6161 7568 9095
0090 1489 2813 4916 6328 7574 9115
0131 1526 2911 5017 6340 7655 9245
0211 1638 3110 5055 6343 7794 9518
0456 1795 3351 5208 6485 7886 9524
0479 1894 3487 5342 6513 8133 9526
0484 2135 3715 5454 6559 8375 9538
0528 2174 3728 5495 6686 8456 9553
0542 2194 4131 5765 6703 8740 9559
0661 2206 4210 5940 6767 8743
1024 2210 4396 6013 6873 8767
1086 2331 4445 6028 6878 8783
1216 2400 4552 6052 7033 8911
1290 2614 4571 6097 7275 8914

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 295139
2nd Prize Rs.7000/- 55224
3rd Prize Rs.3500/-
02628 06689 08081 09178 66063
66599 72210 86823 88442 94713
4th Prize Rs.200/-
0204 0953 1666 2868 2914 3068 5953
6893 8932 9055
5th Prize Rs.100/-
0558 3680 4438 4694 6681 6809 8175
8672 8947 9623
6th Prize Rs.50/-
0152 1749 3034 4202 5517 7089 9151
0417 1925 3142 4258 5587 7101 9235
0783 2042 3190 4260 5738 7211 9283
0825 2245 3220 4355 5931 7338 9366
0862 2337 3243 4447 6032 7529 9399
0904 2620 3389 4577 6041 7566 9466
0930 2740 3560 4592 6098 7655 9701
0981 2767 3566 4615 6167 7898 9883
0991 2786 3638 4683 6171 8087 9916
0993 2800 3672 4911 6178 8288 9986
1284 2807 3822 4965 6305 8764
1347 2958 3885 5294 6482 8792
1359 2959 3998 5344 6825 8980
1386 3021 4144 5379 6872 8996
1604 3024 4173 5396 6885 9107

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:10/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 352741
2nd Prize Rs.7000/- 21291
3rd Prize Rs.3500/-
05378 07148 09572 22456 38715
46338 46621 58497 67239 67812
4th Prize Rs.200/-
2666 2979 3168 4364 4964 5195 6599
7295 7456 9404
5th Prize Rs.100/-
1934 2257 2513 2555 3431 5950 6039
6699 9117 9948
6th Prize Rs.50/-
0050 1265 2158 3305 5665 7341 9063
0323 1274 2207 3377 5788 7408 9110
0401 1288 2266 3804 5898 7610 9144
0491 1338 2346 3900 6058 7745 9347
0492 1349 2370 3920 6186 7999 9399
0606 1398 2455 3952 6249 8080 9411
0750 1429 2535 4067 6291 8239 9753
0826 1461 2674 4621 6492 8438 9787
0827 1586 2743 4661 6627 8494 9951
0844 1635 2793 4906 6650 8631 9986
0901 1759 2883 5135 6667 8678
0962 1802 3076 5142 6711 8842
0981 1895 3200 5384 6753 8907
1036 1957 3230 5427 7136 8915
1061 1966 3268 5583 7244 9004

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 726294
2nd Prize Rs.7000/- 47603
3rd Prize Rs.3500/-
10886 20987 28712 33722 35001
40146 46219 68303 95763 97463
4th Prize Rs.200/-
0603 1077 1932 3376 4610 5222 6523
6751 8921 9075
5th Prize Rs.100/-
0622 1129 2068 2338 3596 4452 6564
7323 7527 7961
6th Prize Rs.50/-
0015 1119 2316 3625 5486 7267 8899
0031 1169 2339 3628 5489 7475 8934
0035 1253 2348 3866 5552 7619 9269
0103 1273 2427 4028 6000 7815 9351
0234 1459 2453 4255 6011 7834 9526
0262 1561 2687 4541 6154 7992 9746
0295 1570 2730 4567 6356 8020 9849
0337 1590 2952 4739 6549 8033 9924
0352 1666 3082 4830 6576 8191 9931
0527 1780 3128 4861 6665 8198 9965
0606 1808 3150 5105 6803 8328
0621 1825 3219 5201 6819 8483
0846 1915 3249 5237 6886 8572
0902 1976 3444 5256 6972 8745
0965 2277 3476 5376 7027 8830

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 625485
2nd Prize Rs.7000/- 72062
3rd Prize Rs.3500/-
02803 08769 22972 26173 62874
73337 93798 97381 98845 98970
4th Prize Rs.200/-
0134 2228 3925 4280 5696 6208 6626
8133 9025 9907
5th Prize Rs.100/-
0100 1073 1164 1530 1846 1948 2020
2900 3901 4184
6th Prize Rs.50/-
0064 1203 2723 3742 5150 6898 9180
0108 1274 2729 3771 5197 6914 9188
0613 1297 2733 3830 5406 7038 9377
0624 1364 2836 3947 5525 7143 9511
0676 1426 2890 4205 5609 7291 9553
0713 1450 2899 4233 5625 7445 9612
0780 1531 2902 4509 5833 7506 9675
0824 1697 3068 4612 6048 7681 9770
0834 1887 3135 4614 6050 7714 9909
0847 2156 3245 4690 6073 7723 9915
0875 2184 3262 4692 6273 8081
0882 2192 3271 4704 6352 8371
0889 2292 3450 4747 6472 8772
0997 2489 3586 4899 6858 8915
1059 2650 3685 5024 6864 9168

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.100000/- 116236
2nd Prize Rs.7000/- 72536
3rd Prize Rs.3500/-
05964 09505 34676 42695 62293
71031 72311 75772 82790 88238
4th Prize Rs.200/-
0074 0471 2237 3267 3295 4788 6982
7672 7923 9883
5th Prize Rs.100/-
0673 1286 1357 5708 5794 5935 7174
7927 8529 8715
6th Prize Rs.50/-
0261 1370 3010 4789 5919 7641 9094
0355 1751 3167 4802 6110 7765 9382
0625 1851 3302 4818 6215 7836 9455
0714 2097 3336 4842 6225 7933 9514
0798 2113 3490 4867 6284 8019 9640
0811 2169 3631 4872 6316 8151 9650
0812 2298 3672 5001 6435 8197 9738
0829 2425 3727 5072 6605 8337 9768
0833 2430 3742 5132 6992 8373 9891
1005 2503 3878 5289 7111 8436 9982
1008 2526 3891 5342 7167 8500
1079 2773 3900 5566 7296 8501
1134 2820 3915 5631 7355 8729
1282 2928 4171 5650 7404 8909
1368 2968 4292 5741 7484 9065

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 232153
2nd Prize Rs.7000/- 52021
3rd Prize Rs.3500/-
00403 05756 40248 48416 59183
60630 62914 76143 78168 91218
4th Prize Rs.200/-
2769 3940 4006 5134 6845 6850 7102
7366 8744 9477
5th Prize Rs.100/-
0105 1196 1254 1769 3861 6469 7777
8171 8306 8835
6th Prize Rs.50/-
0048 1462 2770 4071 6119 7683 9331
0090 1588 2773 4270 6214 7752 9437
0169 1642 2907 4410 6248 7754 9504
0218 1933 3052 4525 6358 7781 9610
0291 2083 3164 4605 6528 7878 9621
0322 2131 3322 4718 6663 7958 9673
0478 2142 3536 4721 6883 7993 9781
0485 2227 3785 4896 6896 8253 9838
0656 2261 3885 4940 6936 8277 9847
0857 2311 3892 4956 7088 8386 9850
0960 2362 3973 5050 7106 8458
0962 2464 3999 5185 7195 8554
1012 2496 4028 5458 7277 8661
1063 2623 4043 5543 7285 8940
1283 2636 4063 5622 7478 9147

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 647364
2nd Prize Rs.7000/- 90857
3rd Prize Rs.3500/-
12825 36123 39996 40078 41099
62691 74407 75275 88407 95825
4th Prize Rs.200/-
0072 1726 3160 4234 4710 5174 6821
7014 7260 9833
5th Prize Rs.100/-
0024 1447 1632 1711 3614 6807 7107
7519 7640 7915
6th Prize Rs.50/-
0014 1236 3286 4300 5277 7099 8041
0025 1445 3323 4521 5393 7113 8177
0179 1754 3344 4522 5445 7170 8322
0265 1868 3418 4534 5446 7283 8924
0296 1943 3428 4608 5454 7290 8976
0567 2274 3535 4622 5455 7298 9047
0599 2823 3581 4800 5660 7444 9163
0634 2936 3657 4897 5894 7611 9486
0656 2955 3808 4898 6071 7631 9814
0709 2959 3898 4912 6208 7758 9975
0711 3126 3955 4915 6280 7768
0729 3157 4104 4990 6287 7811
0740 3194 4135 5072 6720 7855
0770 3251 4162 5090 6902 7870
0999 3267 4285 5252 6908 7896

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 553253
2nd Prize Rs.7000/- 36406
3rd Prize Rs.3500/-
01145 09247 09314 15360 17574
20832 49300 52607 73147 78901
4th Prize Rs.200/-
0197 0247 2442 2798 2848 4149 5180
9157 9726 9973
5th Prize Rs.100/-
3118 3529 3687 5193 5724 6491 6542
6625 7368 7555
6th Prize Rs.50/-
0038 1373 3004 4500 6344 7627 9355
0046 1473 3228 4634 6435 7734 9362
0120 1479 3329 4671 6478 7755 9387
0252 1931 3476 4779 6485 7966 9485
0326 1941 3554 4809 6633 8124 9587
0529 1957 3604 4865 6685 8131 9696
0692 2072 3648 4866 6833 8241 9733
0794 2097 3774 5092 6998 8350 9806
0868 2154 4125 5160 7025 8432 9904
0992 2328 4236 5557 7079 8508 9989
1058 2433 4257 5564 7179 8663
1164 2679 4276 5664 7197 8753
1236 2691 4316 6069 7358 8754
1258 2812 4319 6180 7411 9050
1281 2989 4350 6328 7455 9235

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 765257
2nd Prize Rs.7000/- 62906
3rd Prize Rs.3500/-
05842 08612 12359 29784 33230
42038 43082 45566 76066 96600
4th Prize Rs.200/-
0174 1237 1466 2901 3110 5984 6933
7773 9501 9882
5th Prize Rs.100/-
0139 2022 2368 4163 4879 5660 5964
6637 8834 9288
6th Prize Rs.50/-
0259 1596 3886 4738 6097 7679 8838
0305 1833 3972 4770 6146 7681 8856
0390 2089 4058 4981 6277 7718 9076
0442 2347 4063 5063 6370 7881 9327
0620 2566 4076 5136 6512 7984 9487
0651 2588 4146 5178 6520 8104 9491
0706 2607 4183 5353 6653 8039 9705
0740 3298 4280 5380 6716 8056 9772
0802 3514 4302 5509 6827 8091 9808
0938 3530 4330 5552 6913 8142 9984
1174 3650 4392 5598 6992 8229
1222 3669 4398 5955 7472 8449
1429 3794 4513 5956 7488 8495
1563 3824 4570 5963 7644 8609
1570 3848 4699 6038 7653 8808

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 237639
2nd Prize Rs.7000/- 61213
3rd Prize Rs.3500/-
15955 26388 26723 37147 48264
59419 61544 72840 83510 94544
4th Prize Rs.200/-
1891 2671 3059 5476 5748 7330 8046
8107 9218 9458
5th Prize Rs.100/-
1114 1358 1370 2323 2755 3157 3655
6695 7339 8021
6th Prize Rs.50/-
0015 1104 2623 4388 5680 6873 9096
0036 1247 2834 4572 5827 7122 9149
0074 1335 2880 4609 5868 7274 9300
0091 1496 2912 4773 5891 7353 9319
0402 1531 3013 4829 6006 7446 9452
0531 1724 3142 4856 6017 7466 9495
0668 1739 3374 5110 6040 7641 9537
0719 2196 3506 5175 6100 7886 9684
0771 2295 3659 5187 6204 7985 9712
0776 2400 3760 5223 6232 8084 9998
0830 2459 3917 5280 6598 8190
1023 2488 4191 5382 6638 8312
1078 2521 4284 5405 6669 8620
1087 2588 4318 5430 6809 8925
1088 2620 4334 5501 6868 9093

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 725971
2nd Prize Rs.7000/- 58145
3rd Prize Rs.3500/-
14449 25359 36504 47799 58622
69689 69962 71759 82699 93759
4th Prize Rs.200/-
3237 4024 5205 6110 7034 7536 7810
8041 8888 9597
5th Prize Rs.100/-
1744 3268 3835 6263 6591 6822 7106
7658 8909 9012
6th Prize Rs.50/-
0001 1309 3098 4621 6273 7780 9308
0063 1587 3371 4674 6320 7856 9311
0190 1968 3388 4798 6392 7861 9412
0198 2199 3420 4908 6446 7950 9471
0392 2313 3527 5048 6680 7957 9507
0450 2317 3696 5194 6720 7969 9512
0504 2548 3907 5201 6921 8083 9532
0653 2596 4108 5232 7069 8146 9753
0715 2785 4180 5432 7082 8644 9784
0801 2957 4200 5443 7097 8815 9839
0810 2984 4327 5535 7152 8858
0872 3004 4406 5623 7179 8877
0922 3020 4535 5614 7413 9201
1094 3045 4607 6133 7482 9246
1095 3054 4612 6152 7501 9298

## శ్రీవారి లడ్డూప్రసాదం నాణ్యతపై

# ప్రత్యేక దృష్టి!

## మరింత రుచిగా తయారీ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్న తరువాత భక్తులు అంతే పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాల నాణ్యతపై తిరుమల తిరుపతి దేవస్థానం మరింత దృష్టి సారించనుంది. అనాదికాలం నుంచి తిరుమల లడ్డూప్రసాదాన్ని దిట్టం ప్రకారం ఆలయ పోటు కార్మికులు తయారుచేస్తున్నారు. యాలకులు, కలకండ, జీడిపప్పు,ఎండుద్రాక్ష, పచ్చకర్పూరం కుంకుమపువ్వు, చక్కెర మిశ్రమంతో పాటు పచ్చి శెనగపిండితో లడ్డూలను తయారుచేస్తారు. 24 గంటలూ పోటులో ఈ లడ్డూలు ప్రతిరోజూ 4లక్షలవరకు తయారవుతాయి. ఈ లడ్డూలు నాణ్యతలేదని, చక్కెర ఎక్కువగా ఉంటుందని, గట్టిగా ఉన్నాయని ఇటీవల పలువురు భక్తులు డయల్ యువర్ ఇఒకు ఫిర్యాదు చేశారు. దీంతో స్వామివారికి నైవేద్యంగా నివేదిస్తున్న లడ్డూలను మరింత నాణ్యతగా తయారుచేసేందుకు టిటిడి పోటు కార్మికులకు సూచనలు చేస్తున్నారు. ప్రతి రోజూ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 4లక్షల నుంచి 4.50లక్షల వరకు 50 రూపాయలు లడ్డూలు అందుబాటులోకి తెస్తున్నారు. ఏరోజు లడ్డూలు అదేరోజు వితరణశాల కౌంటర్లకు చేర్చి విక్రయాలు జరుగుతున్నాయి. వారంలో ఐదురోజులు లడ్డూలు ఫ్రెష్‌గా (మెత్తగా) ఉంటున్నవే భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత, పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరు తుంటారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తయారవుతున్న లడ్డూలు నెలలో 1కోటి పైగా విక్రయాలు జరుగుతుండటం విశేషం. గత ఏడాది 12కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థం చేసుకోవచ్చు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు (పెద్దవి) 2వేల వరకు, వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. ఇప్పుడు భక్తులనుంచి వస్తున్న అసంతృప్తి, డిమాండ్‌కు తగ్గట్లు నాణ్యతతో రుచిగా లడ్డూ ప్రసాదాల తయారీపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

## కోడికత్తి కేసు విచారణ నుంచి

# మినహాయింపు ఇవ్వండి

## విజయవాడ ఎన్ఐఎ కోర్టుకు సిఎం జగన్ అభ్యర్థన

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణం ఎయిర్‌పోర్టులో అప్పటి విపక్షనేత,నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై జరిగిన కోడికత్తి కేసులో విచారణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎన్ఐఎ కోర్టును ఆయన అభ్యర్థించారు. సోమవారం విచారణకు సిఎం జగన్ తరపున ఆయన పిఎ కెఎన్ఆర్ విచారణకు హాజరైనట్లు సమాచారం. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో సీఎం జగన్ తరపున రెండు పిటిషన్లు దాఖలయ్యాయి.సీఎం జగన్‌కు వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇచ్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని లాయర్ వెంకటేశ్వర్లు పిటిషన దాఖలు చేసారు. ఈ కోడికత్తి ఘటనలో కుట్ర కోణం దాగి ఉందన్నారు. దీనిప ఎన్ఐఎ సమగ్ర విచారణ జరపాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసారు.కోడికత్తి శ్రీనుపై స్వగ్రామంలో 2017లో కేసు ఉందని న్యాయస్థానానికి లాయర్ వెంకటేశ్వర్లు తెలిపారు.స్వయంగా విచారణకు హాజరు కావాలంటూ సీఎం జగన్‌కు గత వాయిదాలో మెజిస్ట్రేట్ సూచించారు. ఈ నేపథ్యంలో తాజాగా జగన్ తరపున న్యాయవాది రెండు పిటిషన్లు వేసారు. అడ్వకేట్ కమీషనర్ ద్వారా సాక్ష్యం నమోదుకు అవకాశం ఇవ్వాలని పిటిషన్‌లో ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉందన్నారు.పేదలకు అందించే సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో జగన్ పొందుపరిచారు.కోర్టు సీఎం హోదాలో హాజరైతే భ ద్రత కోసం వచ్చే వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు కుడా తలెత్తాయని పేర్కొన్నారు.అందుకే అడ్వకేట్ కమీషనర్‌ను నియమించి ఆయన సాక్ష్యంతో నమోదు చేయాలని పిటిషన్‌లో సిఎం జగన్ ఎన్ఐఎ కోర్టును అభ్యర్థించారు. ఈ కేసు దర్యాప్తును కుడా మరింత లోతుగా జరపాలంటూ మరోపిటిషన్ కుడా జగన్‌వేసారు.ఈ రెండు పిటిషన్లపై గురువారం విచారణ జరుపుతామని ఎన్ఐఏ కోర్టు స్పష్టం చేసింది.
2018 అక్టోబరులో ప్రతిపక్షనేతగా ఉన్న వైఎస్ జగన్‌పై కోడికత్తితో దాడి జరిగింది.ఈ కేసును ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది.ఈ కేసు విచారణకు బాధితుడిగాను,సాక్షిగా ఉన్న జగన్‌కుడా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని,అడ్వకేట్ కమిషనర్ ద్వారా సాక్ష్యం నమోదు చేయాలని ఎన్ఐఎ కోర్టును సిఎం జగన్ అభ్యర్థించారు. పౌరులకు కుడా హక్కులుంటాయని కోడికత్తి కేసు నిందితుడు తరపు న్యాయవాది సలీం ఎన్ఐఎ కోర్టులో వాదించారు.ఈకేసు విచారణకు తప్పని సరిగా సిఎం జగన్ కోర్టు విచారణకు రావాలన్నారు. సిఎం, పీఎం ఎవరైనా రూల్ఆఫ్ లాను అనుసరించి కోర్టుకువచ్చి సాక్ష్యంచెప్పాలన్నారు.ఈ కేసులో ఈ నెల13న కోర్టులో కౌంటర్ వేస్తామని నిందితుని తరపు న్యాయవాది సలీం కోర్టును కోరారు.



## 16నుండి వెంకన్న ఆలయంలో భాష్యకార్ల ఉత్సవం

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** భాష్యకార్ల సాత్తుమొర సందర్భంగా ఈనెల 16వతేదీ నుండి మేనెల 5వతేదీ వరకు ఆలయంలో భాష్యకార్ల ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవం సందర్భంగా 19రోజుల పాటు ఉభయం సమర్పణ ఉంటుంది. రామనుజులు జన్మించిన వైశాఖ మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించు కుని ఏప్రిల్ 25న భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు. ఈసందర్భంగా సహస్ర దీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామిని ఒక తిరుచ్చిపై, భాష్యకార్లను మరో తిరుచ్చిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆ తరువాత ఆలయంలో విమానప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 9వరకు భాష్యకార్ల సన్నిధిలో సాత్తుమొర నిర్వహిస్తారు.

## నాలుగేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్




జగ్గయ్యపేట పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళనచేస్తున్న టిడిపి మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అధికారం కోసం హామీలు గుప్పించి ప్రజల్ని వంచించి అధికారం రాగానే ఇచ్చిన హామీలను గాలికి వదిలి ప్రజలకు అన్నిరంగాల్లో అన్యాయం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, నాలుగేండ్ల పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనపై టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. టిడిపి ఆదేశాలతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో రాజగోపాల్ నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి విద్యుత్ బాదుడు రూ.57 వేల కోట్లకు చేరుకుందన్నారు. 2014లో 22.5 మి.యూనిట్లలోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలుకాగా 2014 నుండి 2018 నాటికి చంద్రబాబు హయాంలో 9.529 మెగావాట్ల సామర్థ్యాన్ని 19.080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్‌ను ఇచ్చారన్నారు. కరెంటు కోతలు లేకుండా, ధరలు పెంచకుండా, ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను అమ్మే స్థాయికి చంద్రబాబు తీసుకురాగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచింది లేదని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 10 లక్షల ఎకరాల రైతుల భూములు, ఎసైన్‌మెంట్ భూములు కొట్టేసే కుట్రకు ఈప్రభుత్వం తెరతీసిందని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతోనే విద్యుత్ కాంట్రాక్టర్లలో నెలకున్న అవినీతిని బయటపెట్టి నిందితులను కఠినంగా శిక్షించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును ఎటువంటి భారం పడకుండా అందిస్తామని అన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ అవినీతి, అవకతవకలతో ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతులై అవినీతి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కట్టా వెంకటనరసింహారావు, గింజుపల్లి రమేష్, మైనేని రాధాకృష్ణ, షేక్ సత్తార్, కె రామలక్ష్మి, కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వరరావు, మల్లెల వెంకట్, గొట్టే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## నామమాత్రపు సేవలతో విద్యుత్ ఛార్జీలు పెంచడమెందుకు?

### యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి జరగలేదు: తిరుపతిలో టిడిపి నేతల నిరసన

**తిరుపతి,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆర్భాటపు ప్రకటనలు చేసి, ఛార్జీలు పెంచబోమని పేదప్రజలకు మాయమాటలు చెప్పి నాలుగేళ్లలో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తగదని టిడిపి నాయకులు ఆగ్రహం వెలిబుచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో బిల్లులు చేతికి వస్తే షాక్ కొట్టేపరిస్థితులు వస్తున్నాయని, ట్రూఅప్ ఛార్జిల పేరుతో పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలపై భారం మోపి కోట్ల రూపాయలు ప్రభుత్వం దండుకుంటుందని మండిపడ్డారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై తిరుపతిలోని 130కెవి సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ముందు సోమవారం టిడిపి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.పుష్పావతియాదవ్, చక్రాల ఉష, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ తదితరులుతో కలసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు.
చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నపుడు పదివేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచారని, గత నాలు గేళ్లలో విద్యుత్ సేవలు నామమాత్రంగా అందిస్తూ ఛార్జీల భారం మోపడం పరిపాటిగా వస్తోంద న్నారు. అప్పుల ఆంధ్రగా మారిన రాష్ట్రాన్ని జగన్ పరిపాలించే అర్హత లేదన్నారు.

## విదేశాలకు వెళ్లనున్న సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విదేశాలకు వెళ్ళనున్నారు.ఈనెల 21వ తేదిన ఆయన విదేశాలకు వెళ్తున్నారు.ఈ పర్యటనకు ఆయన పూర్తిగా వ్యక్తిగతంగా వెళ్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన లండన్ వెళ్తారు.అక్కడ వారం పాటు పర్యటించి,తిరిగి రాష్ట్రానికి చేరుకుంటున్నారు.విదేశీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ క్యాలెండరును అనుసరించి ఈ నెల్లో ఆయన ఆయా పథకాల కింద లబ్దిదారులకు డీబీటీ పద్ధతిలో వారి ఖాతాలకు సంక్షేమ మొత్తాలను జమచేస్తారు. సిఎం జగన్ విదేశీపర్యటనకు సంబంధించి షెడ్యూల్‌ను ఇంకా సిఎంఒ విడుదల చేయలేదు.

## స్వయంభువు స్వామిని సత్కరించిన ఆశ్రమ పీఠాధిపతి

### ఆన్నార్తులకు భోజనం, పసిపిల్లలకు పాలను అందిస్తున్న దాత

### విద్యాస్వరూపానందగిరి స్వామి



సాధుస్వయంభువుస్వామి(అంబలిస్వామి)ని సత్కరిస్తున్న ఆశ్రమ పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులపాటు విశేషంగా సంబరాలు జరిపారు. సంబరాలతో పాటు ధార్మిక ఉపన్యాసాలను దేశ నలుమూలలనుంచి వచ్చిన 25 మంది పీఠాధిపతులచే అందించారు. ముక్తికి మోక్షానికి మార్గమే ఆధ్యాత్మిక చింతన అని వివరించారు. అలాగే రాబోవు 75 సంవత్సరాల (వజ్రోత్సవానికి) సంబరాలకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి వివరించారు.

**ఎవరు వచ్చిన లేదనకుండా ఆకలి తీర్చే స్వయంభువు:**

శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి ఎవరు వచ్చి తనకు ఆకలి అంటే కుల మత భేదం లేకుండా అన్నం పెట్టె అన్నదాత స్వయంభువు స్వామి అని వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి ఎందరు నిర్భాగ్యులు, కుటుంబం చేత నిరాదరణకు గురైన వారు వస్తుంటారు. వారు ఇక్కడే బిక్షమెత్తుకొని జీవనం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడో తమిళనాడు నుంచి వచ్చిన స్వయంభువు స్వామి గ్రామంలో బిక్షాటన చేస్తూ తన జీవన యాత్రనుప్రారంభించారని పీఠాధిపతి వివరించారు. తాను ఎందరో సామాజిక సేవకులను చూసాను కానీ చిత్తశుద్ధితో,ఆకలి అనే వాడు ఎవరైనా సరే ఎలాంటి వ్యసనపరుడైనా సరే అన్నం పెట్టి ఆకలి తీర్చే దాత స్వయంభువు అని వివరించారు. గ్రామంలో బిక్షాటన చేసే పాదచారులకు 'అంబలి' అందిస్తూ శ్రీకాళహస్తీశ్వరుని ఉత్సవాల్లో మంచి సువాసనలు జల్లే ధూపంతో సాంబ్రాణి స్వామిగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి సామాజిక సేవా భావం కల్గిన ఆయన సేవలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు.ఇక ఆయన సేవలకు గుర్తింపు రావటంతో గోశాలను నిర్వహిస్తున్నారని గోవులు ఇచ్చే పాలలో కొంత శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలకు అందిస్తున్నారని అలాగే మానవ సేవే మాధవ సేవగా భావిస్తున్న స్వయంభువు స్వామికి గోవుల నుంచి వచ్చే పాలను కొన్ని గిరిజన కాలనీలోని చిన్నారులకు వితరణ చేస్తున్నారని కరోనా సమయంలో ఆయన వాడలకు వాడలు భోజనాలు అందించి తన మావతా ధృక్పథాన్ని చాటుకున్నారని విద్యాస్వరూపానందగిరి స్వామి అభినందిస్తూ ఆయన్ను 'దుశ్శాలువతో, పండ్లుతో' సత్కరించారు.

## ప్రపంచ నోటి ఆరోగ్యంపై సెన్సోడైన్ అవగాహన సదస్సులు

**విజయవాడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** హాలియాన్ వారి అగ్రగామి నోటి సంరక్షణ ఉత్పత్తియైన సెన్సోడైన్, ప్రపంచ నోటి ఆరోగ్య దినాచరణను జరుపుకోడానికి ఒక ప్రచారోద్యమాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమంత తాముగా నోటి సంరక్షణ గురించి తెలుసుకునేలా వారి అవగాహన కల్పించడానికి ఒక దంత నిపుణుడి సంప్రదింపులకు వీలు కలిగించడానికి బి సెన్సిటివ్ టు ఓరల్ హెల్త్ ప్రారంభించబడి, ఇండియాలోని నాలుగు ప్రాంతాల వ్యాప్తంగా 70 నగరాలో సుమారు ఐదు వేల మంది రోగులను లక్ష్యంగా చేసుకొని ప్రాథమికాంశాలపై అవగాహన కల్పిస్తారు. ప్రాక్టో వారి భాగస్వామ్యంతో సెన్సోడైన్ బృందం దాదాపుగా 30వేల మందికి ఉచిత దంత సంప్రదింపులను ఇవ్వడానికి లక్ష్యంగా చేసుకొంది.

## కలిమిశ్రీకి గుర్రం జాషువా 'సాహితీ కళా తపస్వి' అవార్డు



**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా గౌరవ పురస్కారం విజయవాడకు చెందిన కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి లభించింది. గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ అధ్యక్షుడు పెద్దింటి యోహాన్ ఈ విషయాన్ని లేఖారూపంగా కలిమిశ్రీకి తెలియ చేసారు. కలిమిశ్రీకి ఈ నెల 23న తెనాలిలో జరిగే వేడుకల్లో "సాహితీ కళా తపస్వి"బిరుదుతో పాటు జాషువా పురస్కారాన్ని అందజేస్తారు. కలిమిశ్రీ నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయరంగంలో ఉన్నారు. సాహితీ వేత్తగా, సాహిత్య కార్యక్రమాల నిర్వహకునిగా గుర్తింపు పొందారు.నవమల్లెతీగ సాహిత్యమాస పత్రికకు సంపాదకునిగా,మల్లెతీగ సాహిత్య, సాంస్కృతి కళాసమితి అధ్యక్షునిగాను, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీతగా ఉన్నారు.మల్లెతీగ పురస్కారంతో గత 10 ఏళ్ళుగా ఎంతోమంది కవుల్ని ప్రోత్సహిస్తున్నారు. కవి సమ్మేళనాలు, కథ, కవిత, గజల్ సాహిత్య ప్రక్రియలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాహిత్య రంగంలో ఉద్దండులైన ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి,కె.శివారెడ్డి. ఆచార్య కొలకలూరి ఇనాక్, పాపినేని శివశంకర్, విహారి,గోరేటి వెంకన్న,గజల్ శ్రీనివాస్, జి.లక్ష్మీనర్సయ్య, కె.శివారెడ్డి, రసరాజు, కొప్పర్తి, దివంగత అద్దేపల్లి రామ్మోహనరావుకు గతంలో ఈ పురస్కారం అందజేశారు.



## మే 4నుండి సీతంపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో

# భక్తులకు దర్శనం

### ఈనెల 29 నుండి మహా సంప్రోక్షణ

**తిరుమల,ఏప్రిల్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పార్వతీపురం మన్యంజిల్లా సీతంపేటలో నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 4వతేదీ నుండి భక్తులకు స్వామివారి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు చేపట్టింది. ఆలయ నిర్మాణం పూర్తికావడంతో ఈనెల 29వతేదీ నుంచి మే 4వతేదీవరకు ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు దేశంలోని ప్రముఖ నగరాలతోబాటు మారుమూల ప్రాంతాల్లోనూ టిటిడి స్వామివారి ఆలయాలను నిర్మిస్తోందని టిటిడి జెఇఒ వీరబ్రహ్మం తెలిపారు. ఆలయం సమీపంలోని కల్యాణమండపాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి డాక్టర్ నవ్య, టిటిడి సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ గుణభూషణ్‌రెడ్డి, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యరాత్రుల కోసం మసీదుల్లో అన్వేషణ

### రేపటి నుంచి ఇతికాఫ్ దీక్షలు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. బుధవారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి.దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్యప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. ఈ దీక్షలకు మసీదుల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు,రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.

**పుణ్యరాత్రుల కోసం అన్వేషణ:**

శ్రీకాళహస్తిలోని మసీదుల్లో నేటి రాత్రి నుంచి ముస్లిం సోదరులు పవిత్ర దివ్య ఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించారు.ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్రమాసం రంజాన్‌లో ఐదుశుభరా త్రులున్నాయని పలు గ్రంధాల్లో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బుధవారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. కాగా జాగరణకు సంబంధించిన బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్ నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసంగా చెబుతారు. కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు.అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనిబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను మసీదుల్లో ప్రచారం చేస్తున్నారు.తాము సంపాదించిన సంపాదనమీద 'జకాత్' ఇంటిలోని సభ్యుల పేరుతో ఇచ్చే ఫిత్రాల గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలనువివరిస్తూ జాగృతం చేస్తున్నారు. జకాత్ అనగా మన వద్ద బంగారు నగలపై, అదనపు పైకంపై పేదలకు కొంత కేటాయించాలని పేర్కొన్నారు. దాన్ని వివరిస్తున్నారు.మన సంపదపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాల్సి ఉంటుందని దివ్యఖుర్ ఆన్ ఏనాడో ప్రకటించింది. కాగా ఫిత్రా అనగా ఒక మనిషికి సంబంధించి 90 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వీటిని కొందరు నిరుపేదలకు లేదా అరబ్బీ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తారు. వీటితోపాటు "ఇతికాఫ్" దీక్షల ప్రాధాన్యతను వివరించారు.

## దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడిగా

# డాక్టర్ మట్టా ప్రభాత్‌కుమార్



**విజయవాడ, ఏప్రిల్10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షునిగా విజయవాడకు చెందిన డాక్టర్ మట్టా ప్రభాత్ కుమార్ నియమితులయ్యారు. ఢిల్లీ కేంద్రంగా భారత దివంగత ఉప ప్రధాని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీని ఏర్పాటు చేసారు.ప్రతి ఏటా డిసెంబరులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో దళితసాహిత్యంతో పాటుగా,సామాజిక స్పృహతో కూడిన రచనల్లో మంచి ప్రతిభను కనపర్చిన కవులు, రచయితలకు జాతీయ పురస్కారాలను,ఫెలోషిప్‌ను అందజేస్తోంది. ఈ అకాడమీకి రాష్ట్ర విభాగం అధ్యక్షుడిగా మట్టాప్రభాత్‌కుమార్‌ను నియమిస్తూ అకాడమీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్పీ సుమనాస్కార్ నియామక పత్రాలను పంపించారు.మట్టా ప్రభాతకుమార్ క్రైస్తవ సాహిత్యంలో మంచి గుర్తింపు పొందిన రచయిత,విమర్శకుడు.ఆయన ప్రస్తుతం ఏపీ క్రైస్తవ సాహిత్య అకాడమీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు.జాషువా కళావేదికకు ఆయన వ్యవస్థాపక అధ్యక్షునిగా ఉన్నారు.ఇకపై ఏపీ దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షునిగా మట్టా ప్రాంతీయంగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వార్త


అర్హతలేనివారే పొగడ్తలంటే
అత్యాశ పడతారు.
-రోష్ ఫో

-ప్లూటార్క్

# మళ్లీ కరోనా ఘంటికలు!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం,భయపడడంఏమాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మానవ జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనారక్కసి మరోసారి ప్రజారోగ్యంపై దాడిచేసే అవకాశాలున్నాయని వైద్యనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం చాపకింద నీరులా విస్తరిస్తున్న కరోనా ఇప్పటికే వేలాది మందిని అస్వస్థతపాలు చేసింది.మరణాల శాతం తక్కువగా ఉన్నా విస్తరణ మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నది. వేలాది కేసులు నమోదు అవుతున్నాయి.కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతుండడంతో కేంద్రపెద్దలు అప్రమత్తమయ్యారు. తీసుకోవాల్సిన చర్యల గూర్చి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ మొన్న శుక్రవారం రాష్ట్రాలతో సమీక్షలు నిర్వహించారు.దేశంలోని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా చర్చించి క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకొని అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలగూర్చి సూచనలిచ్చారు.శ్వాససంబంధిత ఇన్ఫెక్షన్ కేసుల వ్యాప్తిప్రత్యేక శ్రద్ధతీసుకొని గమనిస్తూ ఎప్పటికప్పుడు వైరస్‌వ్యాపిస్తున్న ప్రాంతాలను గుర్తించి దాన్ని కట్టడిచేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చారు. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచడమేకాకుండా అవసరమైన వారందరికీ టీకాలు ఇవ్వాలని కూడా ఆయన ఆదేశించారు.జిల్లాల్లోని అధికార యంత్రాంగాలను ఆరోగ్యశాఖ అధికారులతో వైద్యసదుపాయాల సన్నిద్ధతపై సమీక్షించి పర్యవేక్షించాలని ఆరోగ్యశాఖ మంత్రులను కోరారు.దేశంలో కరోనా విజృంభణ సమయంలో గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఎలా పనిచేశాయో ఇప్పుడు అదే స్ఫూర్తితో ముందడుగు వేయాలని సూచించారు. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే అధికార అంచనాల ప్రకారమే దాదాపు తొంభైవేల కేసులకు పైగా నమోదయ్యాయి. ప్రస్తుతం విస్తరిస్తున్న వ్యాధికారణాలవుతున్నాయని అనుమానిస్తున్న ఎక్స్‌బీబీ1.5, బీక్యూ1, బీఎ2.5, సిహెచ్11 తదితర వేరియంట్లపై ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరంతరం కొనసాగిస్తున్నది. మొన్న శుక్రవారం రికార్డు స్థాయిలో ఆరువేలకుపైగా కేసులు భారత్‌లో నమోద య్యాయి. పద్నాలుగు మంది మృత్యువాతపడ్డారు. మహారాష్ట్రలో ముగ్గురు, కర్ణాటక, రాజస్థాన్‌లో ఇద్దరు చొప్పున, ఢిల్లీ,గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్, కేరళలో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.ఇదే కాదు మరికొన్ని వైరస్‌లు కూడా విజృంభిస్తున్నాయి. సాధారణంగా పదిహేనేళ్లలోపు యువతీయువకులు యాభైఏళ్లు దాటినవారు వీటి బారినపడుతుంటారు.కానీ ఇటీవల వస్తున్న ఇన్‌ఫ్లుయేంజలాంటి ఈసారి వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఇంట్లో ఇద్దరో,ముగ్గురో జలుబు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, తదితర లక్షణాలతో బాధ పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవలఆస్పత్రుల్లో చేరుతున్న వారిలోదాదాపు సగం మందికిపైగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నవారే ఉన్నారు.వీటితోపాటు గుండెజబ్బులు, కేన్సర్‌లాంటి ప్రాణాంతక జబ్బులు కూడా విస్తరించి పోతున్నాయి. ఇటీవల గుండెజబ్బులతో ఇరవై ఏళ్లలోపు యువకులు కూడా మరణిస్తున్నారు. కొవిడ్ సమయంలో వాడిన మందుల కారణంగా వాటి ప్రభావంతో ఈ మరణాలు సంభవిస్తున్నట్లు కొందరు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలైనా ఎందుకోఏమోకానీ పాలకులు వైద్యంవిషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారేమోనని పిస్తున్నది.కరోనావైరస్ మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్నిఅడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ,ఇప్పటికీ లేవనేది వాస్తవం.కరోనా విజృంభణ సమయంలో ముఖ్యంగా రెండోదశలో ప్రాణవాయువు అందక ఎందరో ప్రాణాలుగాలిలో కలిసిపోయాయంటే మన వైద్యవ్యవస్థఎలాఉందో చెప్పకనే చెబుతుంది.వైద్యం సంగతి దేవుడెరుగు.కనీసం వ్యాధులు సోకకుండాముందు జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు.సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు,బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనావేగంగా వ్యాప్తిచెంది ప్రాణాలు హరించిందని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. కరోనా రాకముందు కేవలం పొగతాగడంవల్లనే యేటా ప్రపంచవ్యాప్తంగా ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారికంటే వారు పీల్చివదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలో రోగాలబారిన పడి మరణి స్తున్నారు.దీనికితోడు పొగాకు, దానిఉత్పత్తులు తీసుకున్న ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి రోగాలు విజృంభించిపోతు న్నాయి. పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు చర్యలు తీసుకున్నా అందువల్ల ఉపాధి కోల్పోతున్న లక్షలాదిమందికి ప్రత్యామ్నాయం చూపకపోవడంతో అవన్నీ కాగితాలకే పరి మితమౌతున్నాయి.ఆదాయం కోసం ప్రభుత్వమే లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క పొగాకును కట్టడి చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమో ఆలో చించాలి.వైద్యఖర్చులతో యేటాసుమారు ఆరుకోట్లమందికి పైగా పేదరికం ఊబిలోకి జారిపోతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థలెక్కలే వెల్లడిస్తున్నాయి.ప్రపంచ జనాభాలో సగం మందికి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోలేవు. వైద్యం విషయంలో కేంద్ర,రాష్ట్రాల పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరోనా లాంటి రక్కసి విజృంభించినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలి.

మనిషి తలదాచుకోవడానికి
తాటాకైనా, బంగారు రేకయినా
ఒకటే.



సెనెకా

మంచి దేశాన్ని నిర్మించాలంటే
ముందుగా మనం మంచి పౌరుల్ని
తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి!

కేంద్ర, రాష్ట్ర పాలకులు అవినీతి అంతమొందిస్తామని చేస్తున్న ప్రకటనలకు నవ్వాలో ఏడవాలో ప్రజలకు అర్థంకావడం లేదు. వ్యవస్థలనుభ్రష్టుపట్టిస్తూ,అవినీతిపరులను,హంతకులను కాపాడుతున్నదెవరో ప్రజలకు తెలియదా? మీ మాటల్లో నిజాయితీ ఉంటే ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులన్నింటిపై ఆరు నెలల్లో విచారణ పూర్తిచేసి రాబట్టగలరా?మీ మాటలపై మీ కుటుంబ సభ్యులకే విశ్వాసంలేదు. ప్రజలెలా నమ్ముతారు? అసలు ఏది అవినీతి,ఏదికాదు?ఇతరపార్టీల శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికైన ప్రభుత్వాలనే పడగొట్టడం అవినీతి కాదని ప్రధాని చెప్పగలరా? కేంద్ర, నేర దర్యాప్తు సంస్థలు ఎన్నికల సంఘాన్ని మీరు ప్రభావితంచేయడం లేదనిచెప్పే పరిస్థితి లేదు.మీరు బుకాయించినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎల్లకాలంప్రజలనుమభ్యపెట్టగలమనుకుంటే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మద్యంతో భవిష్యత్తు అంధకారమే

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యనిషేధం అమలుచేస్తామని చెప్పిన పాలకులుఅందుకు భిన్నంగా మద్యం ధరలు,అమ్మకాలు పెంచుకుంటూమహిళలను మోసం చేశారు. నాసిరకం మద్యంతో మద్యానికి బానిస అయిన వాళ్లు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ మోసపూరిత విధానాలతో మధ్యతరగతి, పేద కుటుంబాలు దయనీయ స్థితిలోఉన్నాయి. నవరత్నాలు ఓ బూటకం. ప్రజలపై పన్నుల భారం మోపడం అందరికీ మేలు చేశామని చెప్పడం మరో దుర్మార్గం.ఇంటికి వచ్చిననేతలను ప్రజలుఎన్నికల వాగ్దాన పత్రం తీసుకురమ్మనిఅడగాలి.అప్పుడే బండారం బయటపడుతుంది.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### సాంకేతికత వరమా,శాపమా?

కృత్రిమ మేధ ఆధారిత పనిముట్లు ఎన్నో వచ్చాయి. రేపు మరెన్నో రాబోతాయి.అయితే అవి విస్తృతంగా వాడబడే ప్రపంచంలో మనిషి జీవించాలి అంటే వాటివల్ల కలిగే చెడు ఫలితాలు తగ్గిస్తూ, మానవాళికి ఉపయోగపడే విధంగా వాటిని ఎలా మలుచుకోవాలి అనేది అర్థం చేసుకోవలసిన అవశ్యకత పట్ల అవగాహన కలిగి ఉండాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. సాంకేతికత వరమా, శాపమా అనేది వినియోగించువారి విజ్ఞత, ఇంగితం,బాధ్యత మీద ఆధారపడి ఉంటుంది. సాంకేతికతను మంచి కోసం ఉపయోగించుకుంటే మంచి లాభాలు ఉంటాయి. చెడుకు ఉపయోగించుకుంటే ఎన్నిటికైనా మోసమే.

-పిన్నింటి బాలాజీరావు, వరంగల్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుండి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి.వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడంపాలకుల చిత్తశుద్ధికిఅద్దంపడుతున్నది.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజర్వాయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి.వర్షాకాలం ముందుగానే మరమ్మత్తు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కార్మికులపై మరింత ఒత్తిడి

దుకాణాలను ప్రతిరోజూ ఇరవైనాలుగు గంటలు తెరిచి ఉంచుకోవచ్చని ప్రభుత్వం కొత్తగా అనుమతులు మంజూరు చేయడం ఆందోళనకరమైన విషయం.ఇప్పటికే రోజుకు 10గంటలు పని చేసే కార్మికులు ఇలా దుకాణాలకు 24 గంటలు తెరుచుకునే అనుమతులు లభించడం వల్ల యాజమాన్యాల నుండి వారికి మరింత ఒత్తిడి పెరిగిపోతుంది. దానితో వారు అశాంతికి గురై అలసట చెందుతారు. అనారోగ్యాలకు గురవుతారు. వారి ఆర్థిక పరిస్థితులు దిగజారిపోతాయి. దీనిని గుర్తించకుండా ప్రభుత్వం ఇటువంటి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం అమానుషమే. అర్ధరాత్రి వరకు జనాలు రోడ్లపై తిరగడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు, అనర్థాలకు ఆస్కారం ఏర్పడుతుంది.

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

### గురుకుల నోటిఫికేషన్లో లోపాలను సవరించాలి

మూడులక్షలమంది అభ్యర్థులు ఎంతోకాలంగాఎదురు చూస్తున్న గురుకుల నోటిఫికేషన్‌ని ఎట్టకేలకు గురుకుల బోర్డు విడుదల చేసింది.9231 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేయడంతో దాదాపుమూడులక్షలమంది అభ్యర్థులు పోటీపడనున్నారు. గురుకుల డిగ్రీకళాశాల,జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులు, టిజిటి, పిజిటి లైబ్రేరియన్ పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, ఆర్ట్, క్రాఫ్ట్,మ్యూజిక్‌తదితర పోస్టులుభర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2017లో2018లో కలిపి 16వేల గురుకుల పోస్టులను భర్తీచేశారు. అప్పటోపలు లోపాలు సమస్యలు అభ్యర్థులను తీవ్రంగా పరీక్ష ఫీజు 200 ఉంటే గురుకుల బోర్డు వారు ఒక్కోపేపర్‌కి జనరల్ వారికి 1200తో అప్లికేషన్స్ ప్రక్రియ మొదలవుతుంది. కాబట్టి గత లోపాలను సవరించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్


# పది పరీక్షలు పంతుళ్లకు శిక్షలు!

*గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంతమంది విద్యార్థులు కాపీచేస్తూ పట్టుబడ్డారో, ఎంతమంది డిబార్ అయ్యారో,ఎంతమంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలువచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నప్రతం వాట్సాప్‌లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంతమందికి చేరిందో, ఎప్పుడు బయటికి వచ్చిందో,ఎవరెవరికి చేరిందో,ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్‌నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్‌అయ్యారో అనేవార్తలు వెలువెత్తుతున్నాయి.ఈ వార్తలకు రేటింగ్‌కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్‌వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.*

**తండా సదానందం**

కాలం మారింది. కాలానుగుణంగా వ్యవస్థలోని పరిస్థితులు మారుతున్నాయి. కొన్ని భిన్నంగా తలకిందులుగా కూడా అవుతున్నాయి.పూర్వం జాతి నిర్మాత, మార్గదర్శి, నూతన సమాజాన్ని తయారు చేసే శిల్పి, ఆదర్శప్రాయుడు అని ఉపాధ్యాయులను కొనియాడారు. ప్రస్తుతానికి ఇప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలలో ఉపాధ్యాయునికి ప్రత్యేకమైన స్థానం గౌరవం, హోదా లభిస్తూనే ఉన్నాయి. కానీ మనదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుని పరిస్థితి భిన్నంగాఉంది.గౌరవం, హోదా దిగజారిపోయాయి. ఉపాధ్యాయులు అంటే ఒక చులకన భావం ఏర్పడంది. ప్రతి చిన్నదానికి ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు ఎక్కువ అయ్యాయి. విద్యారంగం అన్నా, ఉపాధ్యాయులన్నా నిరాదరణ, నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఉపాధ్యాయుల పనికి విలువ లేకుండాపోతుంది. దీనికంతటికి కారణం వ్యవస్థ, పాలకవర్గాల విధానాలు, కొంతమేరకు ఉపాధ్యాయుల పనితీరు కూడా కావచ్చు. ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలలో పేపర్ లీకుల ఆరోపణలతో ఉపాధ్యాయులను సర్వీస్ నుండి తొలగించడం, సస్పెండ్ చేయడం జరుగుతుంది. చిన్న పిల్లలు రాసే పరీక్షలు కూడా ఉద్వేగ పూరితమైన వాతావరణంలో జరుగుతుండడం ఆశ్చర్యకరం.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లీకుల వ్యవహారం ఇంకాస్త వేడిని పుట్టించింది. అధికారులైతే ప్రతిదీ అనుమానాస్పదంగా చూడటం, పరీక్షలలో అవకతవకలు జరుగుతాయని పదేపదే అధికారులను అప్రమత్తం చేయడంపెరిగింది.కానీ ఏదైతే జరగకూడదు అనుకున్నారో అదే జరుగుతుంది. గతంలో లాగా పరీక్షలు మాదిరిగా సుహృద్భావవాతావరణంలో జరగకుండా రాజకీయ రంగం కూడా ప్రవేశించినట్లు ఆరోపణలు ఎదురవుతున్నాయి. గతంలో పరీక్షలు జరుగుతున్న రోజులలో ఏ రోజు ఏ పరీక్షలో ఎంత మంది విద్యార్థులు కాపీ చేస్తూ పట్టుబడ్డారో, ఎంత మంది డిబార్ అయ్యారో, ఎంత మంది బుక్కయ్యారో పత్రికలలో వార్తలు వచ్చేవి. ప్రస్తుతం దానికి భిన్నంగా నేడు ఎక్కడ ప్రశ్నప్రతం వాట్సాప్‌లలో చెక్కర్లు కొడుతుందో, ఏయే గ్రూపులలో ఎంత మందికి చేరిందో, ఎంత సమయానికి బయటికి వచ్చిందో, ఎవరెవరికి చేరిందో,ఎంతమంది ఉపాధ్యాయులు సర్వీస్ నుండి తొలగింపబడ్డారో, సస్పెండ్ అయ్యారో అనే వార్తలు వెలువెత్తుతున్నాయి.ఈ వార్తలకు రేటింగ్ కూడా పెరిగింది. మీడియాలో బ్రేకింగ్ స్క్రోలింగ్ వార్తలుగా సంచలనం సృష్టిస్తున్నాయి.

పదవ తరగతి విద్యార్థులుపరీక్షలు రాసేవారు బెంబేలెత్తుతున్నారు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళనతో ఉన్నారు.గతంలో ఎంసెట్ లీక్‌తో చాలామంది విద్యార్థుల భవిష్యత్తు తలకిందులైంది. మంచి ర్యాంకు పొంది డాక్టర్ అవుతారని కలలు కన్నవారికలలు తారుమారయ్యాయి. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ పరీక్షల పేపర్ల లీక్ కారణంగా గ్రూప్స్ పరీక్షలన్నీ రద్దు అవ్వగా నిరుద్యోగ అభ్యర్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. తాజాగా పదవ తరగతి విద్యార్థులు రాసే పరీక్షలలో కూడా చిన్నచిన్న అవకతవక సంఘటనలు జరుగుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.విధులు నిర్వహించే ఉపాధ్యాయులు కూడా కలవరపడుతున్నారు. నిత్యం భయాందోళనతో విధులు నిర్వహిస్తుండడం జరుగుతుంది. విధులు



నిర్వహించే ఉపాధ్యాయులంతా సీనియర్ ఉపాధ్యాయులుదాదాపు దశాబ్దంపైబడి నిర్వర్తిస్తూ వస్తున్నవారే కావడం గమనార్హం. కానీ ఈ విద్యాసంవత్సరం పరీక్షలు అందరినీ భయాందోళనలకు గురిచేస్తుండడం ఆశ్చర్యకరం. ఉపాధ్యాయులకైతే ఉద్యోగ సంకటంగా మారింది. కరోనా పరిస్థితులలో డిజిటల్ పాఠాల పేరిట మొబైల్ ఫోన్లు అందుకున్న విద్యార్థులు వాటిని మంచికి ఉపయోగించడం కన్నా చెడువైపు ఎక్కువగా వాడటం జరిగింది. తద్వారా చదువు పట్ల ఆసక్తి తగ్గి, పుస్తక పఠనం మర్చిపోయారు.వారిని సరైన మార్గంలో పెట్టుటకు పాఠ్యాంశాలవైపు మళ్లించుటకు ఉపాధ్యాయులు పాట్లు ఇంతఅంతా కావు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక పరిస్థితిని బట్టి పలు సంసిద్ధత కార్యక్రమాలు చేపట్టి, కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించి, ప్రేరణ కల్పించే విధంగా చర్యలు చేపట్టవలసిన తరుణంలో అవిఏమీ లేకుండా పదవ తరగతి ఫలితాలపై దృష్టిపెట్టడం, రకరకాల షెడ్యూల్స్ తయారు చేసి ఒత్తిడిపెంచడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల మానసిక స్థాయిని బట్టికాక సిలబస్ పూర్తి కావాలనే విధంగా సిలబస్ పూర్తి చేయడం, రకరకాలుగా పరీక్షలు తరగతులనునిర్వహించి పరీక్షలకు సంసిద్ధుల్ని చేయడంలో తలమునకలు అయ్యారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేని విద్యార్థులు పాఠశాలకు రాకుండా తప్పించడం,వచ్చినా ప్రశాంతంగా ఉండకుండా పాఠ్యాంశాలపై దృష్టిపెట్టకుండా, రాయవలసిన నోట్స్ రాయకుండా రకరకాల ఆటంకాలు సృష్టించడం, దురుసుగా ప్రవర్తించడం లాంటి విపరీత ధోరణులు ప్రదర్శించడం జరిగింది. వీటన్నింటిని ఎదుర్కొని పరీక్ష నిర్వహణ దగ్గరికివస్తే, ఇవికూడా ప్రశంతంగా ప్రారంభం కాకుండా ఉద్వేగా పూర్తి వాతావరణంలో ప్రారంభంకావడం విచారకరం.ఆదిలోనే హంసపాదులాగా ప్రశ్నపత్రం లీక్‌అయిందని ఆరోపణలు,అరెస్టులు, ఎంక్వయిరీలు జరగడం, విధులు నిర్వహించే ఉద్యోగులను సర్వీస్‌నుండి తొలగింపు, సస్పెండ్లు, ఇలాంటి సంచలన వార్తలు అన్ని టీవీ ఛానల్‌లో రేటింగును పెంచాయి. రెండవ రోజు హిందీ పేపర్ కూడా వాట్సాప్‌లలో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం, అది కాస్త రాజకీయ రంగు పులుముకోవడంతో ఇంకాస్త ఆసక్తిగా మారి సంచలనరీతిలో చర్చనీయాంశంగా మారింది.చివరికి సాయంత్రం వరకు వరంగల్ జిల్లా కమలాపూర్ పాఠశాల సెంటర్లోకి ఒక వ్యక్తి చెట్టు ఎక్కి ప్రవేశించి కిటికి దగ్గరకూర్చున్న విద్యార్థిని బెదిరించి ఫొటోతీసుకొని పారిపోయి వైరల్‌చేయడం జరిగిందనిపోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.దీంతో వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆ సెంటర్ చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడం, విద్యార్థిని ఏకంగా ఐదేళ్లు డిబార్ చేయడం, ఆ గదిలో విధులునిర్వహించిన ఇన్విజిలేటర్‌ను సర్వీస్‌నుండి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.పూర్తిఎంక్వయిరీ తర్వాత దోషులను శిక్షించాల్సిందిపోయి సిసిఏ రూల్స్‌కుభిన్నంగా ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుండి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలుపెడుతున్నాయి. పరీక్షసెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. దానికి బందోబస్తు కల్పించవలసిన బాధ్యత పోలీసులది.రెవెన్యూవారిది.సెంటర్క్‌కు ఒకపోలీసుఉద్యోగి మాత్రమే బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. పోలీసు కానిస్టేబుల్ ఒకరు 144సెక్షన్‌ను ఎలా అమలు చేయగలుగు తారు? నిర్దోషులను శిక్షించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం.●

# నాటోలోకి ఫిన్లాండ్‌తో చేష్టలుడిగిన రష్యా

**కనుమ ఎల్లారెడ్డి**

ఫిన్‌లాండ్ ఐరోపాలో ఉన్న బాల్టిక్ రాజ్యం. ఇది పూర్వపు రష్యాలో ఓ భాగం. 1917 డిసెంబరు 6వ తేదీ స్వేచ్ఛ పొందింది. 1919లో రిపబ్లిక్‌గా మారింది. అప్పటి నుంచి దేశాలతో మైత్రి కొనసాగిస్తూ తన పట్టు నిలుపుకుంటోంది. ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకి. ఫిన్‌లాండ్ పరిశ్రమలకు ప్రసిద్ధి. ఇటీవల ఫిన్‌లాండ్ వార్తలలో నిలిచింది ఎందుకంటే నాటోలో చేరిపోయింది. ఫిన్‌లాండ్ చేరికతో నాటోలో సభ్య దేశాల సంఖ్య 31కి చేరింది. నాటోలో ఫిన్‌లాండ్ చేరడం రష్యాకు భారీషాక్. కేవలం ఉక్రెయిన్‌నే టార్గెట్ చేసుకున్నరష్యా ఫిన్‌లాండ్ విషయంలో ఎందుకు మెత్తబడింది. ఆ దేశం పట్ల ఎటువంటి వైఖరి ప్రదర్శించలేదు. ఒకవేళ రష్యా అడ్డుకుంటే దానికి తగిన ప్రణాళిక, ముందు జాగ్రత్తచర్యలు కూడా తీసుకోవడానికి ఫిన్‌లాండ్ సిద్ధపడింది. రాజధాని హెల్సింక్‌లో భారీ పరిశ్రమలు ఉన్నాయి.పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో ఆ దేశంలో నిరుద్యోగం కూడా అంతగా లేదు. కార్మికులు కష్టించి పనిచేస్తారు. వారి శ్రమే ఆ దేశ ప్రధాన ఆదాయ వనరు. నాటోలో ఫిన్‌లాండ్ చేరికపై రష్యా ఏమాత్రం స్పందించలేదు. ఎందుకంటే ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తూ అప్రతిష్టను మూటకట్టుకుంది. యుద్ధం అంతా ఒక వారం లేదా పది రోజులలో ముగుస్తుంది అనుకుంటే యుద్ధం ఇంకా కొనసాగుతూ దాదాపు సంవత్సరం దాటింది. అయినా ఇంకా మాస్కోకు కీవ్‌పై పట్టు చిక్కలేదు. ఉక్రెయిన్ ప్రతిఘటన రష్యాను నివ్వెర పరుస్తోంది. ఉక్రెయిన్ దేశ సైనికులేకాక ఆ దేశ సామాన్య పౌరులు కూడా యుద్ధంలో పాల్గొంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి పెద్దతప్పిదం చేశానేమోనని రష్యా పశ్చాత్తాప ధోరణిలో ఉన్నట్లు ఉంది. అదీకాక ఈ మధ్యకాలంలో చైనా, రష్యాకు దగ్గర అవ్వడం రష్యాకు కొత్త ఉత్సాహం వచ్చినట్లు అయింది. లేకపోతే మునుపెన్నడూ లేని అంతగా లేని సంబంధాలు ఈ మధ్య కాస్త దృఢమయ్యాయి. అందుకు ప్రధాన కారణం ఉక్రెయిన్‌కు అగ్రదేశం మద్దతు ఇస్తుండడమే కారణం. అమెరికా మద్దతు, అండ ఉండగా ఉక్రెయిన్ ఏమాత్రం బెదరడం లేదు. అమెరికా అండ ఉక్రెయిన్‌కు పూర్తిగా ఉంది. అది తెలిసే ఫిన్‌లాండ్ కూడా ఆలస్యం చేయక నాటోలో చేరిపోయింది. ఫిన్‌లాండ్ చేరికతో రష్యా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయింది. ఫిన్‌లాండ్‌ను నిలు వరించాలనే మరో తప్పు రష్యా చేయడం లేదు. నాటోలో చేరడం వల్ల ఫిన్‌లాండ్‌కు ఏమాత్రం ఇబ్బంది కాని సమస్య కాని లేదు. దేశరక్షణ నిమిత్తం పౌరుల భద్రతకు నాటోలో చేరడమే శ్రేయస్కరమని అది భావించింది. ఇది రష్యాకు తెలిసినా మిన్నకుండిపోయింది. ఇప్పుడు ప్రధాన సమస్య ఏమిటంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో పై చేయి ఎవరిది? అనే విషయం ఎవరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. రెండు కూడా పోటాపోటీగా యుద్ధం చేస్తున్నాయి. ఉక్రెయిన్ చాలావరకు నష్టపోయినా, అంతే రీతిలో రష్యా కూడా నష్టపోయింది. అయితే రష్యా త్వరగా కోలుకోగలదు. ఎగుమతులు పెంచి దెబ్బతిన్న ప్రాంతాలను పునర్నిర్మించుకునే శక్తి రష్యాకు ఉంది. కాని ఉక్రెయిన్ అలా కాదు. అమెరికా భారీ సహాయం చేస్తున్న అదంతా చాలా వరకు యుద్ధ నిర్వహణకే ఖర్చుపెడుతోంది. ఎటు తిరిగి రష్యాపై ఆధిపత్యం సాధించి చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పుడు యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ నాటోలో చేరికకు రష్యా సుముఖం చూపడం లేదా యుద్ధం పూర్తిగా విరమించి ఉక్రెయిన్‌తో ఎటువంటి సంబంధం కలిగి ఉండకపోవడం. ఫిన్‌లాండ్ నాటోలో చేరినప్పుడు మిన్నకుండిన రష్యా ఉక్రెయిన్ చేరాలి అనుకుంటే ఎందుకు రాద్ధాంతం చేస్తుందో అర్థంకాని విషయం. అదే ఆ దేశవాసుల ప్రశ్న. లేకపోతే రష్యా పెద్ద మనస్సు చేసుకుని ఉక్రెయిన్‌తో స్నేహం కలిగి ఉండటం. ఇది అసాధ్యమే కాని మారుతున్న పరిస్థితుల దృష్ట్యా రష్యా పునరాలోచించుకోవాలి. ఇప్పటి యుగం యుద్ధాలది కాదు. శాంతి, స్నేహాలతో మెలగవలసిన సమయం. అందుకే వాస్తవాలను చూడాలి. ఇప్పుడు ఉక్రెయిన్ ప్రశ్న ఒక్కటే నాటోలో ఫిన్‌లాండ్ చేరినప్పుడు ఎందుకు రష్యా అభ్యంతరం పెట్టలేదని. అంటే ఆ దేశంలో కార్మికులు ఎక్కువగా అనే ఉద్దేశ్యంతో వెనుకంజ వేసిందా! లేక సామ్యవాద దేశం అయిన రష్యా అక్కడ కార్మికులు ఎక్కువ అని వాళ్లతో అనవసర జోక్యానికి,యుద్ధానికి దిగకూడదని ఫిన్‌లాండ్ చేరికను చేష్టలుడిగి చూస్తున్నదా అనేది తెలియాలి. ●

# కాళేశ్వరంతో జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం!



**కనుకుల యాదగిరిరెడ్డి**

తెలంగాణ ప్రాంతంలో సింగూరు, నిజాంసాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులపై కలిపి మొత్తం 61 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం జలవిద్యుత్ కేంద్రాలున్నాయి. 21 కోట్ల యూనిట్లని ప్రతియేటా ఉత్పత్తి చేసుకోవచ్చు. ఈ ప్రాజెక్టుల వద్ద నీటిలభ్యత తక్కువే కనుక చిన్నచిన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదే ఖమ్మం జిల్లా చింతూరు మండలంలో సహజంగా వర్షపాతం అధికమే. పైగా కొండలు, గుట్టలు, పచ్చని అటవీ ప్రాంత లోయల గుండా ప్రవహించే సీలేరు నదిపై 460 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రష్యా దేశ టెక్నాలజీ సహకారంతో 1978లో నిర్మించుకున్నాం. సీలేరు నది గోదావరికి నదికి ఉపనదిగా ఉన్న శంబరి నదికి ఉపనది. ఏ జలవిద్యుత్ కేంద్రమైనా ఒక సంవత్సర కాలంలో 70 నుండి 120 రోజులు వర్షపాతం, నీటి లభ్యతను బట్టి నడిపిస్తారు. అదే ఈ దిగువ సీలేరు జలవిద్యుత్ కేంద్రం 300 రోజులు నడిపించే అవకాశం ఉంది. అందుకే ప్రతియేటా వెయ్యి మిలియన్ యూనిట్లపైనే (100 కోట్ల యూనిట్లు) ఉత్పత్తి జరుగుతుంది. సాధారణంగా జలవిద్యుత్ ఉత్పత్తికి ఒక యూనిట్‌కి కేవలం 70 పైసల నుండి ఒక రూపాయి మాత్రమే ఖర్చు అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరం వ్యయాల లెక్కల ప్రకారం అదే మిగతా బొగ్గు,గ్యాస్,అణువిద్యుత్ కేంద్రాలలో ఒక యూనిట్ ఉత్పత్తికి మూడు నుండి నాలుగు రూపాయలు ఖర్చు అవుతుంది. అయితే ఈ జలవిద్యుత్ కేంద్రాల మాదిరిగానే అణువిద్యుత్ కేంద్రాలలో కాలుష్యం తక్కువ.దీర్ఘకాలంలో ఒక యూనిట్ ఉత్పత్తికి 90పైసల నుండి ఒక రూపాయి ఖర్చు అవుతుంది. ఉదాహరణకి మహారాష్ట్రలోని తారాపూర్ అణువిద్యుత్ కేంద్రాన్ని గమనించవచ్చు. ఇంత చక్కటి దిగువ సీలేరు తూర్పుగోదావరికి (ఆంధ్రప్రదేశ్)కి వెళ్లిపోయింది. ఆంధ్ర, తెలంగాణ విభజన చట్టం అనుసరించి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ఆంధ్ర ప్రాంతంలో కలిపివేశారు. దీనిలోని దిగువ సీలేరు కేంద్రం ఉన్న చింతూరు మండలం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ రికనైజేషన్ యాక్ట్ 2014 అనుసరించి ఆగస్టులో అటు వెళ్లిపోయింది. మనకి మిగిలింది కేవలం 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల యూనిట్లు) విద్యుత్‌ని ప్రతియేటా అందించే సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, జలవిద్యుత్ కేంద్రాలే. అయితే నీరు బహు తక్కువగా లభిస్తున్న కారణంగా వంద మిలియన్ యూనిట్లు(10 కోట్ల) విద్యుత్ ఉత్పత్తే గగనమైంది. శ్రీరాంసాగర్ డ్యామ్ దగ్గర స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ప్రతియేటా అంటే ఒక ఆర్థిక సంవత్సరం 2022 ఏప్రిల్ 1 నుండి మార్చి 31 2023. ఇలా స్థాపిక సామర్థ్యం మిలియన్ యూనిట్లు (10కోట్ల 50 లక్షల యూనిట్లు) నీరు సమృద్ధిగా రాని కారణంగా ప్రతియేటా 70 (7కోట్లు) నుండి 100 మిలియన్ యూనిట్లు దాటడం లేదు. నిజాం సాగర్ డ్యామ్ దగ్గర పది ఎమ్‌డబ్ల్యూఇ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా 27మిలియన్ యూనిట్ల (2కోట్ల 70లక్షల యూనిట్లు) విద్యుత్‌కి అవకాశం ఉంది. కాని 10 నుండి 15 మిలియన్ యూనిట్లు దాటడం లేదు.సింగూర్ డ్యామ్ స్థాపిత సామర్థ్యం గల జలవిద్యుత్ కేంద్రం ద్వారా ఒక యేడాదిలో 35 మిలియన్ యూనిట్లు (మూడు కోట్ల 50 లక్షల యూనిట్లు) విద్యు



త్‌ని ఉత్పత్తి చేసుకొనే అవకాశం ఉంది. కాని నీరు ఎక్కువ లేని కారణంగా 16 నుండి 20 మిలియన్ యూనిట్లు అంటే (1 కోటి 60లక్షల నుండి 2కోట్లు)లోపే ఉత్పత్తి జరుగుతుంది.50 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యం గల కొమరవెల్లి మల్లన్న సాగర్ నుండి రెండు ప్రధాన కాలువలు బయలు దేరుతాయి.దీనిలో ఒకటి లింక్ ఆరులో భాగంగా ఉన్న ప్యాకేజీ 13 నుండి ఈ ప్రధాన కాలువ ప్రారంభమై కూడవెల్లి వాగును దాటిన అనంతరం 18కిలోమీటర్లు సొరంగ మార్గంలో ప్రయాణించి ఆ తరువాత హల్దివాగును దాటుతూ కొన్ని కిలోమీటర్లు ప్రయాణించి మంజీరా నదిని దాటి సింగూరు డ్యామ్‌ని చేరుకుంటుంది. గోదావరికి ఉపనదిగా ఉన్న ఈ మంజీరా నదిపైనే సింగూరు,నిజాంసాగర్ డ్యామ్‌లున్నాయి. ఈ కాలువలు మొత్తం 581 కిలోమీటర్ల గ్రావిటి ద్వారానే కాళేశ్వరం నీరు ప్రవహింప చేయడం రీ డిజైనింగ్ అద్భుతం. ఈ ప్యాకేజి-13, 17,18,19 లలో మొత్తం మూడు లక్షల 29వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందటంతోపాటు జలవిద్యుత్ ఉత్పత్తికి పునరుజ్జీవం కల్పించారు. సింగూరు డ్యామ్‌ని 1989లో 30 టిఎంసిల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మించారు. 40వేల ఎకరాలకి సాగునీరు అని హైదరాబాద్ నగరానికి తాగునీటికి ప్రతియేటా 35 మిలియన్ యూనిట్లవిద్యుత్ (మూడుకోట్ల 50 లక్షల) ఉత్పత్తికి ఉపయోగపడేలా నిర్మించారు. కానీ 2022 నాటికి అంటే 33సంవత్సరాలలో కనీసం ఐదువేల ఎకరాలకి మించి నీరు ఇవ్వలేకపోవడమేగాక, 1999నుండి 2021వరకు అంటే 23 సంవత్సరాల కాలంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఒక ఆర్థిక సంవత్సరంలో 20 మిలియన్ యూనిట్లు (2కోట్ల)కి మించి ఉత్పత్తి చేస్తున్నాం. 2000-01 ఆర్థిక సంవత్సరంలో 21.97 మిలియన్ యూనిట్లు 2010-11లో 25.68 మిలియన్ యూనిట్లు. మరల కాళేశ్వరం నీరు, అధిక వర్షాలతో 2022 జులై 22నే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి అక్టోబర్-30 నాటికి 27.54 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించారు. 2023 మార్చి 31 నాటికి 35 మిలియన్ యూనిట్లని ఉత్పత్తి చేసి సరికొత్త రికార్డు దిశగా ప్రయానిస్తుంది.సాధారణంగా వర్షాలు పడే ఖరీఫ్ సీజన్‌లో జులై నెల నుండి నవంబర్ నెల వరకు విద్యుత్‌ని ఉత్పత్తి చేసి నిలిపివేస్తారు. ఈ కాలంలో దాదాపు 25 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి జరుగుతుంది. ఇక యాసంగి పంటలకి (రబీసీజన్)లో జనవరి నెల నుండి మార్చి చివరి వరకు ఘన్‌పూర్ ఆయకట్టుకి, సంగారెడ్డి పట్టణానికి, గ్రామాలకి తాగునీటికి మంజీరా రిజర్వాయర్‌కి ఈ మూడు నెలలకాలంలో నాలుగు నుండి ఆరు టిఎంసిలనీటిని దశలవారీగా విద్యుత్‌ని ఉత్పత్తిచేస్తూ విడుదల చేస్తారు. ఒక టిఎంసి నీటితో 14 లక్షల యూనిట్లు విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. మంజీరా నదిపై మహారాష్ట్రలో బ్యారేజ్‌లు ఎక్కువగా నిర్మించుకున్న మూలంగా మన సింగూరుకి నీటి ప్రవాహం తగ్గింది. అందుకే 2015-16 ఆర్థిక సంవత్సరంలోనూ, 2019-20లో కూడా ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేసుకోలేకపోయాం. నీరుతక్కువగా రావడం మూలంగా ప్రతియేటా మేము నిర్దేశించుకున్న లక్ష్యం పది మిలియన్ యూనిట్లు మాత్రమే. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒకవైపు మల్లన్నసాగర్ నుండి మాత్రమేగాక ఎంతో ముందు చూపు తో రీ డిజైన్‌లో భాగంగా కొండపోచమ్మ రిజర్వాయర్ ప్రధాన కాలువ నుండి ఒక అప్రోచ్ ఛానల్ ద్వారా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో 2021 ఏప్రిల్ ఆరవ తేదీ రోజు రంగారెడ్డి కాలువకు అక్కడి నుండి హల్దివాగులోకి నీరు విడుదల చేయడం జరిగింది. అంటే లింక్ ఆరుతో అనుసంధానించారు. ఈ హల్దివాగు నుండి మంజీరా నదికి ఇక్కడి నుండి నిజాంసాగర్ డ్యామ్‌కి కేవలం పది రోజుల్లోనే కాళేశ్వరం నీరు చేరుకుంటుంది. నిజాంసాగర్ నిండిన తర్వాత ఈ కాళేశ్వరం నీరు శ్రీరాంసాగర్‌కి చేరుకుంటుంది. ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వివిధ మార్గాల ద్వారా సింగూర్, నిజాంసాగర్, శ్రీరాంసాగర్ డ్యామ్‌లకి జలకళతో పునరుజ్జీవాన్ని ఇచ్చి ఆయకట్టు స్థిరీకరణతోపాటు ప్రతి యేటా ప్రస్తుతం ఉత్పత్తి చేసుకుంటున్న 100 మిలియన్ యూనిట్ల (10కోట్ల)నుండి పూర్తి స్థాయిలో 210 మిలియన్ యూనిట్లు (21 కోట్ల) జలవిద్యుత్ ఉత్పత్తి చేసుకొనే మహా అవకాశం కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, రీ ఇంజినీరింగ్ వల్లనే సాధ్యపడింది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిఎం అభ్యర్థిపై కాంగ్రెస్‌లో అంతర్గత పోరు!

**బెంగళూరు, ఏప్రిల్ 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో రాజకీయాలు జోరందుకుంటున్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న అంశంపై ఇప్పటినుంచే కసరత్తులు వెుదలయ్యాయి.



అధికార బిజెపిలో ఈ పోటీ కొంత చాపకింద నీరులా కొనసాగుతున్నా ప్రతిపక్ష కాంగ్రెస్‌లో మాత్రం వేడందుకుంది. ముఖ్యమంత్రి రేసులో తానునాన్ననని మాజీ సిఎం సిద్ధరామయ్య ప్రకటించిన తర్వాత మరిన్నిపేర్లు ఇపుడు తెరపైకి వస్తున్నాయి. ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులోకి తీసుకువస్తున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఇందుకు సంబంధించిన చేపట్టిన కార్యాచరణ ఇపుడు పార్టీలో తీవ్రచర్చకు తెరలేపింది. కెపిసిసి చీఫ్ డికె సిద్ధరామయ్యను కట్టడిచేసేందుకే ఖర్గేను తెరపైకి తెస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. అంతేకాకుండా మొదటిసారి దళిత సిఎంను కర్ణాటకకు నియమించాలన్న లక్ష్యం కూడా ఆయనలో కనిపిస్తుంది. అంతేకాకుండా ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిత్వం రేసులో వలసవాది, స్థిరనివాసి వాదాన్ని కూడా తెరపైకి తెచ్చారు. మల్లిఖార్జున్‌ఖర్గే ముఖ్యమంత్రి అయితే ఆయనతో కలిసి పనిచేసేందుకు ఎంతో ఇష్టపడతామని డీకే ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. దళితనేత వృద్ధనేత అయిన ఆయనకు గతంనుంచి అన్యాయం జరుగుతోందని అయితే పార్టీనిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన తెలిపారు. ఎఐసిసి అధ్యక్షుడు, సీనియర్ నాయకుడుగా ఖర్గే ఉన్నారు. ఆయన సిఎంపోస్టును ఎప్పుడూ అడగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నదే ఆయన ఆకాంక్షగా పనిచేసారు. శృంగేరిలో మీడియాతోమాట్లాడిన డికెశివకుమార్ పార్టీనిర్ణయాన్ని శిరసావహిస్తామని, ఖర్గే పార్టీ హైకమాండ్‌అని తాను పార్టీనిర్ణయానికే వదిలివేస్తున్నట్లు తెలిపారు. డికెశివకుమార్; సిద్ధరామయ్య ఇద్దరూ కూడా ఇపుడు సీఎం రేసులో పోటీపడుతున్నారు. తరచూ ఒకరిపై ఒకరు ఆధిపత్యంకోసం పోటీపడుతున్నారు. ఖర్గేను సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే మీరు పనిచేస్తారా అన్న మీడియా ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ ఆయన మానాయకుడు, ఎఐసిసి అద్యక్షుడు, ఆయనకిందపనిచేసేందుకు తానెప్పుడూ ఇష్టపడతానని అన్నారు. ఆయన రాష్ట్రానికి, కేంద్రపార్టీకి ఒక ఆస్థి వంటివారన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, ఆయన నాకు 20 ఏళ్ల సీనియర్ అని చెపుతూ ఆయన ఆకాంక్షలకు కట్టుబడి ఉంటానన్నారు. ఖర్గేపరంగాచూస్తేముఖ్యమంత్రిరేసులో మూడు సార్లు భంగపడ్డారు. 1999లో ఎస్ఎం కృష్ణ, 2004లో ఎన్‌ధరమ్‌సింగ్, 2013లో సిద్ధరామయ్యల కారణంగా ఆయనకు సిఎంపదవి దక్కలేదు. అయితే రాష్ట్రారాజకీయాల్లోకి ఖర్గే రావడం అనేది ఉండకపోవచ్చని కొందరు చెపుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలపైనే ఖర్గే ఫోకస్ ఉన్నదని అందువల్ల రాష్ట్రరాజకీయాల్లోకి మళ్లీ రాకపోవచ్చనిచెపుతున్నారు. దళితనేత అయిన 80ఏళ్ల ఖర్గే ఒకప్పుడు దళిత సిఎం కావాలన్న నినాదాన్ని కూడా తెచ్చారు. గతంలో జి పరమేశ్వర, కెహెచ్‌మునియప్పలు కూడా సిఎం రేసులోకి వచ్చి భంగపడ్డారు. కర్ణాటకలో ఇప్పటివరకూ దళితులు ఎవ్వరూ సిఎం కాలేదు. కాంగ్రెస్‌లోని ఒక వర్గంనుంచి ఇప్పటికీ ఆ డిమాండ్ ఉంది. ఈపదవికి రేసులో తానుకూడా ఉన్నానని పరమేశ్వర ఇటీవలే చెప్పారు. పరమేశ్వర కాంగ్రెస్‌జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగాపనిచేసారు. సుదీర్ఘకాంపాటు కెపిసిసి చీఫ్‌గా పనిచేసారు. మునియప్పకోలార్‌నుంచి ఏడుసార్లుఎంపిగా గెలిచారు. పార్టీలో సీనియర్‌నాయకుడు. 2013:18 కాలంలో సిద్ధరామయ్య సిఎంగాపనిచేసారు. 2006లో జెడిఎస్‌నుంచి బహిష్కరణకు గురయిన సిద్ధరామయ్య కాంగ్రెస్‌పార్టీలోచేరి అనంతరం సిఎం అయ్యారు.

# అరుణాచల్ ప్రదేశ్‌కు అమిత్‌షా

## చైనా అభ్యంతరం!



**చైనా, ఏప్రిల్ 10:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సోమవారం ఈశాన్య భారతంలోని కీలక రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించనుండడంపై చైనా అసహనం వ్యక్తం చేసింది. అక్కడ అధికారిక కార్యక్రమాలు చేపట్టడం చైనా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. సోమవారం అమిత్‌షా ఆ రాష్ట్రంలో చైనా సరిహద్దున ఉన్న కిబితూ గ్రామంలో వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రాం (వివిపి)ను ప్రారంభించనున్నారు. ఆయన ఇప్పటికే అస్సోంలోని దిబ్రూగడ్‌కు చేరుకొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది. దీనిలో భాగంగా ఆయన ఐటిబిపి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. భారత్-చైనా మధ్య అరుణాచల్‌ప్రదేశ్‌పై మాటల యుద్ధం జరుగుతున్న సమయంలో షా ఆ రాష్ట్రంలో పర్యటించనుండడం విశేషం. ఏప్రిల్ 2వ తేదీన చైనా అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని 11 ప్రదేశాలకు మాండరీన్ పేర్లను పెట్టింది. ఈ విషయాన్ని చైనా పౌరవ్యవహారాల శాఖ ప్రకటించింది. ఈ మేరకు అరుణాచల్‌కు దక్షిణ టిబెట్‌గా చూపిస్తున్న మ్యాప్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో షా పర్యటనపై ఓ సంస్థ చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్‌ను ప్రశ్నించింది. దీనికి ఆయన స్పందిస్తూ జాంగ్‌నన్ చైనా భూభాగం. అక్కడ భారత అధికారులు పర్యటించడం మా భౌగోళిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమే. ఈ చర్య శాంతికి ఏ మాత్రం తోడ్పడదు అని పేర్కొన్నారు. అమిత్‌షా తన పర్యటనలో భాగంగా తొమ్మిది మైక్రో హైడల్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. దీంతోపాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌లలోని 19 జిల్లాలో 46 బ్లాక్స్‌లో 2,967 గ్రామాల్లో వివిపి పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# అమెరికాలో ముగ్గురి కాల్చివేత - పోలీసుల కాల్పుల్లో నిందితుడి హతం

**వాషింగ్టన్,ఏప్రిల్ 10:** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో ఘోరం జరిగింది. ఓ ఇంట్లో చిన్నారిసహా ముగ్గురిని ఓ దుండగుడు కాల్చి చంపాడు. వారిని కాపాడటానికి వచ్చిన పోలీసులపైనా కాల్పులు జరిపాడు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో ఆ దుండగుడు హతమయ్యాడు. ఓర్లాండో నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి 2..25 గంటల సమయంలో ఓ ఇంట్లో గొడవ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో నుంచి కాల్పుల శబ్దం వచ్చింది. ఆ తర్వాత బయటకు వచ్చిన నిందితుడు పోలీసులపైనా కాల్పులు ప్రారంభించాడు. దాంతో, పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. మృతుల వివరాలను పోలీసులు వెల్లడించలేదు. మరోవైపు డెలావర్ రాష్ట్రంలోని క్రిష్టియానా మాల్‌లో ఓ వ్యక్తి జరిపిన కాల్పుల్లో ముగ్గురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు.



## కారునంబరుకు రూ.132 కోట్లధర

# అబూదాబి వేలంలో రికార్డు ధర పలికిన నంబర్‌ప్లేట్

**దుబాయి, ఏప్రిల్ 10:** ఎమిరేట్స్‌లో విఐపి కారునెంబర్లకోసం జరిగిన వేలంలో పి:7 అనే నంబరుకు రికార్డుస్థాయిలో ధరపలికింది. ఇందుకోసం ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్ఎల్‌సి నిర్వహించిన వేలంలో పి7 నెంబరుకు అక్షరాలా 123 కోట్లు ధరపలికింది. ఎమిరేట్స్ కరెన్సీలో అయితే 55 మిలియన్ దిర్హమ్‌స, డార్లలో అయితే 15 మిలియన్ డాలర్లు అని ఆక్షన్‌వేసిన సంస్థ ప్రకటించింది. కారు లైసెన్సు ప్లేట్ నంబరుకు ఇంత భారీ ధర పలకడం ఇదే మొదటిసారి. ఎమిరేట్స్ ఆక్షన్ ఎల్ఎల్‌సి ఈ నంబరును మొట్టమొదటిసారే ఇంతధరకు విక్రయించింది. ఏడు నంబరుకు సౌదీలో ఎంతోప్రాధాన్యతనిస్తారు. ఈ వేలంద్వారా వచ్చిన మొత్తం దుబాయి రాజు షేక్‌మహ్మద్ బిన్ రషీద్ గ్లోబల్ ఫుడ్ ఇనీషియేటివ్‌కు చేరవేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థద్వారానే వన్‌బిలియన్ మీల్స్ విరాళం కార్యాచరణను కొనసాగిస్తున్నారు. సంపన్నులు వినియోగించే కార్లకు ఉపయోగించే హోదా కలిగిన నంబర్లకు వేలం వేయడం తరచూ జరుగు తుంటుంది. వారి హోదా, సంపదలను తెలియజేసేందుకు వీలుగా ఈనంబర్లను కూడా జోడించుకుంటారు. 2008లో కూడా సౌదీ వ్యాపారి సయీద్ అబ్దుల్ గఫార్ ఖౌరీ ఒక నంబర్‌వన్ అని ఉన్న కారుప్లేట్‌కోసం 52.2 మిలియన్ల దిర్హమ్‌లు చెల్లించాడు. మధ్యప్రాచ్యంలో నిర్వహించే వేలం పాటల్లో వానిటీ ప్లేట్లకు భారీ ధర పలుకుతుంది. సింగిల్ అక్షరం ఆర్‌ప్లేట్‌కు హాంకాంగ్‌లో ఈ ఏడాది తొలినాళ్లలోనే 25.5 మిలియన్ల హాంకాంగ్ డాలర్లు ధరపలికింది. అంటే అమెరికా డాలర్లలో 3.2 మిలియన్ డాలర్లకు సమానం. దుబాయిలో పన్నురహిత జీవనశైలి అమలులో ఉండటంతో తరచూ మెగా బిలియనీర్లు ఈతరహా వేలంపాటల్లోతమకు నచ్చినవి దక్కించుకుంటుంటారు. 2016లో బిజినెస్‌మాన్ బల్వీందర్ సింగ్ సాహ్నీ డి5కు 33 మిలియన్ దిర్హమ్‌లు చెల్లించాడు.

## పాకిస్థాన్‌లో మరో సంక్షోభం

# నిరంతరం గ్యాస్ సరఫరా చేయలేమన్న పెట్రోలియం మంత్రి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 10:** పాకిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, కరెంట్ కోతలు లాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు తాజాగా పాకిస్థాన్ పెట్రోలియం శాఖ సహాయమంత్రి ముసాదిక్ మాలిక్ మరో షాకింగ్ విషయాన్ని ప్రకటించారు. దేశంలో 24 గంటలు గ్యాస్ సరఫరా అందించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. గ్యాస్ నిల్వలు చాలా వరకు తగ్గిపోయాయని, సెహ్రీ, ఇఫ్తార్ సమయంలో గ్యాస్ లోడ్ షెడ్డింగ్ కూడా ముగుస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న గ్యాస్ సరఫరా సమస్యను పరిష్కరించేందుకు తాను కరాచీకి వస్తానని తెలిపారు. గ్యాస్ బిల్లును కూడా పేద, ధనిక కుటుంబాలు వేరుగా ఉంటాయన్నారు. ధనికులు గ్యాస్ బిల్లులు ఎక్కువగా కట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అయితే ఇటీవల గ్యాస్ సరఫరా అంశంపై పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రక్రియను పరిశీలించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని తెలిపారు. అలాగే గ్యాస్ సరఫరాకు అంతరాయం కలకగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ గత వారం గ్యాస్ తగ్గిపోవడం వల్ల పవర్ ప్లాంట్లకు, పరిశ్రమలకు గ్యాస్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు సుయి సౌతర్న్ గ్యాస్ కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్యాస్ సరఫరా కొరతపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (కెసిసిఐ) స్పందించింది. దీనిపై వెంటనే ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరింది. గ్యాస్ లేకుండా పరిశ్రమలు నడపలేమని బలవంతంగా వాటి ఉత్పత్తిని ఆపాల్సి వస్తుందని తెలిపింది. ప్రస్తుతం దేశంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ కరాచీ వ్యాపారాల వల్ల 54శాతం ఎగుమతి చేస్తున్నామని 68శాతం ఆదాయాన్ని అందిస్తున్నామని కెసిసిఐ అధ్యక్షుడు మహమ్మద్ తారిఖ్ యూసుఫ్ తెలిపారు.

## జంషెడ్‌పూర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణ

## 50మందికిపైగా అరెస్ట్, 144 సెక్షన్ విధింపు

**జంషెడ్‌పూర్,ఏప్రిల్ 10:** జార్ఖండ్‌లోని జంషెడ్ పూర్‌లో ఇరు వర్గాల మధ్య చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి 50 మందికిపైగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో రాష్ట్ర బిజెపి నేత అభయ్ సింగ్ కూడా ఉన్నారని ఎస్ఎస్‌పి ప్రభాత్‌కుమార్ తెలిపారు. ఆదివారం జంషెడ్‌పూర్‌లోని శాస్త్రి నగర్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆరుగురు గాయపడ్డారు. అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. నగరంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. జంషెడ్ పూర్‌లో శనివారం రాత్రి హిందూ మతానికి చెందిన జెండాకు మాంసం ముక్క కట్టి ఉండటం కనిపించింది. దాంతో, ఆ మతానికి చెందినవారు తమకు అవమానం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై శాస్త్రినగర్‌లో ఆదివారం సాయంత్రం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆందోళనకారులు పరస్పరం రాళ్లు, ఇటుకలు రువ్వుకున్నారు. రెండు దుకాణాలతో పాటు ఓ ఆటోరిక్షాకు నిప్పంటించారు. దాంతో, పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను అదుపు చేశారు.

# అమృత్‌పాల్ సన్నిహితుడు పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్

## పక్కా సమాచారంతో వలవేసి పట్టుకున్న పోలీసులు

**చండీగఢ్, ఏప్రిల్ 10:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌సింగ్ అత్యంత సన్నిహితుడిగా భావిస్తున్న పపల్‌ప్రీత్‌సింగ్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. హోషియార్‌పూర్‌లో కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌పాల్‌ను అరెస్ట్ చేయడానికి పంజాబ్ పోలీసులు మార్చి 18న చేపట్టిన ఆపరేషన్ విఫలమైన విషయం తెలిసిందే. ఆరోజు పోలీసుల కళ్లుకప్పి అమృత్‌పాల్ పారిపోయాడు. ఆ సమయంలో అతడి వెంట పపల్‌ప్రీత్ కూడా ఉన్నాడన్నది గమనార్హం. పరారీ తర్వాత పలు సిసిటివి ఫుటేజ్‌ల్లో వీరిద్దరూ కలిసి కనిపించారు. ఇటీవల వీరి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో పపల్‌ప్రీత్ హోషియార్‌పూర్‌లో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వలవేసి పట్టుకున్నారు.



అమృత్‌పాల్‌కు కుడిభుజంగా పపల్‌ప్రీత్‌కు పేరుంది. అమృత్‌పాల్‌ను పోలీసులకు చిక్కకుండా తప్పించడంలో పపల్‌ప్రీత్‌ది కీలక పాత్రగా గుర్తించారు. పపల్‌కు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సన్నిహిత సంబంధాలున్నాయని తెలుస్తోంది. పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాన్ని విస్తరించాలని ఐఎస్ఐ నుంచి ఎప్పటికపుడు అతడికి ఆదేశాలు అందుతున్నట్లు నిఘావర్గాలు గుర్తించాయి. ఇటీవల అమృత్‌పాల్‌కు సంబంధించిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. తాను దేశం విడిచి పారిపోలేదని, త్వరలోనే ప్రపంచం ముందుకు మళ్లీ వస్తానని ఆ వీడియోలో అమృత్‌పాల్ పేర్కొన్నాడు. వైశాఖీ పర్వదినం సందర్భంగా పంజాబ్‌లో అల్లర్లు సృష్టించేందుకు అమృత్‌పాల్ వస్తాడనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దాంతో, ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులకు సెలవులు కూడా రద్దు చేశారు.

# ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం ఓ యువ అధికారి మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత నౌకాదళానికి చెందిన గైడెడ్ మిస్సైల్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ బ్రహ్మపుత్రలో ప్రమాదం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ప్రమాదంలో 23 యేళ్ల యువ అధికారి మోహిత్ ప్రాణాలు కోల్పోయారు. ఈ నౌక తీరరక్షణ విధుల్లో ఉండగా, ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. దీనిపై నౌకాదళ సీనియర్ అధికారి మాట్లాడుతూ 'ఏప్రిల్ 8న ఐఎన్ఎస్ బ్రహ్మపుత్ర సముద్రంలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మోహిత్ అనే హాల్ ఆర్టిఫిసియర్ 4 అధికారి తీవ్రంగా



గాయపడి ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి కారణాలపై నౌకాదళం దర్యాప్తు చేపట్టింద్ని అని పేర్కొన్నారు. నౌకాదళంలో హాల్ ఆర్టిఫిసియర్ 4కు పెట్టీ ర్యాంక్ హోదా ఉంటుంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మోహిత్‌కు నౌకాదళం నివాళి అర్పించింది.' నౌకాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, ఇండియన్ నేవీ సిబ్బంది మోహిత్‌కు నివాళి అర్పించారు. ఆ ధీశాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అని నేవీ ట్వీట్ చేసింది. భారత నౌకాదళంలోని ఐఎన్ఎస్ రణ్‌వీర్ 2022 జనవరిలో ముంబయి తీరంలో ఉండగా పేలుడు జరిగి ముగ్గురు సిబ్బందితోపాటు 12మంది చనిపోయారు. 2021 అక్టోబర్‌లో ఐఎన్ఎస్ రణ్‌విజయ్ విశాఖపట్టణంలో ఉండగా జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు మృతిచెందారు.



## 40యేళ్లు పదవులు అనుభవించి నెహ్రూగాంధీ కుటుంబంపై విమర్శలా?

### గులామ్‌నబీ ఆజాద్‌పై జమ్ముకాశ్మీర్‌నేతల ఆగ్రహం

**శ్రీనగర్, ఏప్రిల్ 10:** కాంగ్రెస్‌పార్టీపైనా, రాహుల్‌గాంధీపైని కేంద్ర మాజీ మంత్రి మాజీ కాంగ్రెస్‌నేత గులామ్‌నబీ ఆజాద్‌చేసిన వ్యాఖ్యలపై శ్రీనగర్ కాంగ్రెస్‌నేతలు మండిపడుతున్నారు. నాలుగుదశాబ్దాలపాటు నెహ్రూగాంధీ కుటుంబం బిక్షతో పలు పదవులు, హోదాను అనుభవించిన నాయకుడు ఇపుడు నాలుక తిప్పుకుని మాట్లాడుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆజాద్ పార్టీపైనా, నెహ్రూగాంధీ కుటుంబంపైనా చేసిన విమర్శలు విద్రోహం కిందకే వస్తాయని ఆయన నెహ్రూగాంధీ కుటుంబ విదేయుడు అనడానికి ఎలాంటి అవకాశం లేదని పేర్కొన్నారు.

# బిల్లుల ఆమోదంపై కేంద్రం, రాష్ట్రపతికి తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

- సిఎన్‌రవి వైఖరిపై ఫిర్యాదుల పరంపర
- తీర్మానం వెనువెంటనే ఆన్‌లైన్‌గేమింగ్ నిషేధ బిల్లుకు గవర్నర్ ఆమోదం

**చెన్నై, ఏప్రిల్ 10:** ఆన్‌లైన్ గేమ్‌లక్రమబద్ధీకరణ, ఆన్‌లైన్‌గేమింగ్ వ్యవస్థలపై నిషేధం విధించే బిల్లుకు ఎట్టకేలకు తమిళనాడు గవర్నర్ సిఎన్‌రవి ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానం వెనువెంటనే గవర్నర్ ఈ బిల్లులకు ఆమోదం తెలిపారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు నిర్దిష్ట కాలవ్యవధిలో గవర్నర్లు ఆమోదం తెలిపేవిదంగా చర్యలు తీసుకోవాలనికోరుతూ తమిళనాడు అసెంబ్లీ సోమవారం తీర్మానం ఆమోదించింది. అంతేకాకుండా త తీర్మానాన్ని కేంద్రం, రాష్ట్రపతికి కూడా పంపించాలనినిర్ణయించింది. గవర్నర్ గతనెలలోనే ఈ బిల్లును తిప్పిపంపించారు. 131రోజులపాటు ఈ బిల్లు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉందని తమిళనాడు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అసెంబ్లీలో రెండోసారి ఆమోదించి పంపించినా తిప్పిపంపించారని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. అంతేకాకుండా సివిల్‌సర్వీస్ అభ్యర్థులతో మాట్లాడుతూ ఈ బిల్లులను ఒక స్వచ్ఛమైన విధానంలోనే తిరస్కరించామని, ఈ బిల్లులు డెడ్‌బిల్లులని ఆయన వ్యాఖ్యలు చేయడంపై తమిళనాడు డిఎంకెప్రభుత్వం మండిపడింది. ఆన్‌లైన్ గేమింగ్‌లో సుమారు 41 మంది చనిపోయారు. వీరంతా భారీ మొత్తాలు పోగొట్టుకోవడం వల్లనే ఆత్మహత్యలు పాలయ్యారని అందువల్లన ఈ బిల్లును తక్షణమే నిషేధించాలని కోరుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. ఎఐఎడిఎంకప్రభుత్వం కూడా ఇదేతరహా బిల్లును ఆమోదించింది. ఆన్‌లైన్‌గేమ్‌లను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. కోర్టు ఉత్తర్వులు ఈ బిల్లును రద్దుచేసాయి. ఆ తర్వాత వచ్చిన డిఎంకెప్రభుత్వం ఈ బిల్లునురూపొందించి ప్రత్యేకించి జస్టిస్ కె చంద్రు అద్యక్షతన ఉన్న కమిటీ నివేదిక ఆధారంగా కొత్తబిల్లునురూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత గవర్నర్‌వద్దనే ఈ బిల్లులు ఆగిపోయాయి. రాష్ట్రగవర్నర్ నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచుతూ తమిళనాడుప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు.



అంతేకాకుండా అసెంబ్లీ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలుచేస్తున్నారని, శాసనవ్యవస్థ గొప్పతనాన్ని ఆయన తక్కువచేస్తున్నారని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థలో శాసనవ్యవస్థకు ఉన్న గొప్పదనం ఆయనకు తెలియందికాదని స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుతోపాటే గవర్నర్ వద్ద 20కిపైగా ఇతర బిల్లులు కూడా పెండింగ్‌లోఉన్నాయి. వీటిలోనే యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఆయన్ను తొలగించే బిల్లుకూడా ఉంది. గతంలో ఈ వ్యవహారశైలిని ప్రశ్నించిన మీడియాకు గవర్నర్ సమాధానం చెపుతూ రాజ్యాంగం కల్పించిన అధికారాలప్రకారమే కొనసాగుతున్నట్లు వివరణ ఇచ్చారు. బిజెపి అధికారంలో లేని రాష్ట్రాల్లోకూడా ఇదే విధంగా గవర్నర్ వర్సెస్‌ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లు నడుస్తున్నాయి. వీటిలో ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీలు కూడా ఇదేవిదమైన సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు గవర్నర్లపై ఒత్తిడితెస్తున్నారని, కేంద్రం గవర్నర్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటున్నదని మండిపడుతున్నారు. నాగాలాండ్ గవర్నర్‌గా ఉన్న కాలంలో కూడా సిఎన్‌రవి విమర్శలు ఎదుర్కొన్నారు.

# ప్రపంచదేశాల్లో 65.78కోట్లకుపెరిగిన కేసులు 68.37 లక్షలకుచేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 10:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మరింతగాపెరుగుతోంది. చిన్నచిన్న దేశాల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికికరోనా సోకి వారిలో 68.37 లక్షలమంది చనిపోయారు. మరో 39,687 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6973 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా దేశాల్లో మొత్తం 6.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,170 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకు పైగాబాధితులు వెలుగులోకి రాగా వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,50,279 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది.

# బాలుడితో అనుచిత ప్రవర్తన - దలైలామా క్షమాపణలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** బౌద్ధమత గురువు దలైలామా ఓ బాలుడి పెదాలపై ముద్దు పెట్టడం, తన నాలుకను నోటితో తాకాలని కోరడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆయన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవడంతో దలైలామా స్పందించారు. ఆ బాలుడికి, అతడి కుటుంబానికి క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో అధికారిక ప్రకటన విడుదల చేశారు. మిమ్మల్ని హగ్ చేసుకోవాలని ఉంది అని ఓ బాలుడు దలైలామాను కోరారు. ఆ సమయంలో వారి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన విడియో క్లిప్ ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. అందులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా తనను కలిసే వ్యక్తులు, ముఖ్యంగా చిన్నారులతో దలైలామా సరదాగా ఉంటారు. కొన్ని సార్లు వారిని ఆటపట్టిస్తుంటారు. బహిరంగ సభల్లో అయినా, కెమెరాల ముందైనా ఆయన అలాగే ఉంటారు. అయితే జరిగిన దాడికి ఆయన విచారం వ్యక్తం చేస్తున్నారు అని దలైలామా బృందం ఆ ప్రకటనలో వెల్లడించింది. తన వద్ద ఆశీర్వాదం తీసుకునేందుకు వచ్చిన ఓ భారతీయ బాలుడిని దగ్గరకు తీసుకొని అతడి



పెదవులపై దలైలామా ముద్దు పెట్టిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ విడియోలో బౌద్ధ గురువు తన నాలుకను బయటపెట్టి,' నీ నోటితో నా నాలుకను తాకుతావా' అని అడగడం వినిపించింది. దీంతో ఆయన తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి ప్రవర్తనను సహించకూడదని పలువురు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు.

# పెళ్లివేడుకల్లో వధువు సెలబ్రిటీ ఫైరింగ్ - గాలిలోకి నాలుగురౌండ్ల కాల్పులు

## పోలీస్ కేసు నమోదు: విస్తృత దర్యాప్తు

**లక్నో,ఏప్రిల్ 10:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో జరిగిన ఒక వివాహంలో వధువు రివాల్వర్ చేతబూని గాలిలోకి నాలుగు రౌండ్లు కాల్పులుజరపడంపై యుపి పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. పెళ్లిలో వధువు వేదికపైనే రివాల్వర్‌ను తీసుకుని ఐదు సెకన్లపాటు గాలిల్లో నాలుగురౌండ్లు గాలిలోకి కాల్పులుజరిపింది. దీనిపై పోలీసులు దర్యాప్తుప్రారంబించడంతో ఇపుడు ఆ మహిళ పరారీలో ఉన్నట్లు తేలింది. ఇపుడు ఈ విడియోనెట్టింట వైరల్ కావడంతో ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించింది. ఈ విడియోలో ఒక వ్యక్తి వధువుకు లోడ్‌చేసిన రివాల్వర్ అందిస్తున్నాడు. వరుడు పక్కనే కూర్చుని ఈ వధువు వేడుకలకు చిహ్నంగా గాలిలోకి కాల్పులు జరిపింది. ఈమెకాల్పులపై వరుడు కూడా కొంతమేర భయకంపితుడయి కలవరపాటుకు గురయినట్లు కనిపించింది. ఆ తర్వాత రివాల్వర్‌ను ఆ వ్యక్తికి ఇచ్చేసింది. మరో వ్యక్తి వెనుకనిలుచుని నవ్వుతుండటం కనిపించింది. హత్రాస్ జంక్షన్ ప్రాంతంలోని సలేమ్‌పూర్‌గ్రామంలోని ఒక గెస్టు హౌస్‌లో ఈ వేడుకలు నిర్వహించారు. జైమాల్ వేడుక తర్వాతనే ఈ సంఘటన



జరిగింది. అక్కడ వధూవరులు ఇద్దరూ దండలు మార్చుకుని కూర్చున్నతర్వాత వారిని బంధువులు ఆశీర్వదించడం ప్రారంభించి ఫోటోలకు ఫోజులిచ్చారు. నల్లటి షర్టులో ఉన్న ఒక వ్యక్తి వధువు కుటుంబీకులనుంచి ముందుకువచ్చి వేదికపైకి రాగానే వధువు పక్కనే నిలుచున్నాడు. తనవద్దనున్న రివాల్వర్‌ను తీసి వధువుకు ఇచ్చాడు. వెనువెంటనే వధువు కాల్పులు జరిపింది. హత్రాస్ అదనపు ఎస్‌పి అశోక్ కుమార్‌సింగ్‌మాట్లాడుతూ ఇందుకు సంబంధించి విడియో ఆధారంగా కేసు నమోదు చేసామని, వధువు కుటుంబీకులను ఇంటారాగేట్‌చేస్తామన్నారు. అలాగే తుపాకి ఇచ్చిన వ్యక్తికోసం కూడా గాలిస్తున్నట్లు తెలిపారు. సెలబ్రిటీల వేడుకల్లో జరిగే ఈ కాల్పులకు తరచూ గాయపడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. చట్టప్రకారం వీటిపై నిషేధం ఉంది. సెలబ్రేటరీ ఫైరంగ్ చట్టవిరుద్ధమని లైసెన్సు ఉన్నా ఇలా చేసేందుకు వీలులేదన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

## - రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తే ప్రత్యక్ష పోరాటమే - కార్పొరేట్ కంపెనీలకు మేలు - ఇది వైఎస్సార్సీ ప్రభుత్వ పనితీరు - గొట్టిపాటి విమర్శ

**అద్దంకి, ప్రభాతవార్త:** విద్యుత్ ట్రూఅప్ చార్జీల పేరుతో పెంచిన భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వైసిపి ప్రభుత్వాన్ని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేసారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలోని శంఖవరప్పాడు గ్రామంలో పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారీతిన ప్రజలపై విద్యుత్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై ఆయన పత్రికల వారితో మాట్లాడారు. రైతుల మోటార్లుకు మీటర్లును పెడితే రైతుల తరుపున పత్యక్షంగా పోరాటినికి దిగేందుకు కూడ తెలుగుదేశం పార్టీ వెనుకాడదని రైతులకు మద్దతుగా పోరాటం చేస్తుందని, ఎమ్మెల్యే రవికుమార్ పెర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన నాగేళ్ళ కాలంలో ఏడుసార్లు విద్యుత్‌చార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. జగన్‌రెడ్డిని ప్రజలు ఎందుకు నమ్మాలి, అంటూ ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచినందుకా అని గొట్టిపాటి ఏద్దేవా చేసారు. 57వేల కోట్ల విద్యుత్ చార్జీల భారంగా ప్రజలపై మోపినందుకా, ప్రజలు జగన్‌మోహనరెడ్డిని నమ్మేది అంటూ ప్రశ్నంచారు. 2023 ఏఫ్రిల్ నుండి రాష్ట్రంలో ప్రతినెల విద్యుత్ యూనిట్‌కు 40పైసలు చొప్పున అదనంగా ట్రూఅప్ సర్దుబాటు చార్జీలను వసూలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 1400 కోట్ల రూపాయాలను విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు.



2014 నుండి 2019 వరకు వినియోగించిన విద్యుత్‌పై 36నెలలపాటు యూనిట్‌కు 25పైసలు వసూలు చేయడం దారుణమన్నారు. 2020, 2021లో వినియోగించుకున్నా విద్యుత్‌కు యూనిట్‌కి 65పైసలు చొప్పున 2900కోట్లు ప్రజల నుండి వసూలు చేసిందన్నారు. ప్రస్తుతం 2023 ఎఫ్రిల్ నుండి ఆదనపు వసూలను సామాన్య జేబులను గుల్లచేస్తూ వసూలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. తిరిగి స్మార్ట్ మీటర్లు పెట్టి ఆ వ్యయాన్ని నెలవారిగా ప్రజలపై వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని బడా కార్పోరేట్ కంపెనీల నుండి విద్యుత్ అధిక రేట్లకు వసూలు కొనుగోలు చేస్తూ ఆ భారాన్ని ప్రజలపై మోపుతుందన్నారు. ఆదానీ, తదితర కార్పోరేట్ కంపెనీలకు మేలు చేసే రీతిలో బోగ్గును అధిక రేట్లకు కొనుగోలు చేసి, సర్దుబాటు చార్జీల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజలను దండుకుంటుందన్నారు. విద్యుత్ చార్జీలను పెంచబోమని, తగ్గిస్తామని మాటలు చెప్పి అధికారంలోకివచ్చిన వైకాపా నాలుగేళ్ల కాలంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను వెన్నుపోటు పొడించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సర్దుబాటు పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేసారు. రైతున్నల మోటార్లుకు మీటర్లు పెడుతూ రైతుల మెడలకు ఉరితాడు బిగిస్తున్నాడని ఆయన విమర్శించారు. మీటర్లు బిగించడంవలన రైతులకు మేలు జరుగుతుందని జగన్ రెడ్డి చెప్పడం హాస్యస్పందగా వుందన్నారు. అన్న ఎన్‌టిఆర్ హాయాంలో హార్స పవర్‌కి 50రూపాయాల శ్లాబ్ విధానాన్ని తీసుకురావడం వలన మెట్ల రైతులు ఆర్ధికంగా ఎంతో లాభపడ్డారని అన్నారు. స్వర్గీయ రాజశేఖరరెడ్డి ఉచితంగా కరెంటు ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే కుమారుడు జగన్‌రెడ్డి మాత్రం మోటార్లుకు మీటర్లు పెట్టి రైతులకు కరెంటు షాక్ ఇవ్వడం బాధకరం అన్నారు. వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లు కొనుగోలు వ్యయం 2వేల కోట్లు ప్రజలపై భారంగా మారనున్నదని అన్నారు. ఒక వైపు 4వేలకోట్లు ఎగ్గొట్టడం రైతులకు ఒక ద్రోహమైతే మరోవైపు 2340కోట్లతో బోర్లు వేయిస్తాం అనడం వైసిపి ప్రభుత్వం రైతులకు మరొ ద్రోహం చేసిందని గొట్టిపాటి రవికుమార్ పెర్కొన్నారు. విద్యుత్ భారాలను తిప్పిగోట్టేందుకు ప్రజలు సిద్దంగా వుండాలని, ప్రతిఘటించాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** 12వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలోని మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల ప్రాంగణంలో ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్, ఎస్ఎస్‌జీ ఆఫీసర్స్ అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్(ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్‌ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాట్లును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ భారీ కేడ్లు ఏర్పాట్లు , ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు ముఖ్యమంత్రి ప్రసంగించే సభ వేదిక, డయాస్ నిర్మాణం, ప్రజలు లోపలికి వచ్చి పోయే మార్గాలను, వీవీఐపీ/వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఎస్వీకేపీ గ్రౌండ్‌లోని సభా ప్రాంగణాన్ని వేదికను చక్కగా ముస్తాబు చేయాలని సిద్ధం చేయాలని, అన్ని సదుపాయాలు చక్కగా ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అదికారులు, సిబ్బంది ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మీటింగ్ ప్లేస్ గ్రౌండ్ చుట్ట గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకులు వాహనాలకు, ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తుకు సుమారు 1700మందిని వినియోగిస్తున్నా మన్నారు. వారి వెంట జిల్లా జాయింట కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్, ట్రైన్ ఐపీఎస్ అధికారి అంకిత సురాన, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, అడిషనల్ ఎస్పీ కే.నాగేశ్వరరావు, ఎస్ఎస్‌జీ డీఎస్పీలు జి.విశ్వనాథ్, కే.శ్రీనివాస్, డీఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, మార్కాపురం డీఎస్పీ కిషోర్‌కుమార్, దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, దిశ డీఎస్పీ పల్లపు రాజు, ఓటీసీ డీఎస్పీ రామకృష్ణ, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మార్కాపురం సీఐ భీమా నాయక్, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, సర్కిల్ ఎస్ఐలు, తదితరులు ఉన్నారు.

# నల్లవాగు సమీపంలో యువకుని మృతదేహం

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు - దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు

**అద్దంకి, ప్రభాతవార్త:** అద్దంకి - మేదరమెట్ల రోడ్డులోని నల్లవాగు సమీపంలో హైవే ప్రక్కన వున్న ఖాళీ స్థలంలో ఒక యువకుని మృత దేహాన్ని అద్దంకి పోలీసులు సోమవారం ఉదయం గుర్తించారు. మృతదేహం ప్రక్కనే ద్విచక్రవాహనం పడివుండటం, మృతుడు తలపై బలమైన గాయం, సంఘటన స్థలంలో అధిక రక్త స్రావం జరిగివుండటాన్ని అద్దంకి పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న అద్దంకి పట్టణ సి.ఐ. ఎం. రోశయ్య మృతదేహం పడివున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అందిన సమాచారం మేరకు మృతుడు బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి స్వామిగా(34) గుర్తించారు. స్వామి గత రెండు సంవత్సరాల క్రితం వినుకొండలో ఒక వ్యక్తితో కలిసి రైసు మిల్లు అద్దెకు తీసుకొని ఇరువురు వ్యాపారం సాగించినట్లు సమాచారం. అయితే వారి ఇద్దరి మధ్య ఆర్ధిక లావాదేవీలు తేడాలు జరిగినట్లు మృతుడు వ్యాపారం మానుకొని ముండ్లమూరులోని రైస్ మిల్లులో కొంతకాలం నివాసం వున్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం కొరిశపాడు మండలంలోని బోడ్డువానిపాలెం వద్ద వున్న రైస్‌మిల్లులో పనిచేస్తున్నట్లు సమాచారం. మృతుడు అద్దంకి నుండి బోడ్డువానిపాలెం ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో సోమవారం తెల్లవారుజామున నల్లవాగు సమీపంలోని స్థలంలో మృతిచెంది పడివుండటం ఆయన ప్రక్కనే ద్విచక్రవాహనం పడిపోయి వుండటాన్ని గమనిస్తే ప్రమాదం జరిగి చనిపోయాడా, లేక ఎవరైనా హత్యచేసి పడవేసారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇది ఇలా వుండగా పోలీసులు ఓరుగంటి స్వామి మృతిని అనుమానస్పద మృతిగా అనుమానిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని అద్దంకి వైద్యశాలకు తరలించారు. ఇది ఇలా వుండగా ఈ సంఘటనపై నామ్ రోడ్డుపై వున్న సిసి కెమోరాల పుటేజిని కూడ పోలీసులు పరిశీలిస్తున్నారు. మృతుడు వినుకొండ, ముండ్లమూరు, బోడ్డువానిపాలెం గ్రామాలతో సంబంధాలు కలిగివుండటంతోపాటు ఆయన స్వగ్రామం కూకట్లపల్లిలో కూడ ఈయన మృతికి సంబంధించిన సమాచారం ఎదైనా లభిస్తుందేమోనని ఆయా గ్రామాలలో అద్దంకి పోలీసు సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు. ఇటు పోలీసుల దర్యాప్తులోను, అటు పోస్టుమార్టంలోను లభించే ఆధారాలను బట్టి స్వామి మృతిపై వున్న మిస్టరీ ఏమిటి అన్నది వెల్లడికానున్నది.

# రాజంపేట కార్యక్రమాల్లో పాల్గొన్న ఇఆర్‌సి చైర్మన్ సివి.నాగార్జునరెడ్డి



ఇఆర్‌సి రాష్ట్ర చైర్మన్ నాగార్జునరెడ్డికి స్వాగతం పలుకుతున్న మేడా, ఆకేపాటి తదితరులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** :రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటరి కమిషన్ చైర్మన్ సివి నాగార్జునరెడ్డి సోమవారం రాజంపేటలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని సీతారాంపురం మాజీ సర్పంచ్ వెలగచర్ల నరసారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వానికి తమ సొంత భూమిని విరాళంగా అందించి పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వితరణ చేసిన తన తండ్రి వెలగచర్ల నరసారెడ్డి విగ్రహాన్ని ఆయన తనయుడు భారత మాజీ అడిషనల్ సొలిసిటరల్ జనరల్ విఆర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ మేరకు నరసారెడ్డి విగ్రహాన్ని ఇఆర్‌సి చైర్మన్ సివి నాగార్జునరెడ్డి ప్రజల హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు. అంతకుముందు రాజంపేటకు వచ్చిన నాగార్జునరెడ్డికి ప్రభుత్వ ప్లీడర్ వి.గురుప్రతాప్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు స్వాగతం పలికారు. విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం రాజంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. సీతారాంపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇఆర్‌సి చైర్మన్ నాగార్జునరెడ్డిని రాజంపేట మార్కెట్‌కమిటి చైర్మన్ పోలి సుబ్బారెడ్డి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

# చెరువులో మునిగి ఇద్దరు యువకులు దుర్మరణం

## - మృతులు కర్ణాటక రాష్ట్రం హొస్కోట వాసులు !!

**కుప్పంరూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** తమ తాత ఇంటికి వచ్చిన ఇద్దరు యువకులు సరదాగా ఈత కొడతామని చెరువుకు వెళ్లి ఇద్దరూ నీటమునిగి మృత్యువాత పడిన సంఘటన సోమవారం కుప్పం మండలం నాలుకుంటలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి ఎస్సై శివకుమార్ తెలిపిన మేరకు వివరాలిలా.. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రూరల్ జిల్లా హొస్కోట సమీపంలోని ముచంద్ర గ్రామానికి చెందిన సుభానుల్లా కుమారుడు మహ్మద్ యాసీన్ (21), ఉమ్మర్ ఫారూక్ (18)లు నూలుకుంట గ్రామంలో ఉన్న తమ తాత వారి ఇంటికి వచ్చారు. అయితే సోమవారం వీరు ఈత కొడతామని భావించి గోపీనగర్ సమీపంలోని దెయ్యాల వంక చెరువు వద్దకు వెళ్లారు. అయితే చెరువులో ఈత రాక ఇద్దరూ లోతట్టు నీట మునిగారు.

ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన చెరువు వద్దకు చేరుకుని గాలించి మృతదేహాలను వెలికి తీశారు.సమాచారం అందుకున్న ఎస్సై శివకుమార్ సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా రమజాన్ మాసంలో ఇద్దరు యువకులు అకాల మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న మృతుల కుటుంబీకులు స్వగ్రామం చేరుకుని కన్నీటిపర్యంతమయ్యారు.



# రక్తదానం శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త) :** యానం నియోజకవర్గం యానం ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 132వ జయంతి మహోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కనకాల వెంకటరమణ (రాజు), సబ్బతి లోకేశ్వరరావు (సోషల్ వర్కర్ ),వడ్డీ ఏడుకొండలు ( విస్వజన కళా మండలి జిల్లా అధ్యక్షులు ) ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 9గంటలకు యానం ప్రభుత్వ ఎస్‌టిపిపి జూనియర్ కళాశాల వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విచ్చేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మెగా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ప్రజలందరూ జయప్రదం చెయ్యాలని ఎమ్మెల్యే గొల్లపల్లి కోరారు. రక్తదానం చేయడం అంటే ఒక ప్రాణంకి ఊపిరి పోసినట్లు అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.

# చిన్న సంఘటనలను కూడా భూతద్దంలో చూపిస్తున్న టిడిపి నేతలు

## జగన్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట - ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే నంబూరు శంకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొమ్ములపాటి శ్రీధర్‌లు సవాళ్లు ప్రతి సవాళ్ల నేపథ్యంలో అమరావతిలో కొంత ఉద్రిత వాతావరణం నెలకొంది. దీన్ని నివారించడానికి పోలీసులు ప్రయత్నించారు. ఈ విషయంపై టీడీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా మండిపడ్డారు. ముస్లింపై దాడి జరిగినట్లు లేనిపోని అభూత కల్పనలు చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడానికి పోలీసులు ప్రయత్నించే క్రమంలో చిన్న సంఘటనలను భూతద్ధంలో చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కడప క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా మాట్లాడుతూ టీడీపీ పాలనలో మైనార్టీలకు అన్యాయం జరిగిందన్నారు. బాబు క్యాబినెట్‌లో ముస్లిం మైనార్టీలకు చోటు లభించలేదని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ముస్లింలకు మైనార్టీలకు మేలు జరుగుతుందన్నారు. కానీ గత టీడీపీ పాలనలో మాత్రం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. మైనార్టీలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేశారన్నారు. నామినేషన్ పదవులు పనులలో మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. గత బాబు పాలనలో నిరసన తెలిపిన మైనార్టీ యువకులపై దేశద్రోహం కేసులు పెట్టారని పేర్కొన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ కేసులు ఎత్తివేశామని తెలిపారు. మైనార్టీలపై పోలీసులు దాడులు చేశారని టీడీపీ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మైనార్టీలపై లేనిపోని ప్రేమను తెదేపా నేతలు ఒలకబోస్తున్నారని తెలిపారు. నిజానికి జగన్ సర్కార్‌లో మైనార్టీలకు పూర్తిగా న్యాయం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ కడప నగర అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు షఫీ, గౌస్‌బాషా(చాక్లెట్), వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్‌కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సాయిదత్త, నాయకులు సుభాన్‌బాషా, తోటా కృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# రాహుల్‌పై అనర్హత వేటు వేయడం దారుణం

## - అదానీపై మోడీకి అంత ప్రేమెందుకో
## - పిసిసి కార్యదర్శి యార్లపల్లి గోపి నిలదీత

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌లో జరిగిన బహిరంగ సభలో దొంగలందరికీ వారి పేరు చివరన మోడీ అని ఉంటుంది ఎందుకో అని రాహుల గాంధీ అన్నారు. అదేదో దేశ ద్రోహమైనట్లు ఆయనపై పార్లమెంట్‌లో అనర్హత వేటు వేశారు.దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి యార్లపల్లి గోపి అన్నారు.సోమవారం ఈ మేరకు స్థానిక మున్సిపల్ ఆఫీస్ కూడలి వద్ద గల రాజీవ్‌గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసనర కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ పొరబాటుగా చిన్న మాటన్నందుకే ఆయనపై కఠిన చర్యలు తీసుకున్నారు.వేల కోట్లు బ్యాంకులకు ఎగనామం పెట్టి ఇతర దేశాలకు పారిపోయిన పెద్దలను మోడీ ఎందుకు ఉపేక్షించారని ప్రశ్నించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ బిజెపి,వైసిపి పార్టీలకు మిత్రుడైన అదానీకి కట్టబెడుతున్నారు.అదానీకి 22 వేల కోట్ల నల్లదనం ఎక్కడి నుండి వచ్చిందో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రవి,పూతలపట్టు ప్రభాకర్,షేక్ జావేద్,పటేల్,సమీరుల్లా, తేజోవతి,మహేష్ రాయల్ పాల్గొన్నారు.




రాహుల్‌పై అనర్హత వేటును ఖండిస్తూ నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# 8 విమానాలను రద్దు చేసిన ఎయిర్ ఇండియా

**శంషాబాద్ ఏప్రిల్10,ప్రభాతవార్త :** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన 8 విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిలిపివేసింది. దీనితో సోమవారం ప్రయాణించాల్సిన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఎయిర్‌పోర్టులో వారు ఆందోళనకు దిగారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా విమాన సర్వీసులను రద్దు చేయడం పట్ల ప్రయాణికులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.

# సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 10 ప్రభాతవార్త** భారతదేం డెబ్బై ఐదు వసంతాలు పూర్తి చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో, రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న స్వదేశీ అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రవేశ పెడ్తున్న క్రమంలోప్రస్తుతం తెలుగు రాష్ట్రంలో సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ఏడాది జనవరి 15 తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించి నూతన శకానికి శ్రీకారం చుట్టింది. కాగా తాజాగా సీమాంధ్ర ప్రాంతవాసులకై సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్‌ల మధ్య రెగ్యులర్ వందేభారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు.

వార్త పాఠకుల సౌలభ్యం కోసం ఈరైళ్లకు సంబంధజంచిన టిక్కెట్ చార్జీల ధరలు ఇలా ఉన్నాయి.

సికింద్రాబాద్ నుంచిన ల్గొండకు చైర్‌కార్ టిక్కెట్ ధర రూ.470లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ రూ.900లుగా నిర్ణయించారు. గుంటూరుకు చైర్ కార్ టిక్కెట్టు ధర 865లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.1,620లు, ఒంగోలుకు చైర్ కార్ టిక్కెట్టు ధర రూ.1,075లుండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2045లు, నెల్లూరుకు చైర్ కార్ టిక్కెట్ ధర రూ.1,279లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2,455లు, తిరుపతికి చైర్ కార్ టిక్కెట్ ధర రూ.1,680లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.3,089గా నిర్ణయించారు. అలాగే తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ హై స్పీడ్ ఎక్ ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించి.. నెల్లూరుకు చైర్ కార్ టిక్కెట్ ధర రూ.555లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర



రూ.1,060లు, ఒంగోలుకు చైర్ కార్ టిక్కెట్ ధర రూ.750లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.1,460లు, గుంటూరుకు చైర్ కార్ టిక్కెట్ రూ.955లు, ఎగ్జిక్యూటివ్ క ఆ్లస్ టికెట్ 1,865లుగా నిర్ణయించారు. నల్గొండకు చైర్‌కార్ టిక్కెట్ ధర రూ.1,475లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధర రూ.2,730, సికింద్రాబాద్‌కు చైర్ కార్ టిక్కెట్టు ధర రూ.1,625లు ఉండగా, ఎగ్జిక్యూటివ్ టికెట్ ధర రూ.3,030లుగా రైల్వే శాఖ నిర్ణయించినట్లు రైల్వే వర్గాల సమాచారం.

# ఒకే ఒక్క బంతి.. ఒకే ఒక్కపరుగుతో లక్నో జట్టు విజయం

## చివరివరకూ ఉత్కంఠగాసాగిన మ్యాచ్‌లో వికెట్ తేడాతో ఆర్సీబీ ఓటమి

**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లో భాగంగా 15 వ మ్యాచ్‌గా సోమవారం జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో రాయల్‌ఛలెంజర్స్ బెంగళూరుపై లక్నోసూపర్‌జెయింట్స్ ఒకే ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. మొత్తం 20 ఓవర్లలో చివరి బంతికి అనుకున్న లక్ష్యాన్ని ఛేదించిన ఎల్ఎస్జీ వికెట్‌తేడాతో బయటపడింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ రెండు వికెట్ల నష్టానికి 212 పరుగులుచేసింది. తదనంతరం ఛేదనకు దిగిన ఎల్ఎస్‌జీ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 213 పరుగులతో బయటపడింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ జట్టులో విరాట్‌కోహ్లీ 44 బంతుల్లో 61 పరుగులుచేసాడు. గుప్లెసిస్ 790 పరుగులుచేసపి నాటౌట్‌గా నిలిచాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 20 బంతుల్లో 59 పరుగులుచేసి సిక్సర్ల వర్షం కురిపించారు. లక్నో బౌలర్లలో మార్క్‌వుడ్, అమిత్‌మిశ్రాలు చెరొక వికెట్‌తీసారు. మ్యాచ్లఓ టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు దాంతో కెప్టెన్ డుప్లెసిస్‌తో కలిసి బెంగళూరు ఇన్నింగ్స్‌ప్రారంభించిన కోహ్లీ మొదటినుంచే భారీ షాట్లు ఆడాడు. మార్క్‌వుడ్, ఆవేశ్‌ఖాన్‌బౌలింగ్‌ను పవర్‌ప్లేలో ఉతికి ఆరేసాడు. ఈక్రమంలో అర్థసెంచరీ నమోదుచేసిన కోహ్లీ టీమ్ స్కోరువద్ద 96పరుగులతో అమిత్‌మిశ్రా బౌలింగ్‌లో ఐట్ అయ్యాడు. తర్వాత డుప్లెసిస్ జోరందుకోగా గ్లెన్‌మాక్స్‌వెల్ స్లాగ్ ఓవర్లలో గేర్‌మార్చి చెలరేగాడు. దాంతో ఈజోడికి రెండో వికెట్‌కు 115 పరుగులు భాగస్వామ్యం వచ్చింది. ఇక లక్నోజట్టులో నికోలస్ పూరన్ 19 బంతుల్లోనే 62 పరుగులుచేసాడు. నాలుగు ఫోర్లు ఏడుసిక్సర్లుతో విధ్వంసం సృష్టించాడు. దాంతో లక్నోసూపర్‌విక్టరీ అందుకుంది. మార్కస్ స్టొయినిస్ 30 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌లు అర్థశతకంతో దంచికొట్టాడు. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి ఐదు పరుగులు అవసరం అయ్యాయి. తొలి బంతికి సింగిల్‌రాగా రెండో బంతికి మార్క్‌వుడ్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. మూడో బంతికి రవిబిష్ణోయ్ రెండు పరుగులు చేసాడు. నాలుగో బంతికి సింగిల్ తీసిన తర్వాత లక్నో విజయ సమీకరణం చివరి రెండు బంతులకు ఒకే ఒక్క పరుగు అవసరం అయింది. స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న జైదేవ్ ఉనద్కత్ భారీ షాట్‌కు వెళ్లి ఔట్ అయ్యాడు. దాంతో



విజయం ఒక బంతికి ఒక పరుగు అన్నట్లుగా మారిపోయింది. సూపర్ ఓవర్‌కు చేరుతుందేమో అని అంతా అనుకున్నారు. హార్షల్ పటేల్ వేసిన చివరి బంతిని ఆవేశ్‌ఖాన్ కొట్టలేకపోయాడు. దాంతో బంతి కీపర్‌చేతిలోకివెళ్లింది. అయితే దినేశ్‌కార్తీక్ బంతిని క్యాచ్‌చేయడంలో విఫలం అయ్యాడు. ఫంబుల్ అవడం, నిదానంగా బంతిని తీసుకుని వికెట్లవైపునకు విసిరాడు. అప్పటికే ఇరువురు బ్యాటర్లు కూడా క్రీజులోకి చేరారు. దాంతో ఉత్కంఠభరిత పోరులో లక్నోసూపర్‌జెయింట్స్ ఒకే ఒక్కపరుగుతో విజయం సాధించింది.

# మహిళలపై అఘాయిత్యం..ఇద్దరు కీచకులకు జైలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తమకు పరిచయం వున్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఇద్దరు కీచకులకు షీ బృందాల పోలీసులు జైలుకు తరలించి న ఘటన ఇది. దీనికి సంబంధించిన వివరాలను అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఏ.ఆర్ శ్రీనివాస్ సోమవారం మీడియాకు వెల్లడించారు. మొదటి ఘటనలో రంగారెడ్డి జిల్లా కందుకూరుకు చెందిన ప్రదీప్‌రెడ్డి (24) అనే యువకుడు తనకు పరిచయం వున్న యువతితో సన్నిహితంగా వుంటూ తన ఇంట్లో పార్టీ వుందని పిలిచి కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఆమె స్పృహ కోల్పోయేలా చేశాడు. అనంతరం ఆమెను వివస్త్రను చేసి వీడియో తీసి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజసా గాడు. దీనిపై బాధితురాలు షీ బృందాలకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన షీ బృందాల పోలీసులు నిందితుడు ప్రదీప్ రెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.కాగా రెండవ ఘటనలో మణికొండకు చెందిన గౌతం వినయ్ (26) అనే యువకుడు తనతో స్నేహంగా వున్న యువతిని ప్రేమ పేరుతో వంచించి గర్భవతిని చేశాడు. అనంతరం ఆమెను పెళ్లి చేసుకోకుండా గర్భస్రావం చేయించాడు.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు, పక్కన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

## స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### సుప్రీం కోర్టులో కేసులు వేస్తే తప్ప బిల్లులు పాస్ అయ్యే పరిస్థితి లేదు

### గవర్నర్ రాష్ట్రప్రగతికి సహకరించకుండా మోకాలడ్డుతున్నారు : మంత్రి హరీష్‌రావు

**కొండపాక, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కేంద్రం స్వతంత్ర వ్యవస్థలను రాజకీయంగా వాడుకుంటూ నిర్వీర్యం చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మంగోలు శివారులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎర్రవెల్లి దయాకర్‌రావుతో కలిసి మాట్లాడారు. అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసిన 7 నెలల నుంచి గవర్నర్ అమోదించడం లేదని దీని వెనుక రాజకీయం ఏమిటి అనేది అందరికీ తెలుసన్నారు. సుప్రీం కోర్డులో కేసులు వేస్తే తప్ప బిల్లు పాస్ అయ్యే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడానికి కేంద్రసర్కారు కుట్రలు చేస్తుందన్నారు. ఫారెస్ట్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తే అ బిల్లును అడ్డుకొని రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ఏమిటని ఇది ప్రగతిని అడ్డుకోవడం కాదా అన్నారు. కామన్ రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగాలు ఇస్తామంటే 7నెలలు అపి ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనకు పంపడం సరికాదన్నారు. బీహార్,జార్ఖండ్ రాష్ట్రాలలో 1961నుంచి కామన్ రిక్రూట్మెంట్ బోర్డులుఉన్నాయన్నారు. గవర్నర్ చర్యలను తెలంగాణ సమాజం అసహించుకుంటుం దన్నారు. గవర్నర్ రాష్ట్ర ప్రగతికి సహకరించడం మాని మోకాల్లడ్డం పెడుతున్నారని మండిపడ్డారు. సరైన సమయంలో కేంద్రానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతుందన్నారు. మూడుబిల్లులు పాస్ చేసినందులకు గవర్నర్‌కు మంత్రి కృతజ్ఞతలుతెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీచైర్మన్ చిట్టిదేవేందర్‌రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగలసుగుణ, వైస్‌ఎంపిపి దేవి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసు: హైకోర్టులో అవినాష్ రెడ్డి మరో పిటిషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 14వ తేదీన సిబిఐ అధికారులు తనను విచారించిన సమయంలో తీసిన ఆడియో, వీడియోను కోర్టుకు సమ ర్పించేలా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో, వీడియో రికార్డింగ్ చేసేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు కోర్టుకు ఇచ్చేలా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు.

## నష్టాల్లో మార్క్‌ఫెడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్‌కు (మార్క్‌ఫెడ్) నష్టాలు వెంటాడుతున్నాయి. ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగలు, పొద్దుతిరుగుడు, జొన్నలు తదితర వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. అయితే ఈ పంట ఉత్పత్తుల సేకరణలో వస్తున్న నష్టాలను ప్రభుత్వం సర్దుబాటు చేయకపోవడంతో తొమ్మిదేళ్లలో నష్టాలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ పంటల సేకరణకు సంబంధించి మార్క్‌ఫెడ్‌కు 2,100 కోట్ల నష్టం వాటిల్లింది. కాగా రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ రెండేళ్ల నుండి దాన్ని నిలిపివేసింది. అలాగే 2022-23 వానాకాలంలో కంది,జొన్నలు, పెసర, మినుము, శనగలు తదితర పంట ఉత్పత్తులను సేకరణ చేయ లేదు. ప్రస్తుత యాసంగి లో కేంద్రం అనుమతించిన మేరకు 45వేలటన్నుల శనగల సేకరణ చేపట్టింది.

## రూ.4 వేల కోట్లతో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** దేశంలో రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ రెండు ప్రాజెక్టుల నిమిత్తం దాదాపు 4,071 కోట్ల రూపాయల మేర పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ రెండు ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు విండ్ ఎనర్జీ జోన్, సోలార్ ఎనర్జీ జోన్‌లో పార్ట్ ఎ, పార్ట్ బి కింద 3,546.94 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది.

## కొనసాగుతున్న జెఇఇ మెయిన్ పరీక్షలు

### 15 వరకు కొనసాగనున్న రెండో విడత పరీక్షలు

### 9.40 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2023 రెండో విడత పరీక్షలు దేశ వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన పరీక్షలు దేశంలోని 330 నగరాల్లోన ఈ నెల 15 వరకు కొనసాగనున్నాయి. జేఈఈ మెయిన్ మొదటి విడత కంటే రెండో విడతలో దరఖాస్తులు ఎక్కువ వచ్చాయి. జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్ పరీక్షలకు 8.60 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రెండో విడతకు 9.40 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 6, 8, 10 తేదిల్లో జరగాల్సి న పరీక్షలు ముగిశాయి. 11, 12, 13, 15 తేదిల్లో జరగాల్సి న పరీక్షలు మిగిలి ఉన్నాయి. జేఈఈ మొదటి విడత, రెండో విడతలో వచ్చిన స్కోర్‌లో ఉత్తమమైన దాన్ని పరిగణనలోకి తీసుకొని ఆలిండియా ర్యాంకులను కేటాయిస్తారు. సామాజిక వర్గాల వారీగా కటాఫ్ మార్కులను కేటాయిస్తారు. కటాఫ్ మార్కుల ఆధారంగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 2.50 లక్షల మందిని అర్హులుగా ప్రకటించనున్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన హాష్ ఆయిల్ స్మగ్లర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇద్దరు హాష్ ఆయిల్ స్మగ్లర్లు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది సీసాలలో వున్న 71 గ్రాముల హాష్ ఆయిల్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి సోమవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన నవీన్ అలియాస్ చిన్నా బ్యాండ్ మేళంలో సభ్యుడుగా వున్నాడు. అయితే ఇందులో వచ్చే ఆదాయం కుటుంబ పోష ణకు సరిపోక పోవడంతో దారితప్పాడు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకులోనై హాష్ ఆయిల్ స్మగ్లర్‌గా మారాడు. విజయవాడలో తనకు పరిచయం వున్న ఓ వ్యక్తి ద్వారా హాష్ ఆయిల్‌ను ఇతను తెప్పించి దానిని అధిక ధరకు హైదరాబాద్‌లో తనకు బాగా నమ్మకం వున్న వారికి అమ్మేవాడు. ఈ క్రమంలో అంబర్‌పేట్‌లోని వడ్డెరబస్తీకి చెందిన సాయిరాం అనే వ్యక్తిని తన వెంట కలుపుకుని అతనితో కలిసి హాష్ ఆయిల్‌ను అమ్మసాగాడు. ఇటీవల విజయవాడ నుంచి పది సీసాల హాష్ ఆయిల్‌ను నవీన్ తెప్పించి అందులో ఐదు సీసాలను సాయిరాంకు ఇచ్చాడు. మిగతా వాటిని తన వద్ద వుంచుకున్నాడు. కాగా దీని గురించి పక్కా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం నిఘా వుంచగా మొదట అంబర్‌పేట్‌లోని వడ్డెరబస్తీలో సాయిరాం ఐదు సీసాల హాష్ ఆయిల్‌తో దొకికిపోగా ఆ తరువాత నవీన్ మరో ఐదు సీసాల హాష్ ఆయిల్‌తో పట్టుబడ్డాడు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం నల్లకుంట పోలీసులకు అప్పగించారు.

## 13 నుంచి 18 కేంద్రాల్లో ఎస్ఎస్‌సి మూల్యాంకనం

### నేటితో ముగియనున్న టెన్త్ ప్రధాన పరీక్షలు

### సామాన్యశాస్త్రం పరీక్షలో 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ఎస్‌సి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 13నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 18 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహించనున్నారు. గత ఏడాది 12 కేంద్రాల్లో మూల్యాంకనం నిర్వహించగా ఈ ఏడాది అదనంగా మరో 6 కేంద్రాల్లో కలిపి మొత్తం 18 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఈ ఏడాది నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 11 పేపర్లకు బదులుగా కేవలం 6 పేపర్లతోనే పరీక్షలను నిర్వహించగా వాటికి సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియను వారం రోజుల్లో అంటే 20 లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఇప్పటికే డీఈవోలకు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,64,620 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ నెల 3 నుంచి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు నేటి(మంగళవారం)తో ముగియనున్నాయి. నేటితో ప్రధాన పరీక్షలు ముగియనున్నప్పటికీ 12న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-1, ఒకేషనల్ కోర్సు థియరీ పరీక్ష, 13న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-2 పరీక్షలతో మొత్తం ఎస్ఎస్‌సీ పరీక్షలు పూర్తి కానున్నాయి. సోమవారం జరిగిన సామాన్య శాస్త్రం పరీక్షకు 3 గంటలపాటు కాకుండా 3 గంటల 20నిమిషాల సమయం కేటాయించారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 12.50 గంటలకు ముగిసింది. సోమవారం జరిగిన సామాన్యశాస్త్రం పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 99.61 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ లింగయ్య ఒకప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ను సస్పెండ్ చేసినట్టు చెప్పారు. అలాగే విధుల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు హన్మకొండ జిల్లాలో ఒక సీఎస్‌ను, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారిని విధుల నుంచి తప్పించినట్టు తెలిపారు. నేడు(మంగళవారం) సాంఘీక శాస్త్రం పరీక్ష యథావిధిగా 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటలవరకు కొనసాగనుంది.

## 3 లక్షలు దాటిన ఎంసెట్ దరఖాస్తులు

### గత ఏడాది కంటే పెరిగిన సంఖ్య

### అపరాధ రుసుం లేకుండా ముగిసిన గడువు

### రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు అవకాశం

### ఇప్పటి వరకు 3,05,185 మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి దరఖాస్తులు 3లక్షలు దాటాయి. అపరాధ రుసుంతో గడువు ముగిసిన సోమవారానికే గత ఏడాది కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది అపరాధరుసుంతో దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మందిదరఖాస్తు చేసుకున్నారు. కానీ సోమవారంతో అపరాధ రుసుం లేకుండా దరఖాస్తే గడువు ముగిసిన సమయానికే 3,05,185 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య అపరాధ రుసుంతో కలిపితే ఇంకా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి సోమవారం సాయంత్రం వరకు 3,05,185 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో ఇంజనీరింగ్‌కి 1,95,515 మంది దరఖాస్తు చేసుకోగా అగ్రికల్చర్,ఫార్మసీకి 1,08,457మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు కన్వీనర్ తెలిపారు.ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి కలిపి 333మంది దరఖాస్తుచేశారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఫీజు రూ.500గా నిర్ణయించగా, ఇతరులకు రూ.900గా నిర్ణయించారు. ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు విద్యార్థులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే రూ. 1000 చెల్లించాలని అదేఇతరులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే మాత్రం రూ.1800 చెల్లించాలని సూచించారు. అపరాధ రుసుం లేకుండా సోమవారంతో గడువు ముగిసింది. అపరాధ రుసుం రూ. 250తో నేటి(మంగళవారం) నుంచి ఏప్రిల్ 15 వరకు రూ. 500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు.

## తెలంగాణలో తగ్గిన మామిడి విస్తీర్ణం

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం వంటి కారణాలతో తెలంగాణలో మామిడి తోటల పట్ల రైతాంగం ఆసక్తి కనపరచడం లేదు. ఫలితంగా రాష్ట్రంలో మామిడి తోటల విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉండగా, ఇప్పుడవి 3 లక్షల ఎకరాకు పడిపోయాయి. వాతావరణంలో చోట చేసుకుంటున్న మార్పుల వల్ల మామిడి చెట్లకు పూత, పిందె నిలవడం లేదు. చెట్టు ఒక ఏడాది కాస్తే, మరో ఏడాది కాయడం లేదు. ఒక వేళ పిందెలు నిలబడినా అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులతో పూత, పిందె, కాయలు పడిపోవడం, చెట్లు విరిగిపోవడం, అన్నీ బాగున్నా తెగుళ్ల వ్యాపించడం, మరోవైపు కోతల బెడద కూడా ఎక్కువ కావడంతో మామిడి రైతులు భారీగా నష్టాలను చవిచూస్తున్నారు. వీటన్నింటినీ అధిగమించిన తదుపరి చివరకు ఎంతోకొంత దిగుబడి వచ్చినా వాటిని అమ్ముకునేందుకు మార్కెటింగ్ సౌకర్యాలు లేక గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీంతో ఇతర రాష్ట్రాల్లోని కర్నూల్, బీదర్, గుల్బర్గా, నాగ్‌పూర్ తదతర మార్కెట్లకు మామిడి కాయలను తరలించినా అక్కడికి తీసుకెళ్లాక ధర ఉంటే లాభం వస్తుండగా, లేదంటే నష్టమే మిగులు తోందని రైతులు నిరాస చెందుతున్నారు. మరోవైపు మామిడి రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహకాలు అందడం లేదు. దీంతో మామిడి రైతులు నష్టాల పాలవుతుండటంతో చివరకు తోటలను తీసేస్తున్నారు. దీనికి బదులుగా మామిడి రైతులు పామాయిల్ తదితర పంటలను సాగు చేస్తున్నారు.

## ప్రధాని మోడీ మద్దతు లేకుండా అదానీ వ్యాపారమే లేదు: నారాయణ

### నెల రోజులపాటు సాగే బిజెపికి హటావో.. దేశ్‌కి బచావో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




సోమవారం హైదరాబాద్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రైళ్లు, రైల్వేస్టేషన్లు, పోర్టులను ప్రజా సొమ్ముతో అభివృద్ధి చేసిన తరువాత.. వాటిని కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. మోడీ మద్దతు లేకుండా అదానీ వ్యాపారమే లేదన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ నెల 14 నుంచి మే 15 వరకు చేపట్టనున్న బీజేపీకి హటావ్.. దేశ్‌కి బచావో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావుతో కలిసి సోమవారం హైదరాబాద్‌లో నారాయణ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లా డుతూ లాభాలను చూపించి, ప్రైవేటుపరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం వందేభారత్ రైలును తీసుకొచ్చిందని విమర్శించారు. ఒకవైపు ఎయిర్ ఇండియాను ప్రైవేటుపరం చేసి.. మరోవైపు ప్రజాసొమ్ముతో వందల ఎయిర్ పోర్ట్‌లను ఎవరికోసం నిర్మిస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని నారాయణ నిలదీశారు. ఎయిర్‌పోర్టులను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

రూ. 15 లక్షల కోట్ల ఆస్తులు కలిగిన బీఎస్ఎన్ఎల్ సంస్థకు కేవలం రూ. 35 కోట్ల అప్పును కూడా కేంద్రం ఇవ్వలేదని విమర్శించారు. ప్రధాని పదవికి చదువుకు సంబంధం లేకపోయినా చదువుకున్న డిగ్రీ అంశంలో కూడా మోడీ అబద్ధాలు చెబుతూ అనైతికంగా వ్యవహరిస్తూ ప్రధాని స్థాయిని దిగజార్చుకున్నారని నారాయణ మండిపడ్డారు. అదానీ బంగారు చిలక అని.. కూపీలాగితే మోడీ, అమిత్ షాలు బయటకు వస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ప్రధాని మోడీ అవినీతి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

దేశాన్ని సర్వనాశనం చేస్తున్న మోడీలాంటి ప్రధానిని తానెప్పుడు చూడలేదన్నారు. పేపర్ లీకేజీ కేసులో అరెస్ట అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లాంటి దొంగల ముఠాకు మోడీ నాయకునిగా వ్యవహరిస్తూ.. నేను ఉన్నా.. గో హెడ్ అని మోడీ అంటున్నారని కూనంనేని విమర్శించారు. ఈ నెల 14 నుంచి వచ్చే నెల 15 వరకు బీజేపీ హటావో.. దేశ్ కి బచావో నినాదంతో చేపట్టనున్న ప్రజల వద్దకు సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.

## రైల్వేల అభివృద్ధికి సహకరించని టిఎస్ సర్కార్

### కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్ర వాటా విడుదలలో జాప్యం

### బిఆర్ఎస్‌పై విరుచుకుపడిన బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రాజెక్టుల అమలు విషయంలో తెలంగాణాకు కేంద్రం సాయంపై ప్రజలను మోసం చేయడం మానుకోవాలని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం సహాయం చేస్తుందని టిఎస్ ప్రభుత్వం తన బాధ్యతలను పూర్తిచేయడంలో బాధ్యతారాహిత్యంగా అసత్య ప్రచారం చేస్తుందని వాస్తవాలను కప్పిపుచ్చుతోందని ఆయన ఆరోపించారు. రైల్వే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్‌లు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై అనవసరంగా ఆరోపణలు చేస్తోందన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.544 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్ర ఇప్పటి వరకు రూ.279 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. ఇన్నాళ్లు నిధుల విడుదల కోసం కేంద్రం లేఖలు పంపుతున్నా తెలంగాణ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఇది సూచిస్తుందన్నారు. రైల్వే ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రూ.986 కోట్లు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ప్రాజెక్టులను చేపట్టేందుకు మొత్తం రూ.7350 కోట్లు అంచనా వేయగా, టిఎస్ ప్రభుత్వం రూ.2265 కోట్లు జమ చేయాల్సి ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా, ప్రాజెక్టులు అమలులో జాప్యంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పదేపదే ఆరోపణలు చేస్తుందన్నారు. మ్యాచింగ్ గ్రాంట్‌లను జమ చేయడంలో రాష్ట్రంలో అడ్డుపెడుతుంటే, రైల్వేలు ప్రాజెక్టులు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు.మరోవైపు రాయదుర్గంనుంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌ఫోర్టు వరకు రూ.6250 కోట్లతో మెట్రో రైలును నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందన్నారు. ఎంఎంటిఎస్ ఫేజ్ 2కి రూ.544 కోట్లు చెల్లించలేదని ప్రభుత్వం రూ.6250కోట్లు ఎట్లా భరిస్తుందన్నారు. ఇది ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటికాదు, వేల కోట్ల రూపాయల విలువైన వాగ్ధానాలు, ప్రాజెక్టులను తుంగలో తొక్కి వాటిని మరిచిపోవడం టిఎస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ఎయిర్‌ఫోర్టును వినియో గించుకునే ప్రయాణికుల సంఖ్యచాలా తక్కువగాఉంటుందని, ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ప్రాజెక్టు ఆచరణ సాధ్యంకాదన్నారు. ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత హైదరాబాద్ మెట్రో రైలునిర్వహణ వ్యయంతో 25శాతం కూడా ఉండగపోవచ్చునన్నారు. మంత్రికెటిఆర్ ఉద్దేశ్యపూర్వకంగా భారీప్రాజెక్టులు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కానీ రాష్ట్రఆర్థిక పరిస్థితి, ప్రాజెక్టుల నిర్వహణలో దానిసమర్థత వంటివాస్తవాలు ఈ వాగ్ధానాలను తుంగలో తొక్కులో తొక్కుతున్నారన్నారు.

## కన్నకుమార్తెలకు విషమిచ్చిన కసాయి తండ్రి

### ఆస్పత్రికి తరలిస్తుండగా పెద్దకూతురు మృతి

**పాలకుర్తి ప్రభాతవార్త :** కన్న కూతర్లను కడతేర్చడానికి కన్న తండ్రే విషమిచ్చిన దారుణ సంఘటన జనగామ జిల్లా జానకిపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో జానకిపురం గ్రామానికి చెందిన గుండె శ్రీను,ధనలక్ష్మిలకు ముగ్గురు సంతానం పెద్ద కుమార్తె నాగప్రియ(9),చిన్న కుమార్తె నందిని(5), రక్షిత్ తేజ్(4)లు కలరు వృత్తి రీత్యా శ్రీను తాపీ మేస్త్రీ పని చేస్తుంటాడు. మద్యానికి బానిస అయిన శ్రీను రోజు భార్య ధనలక్ష్మిని వేధిస్తుండేవాడు. అతనిపై తన భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా జైలు శిక్షను అనుభవించి బెయిల్‌పై విడుదల అయ్యాడు. గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ చేసుకుని తన కుటుంబాన్ని మంచిగా పోషించుకుంటాను అని ఒప్పుకుంటాడు. ఇందుకు ధనలక్ష్మీ తన ముగ్గురు సంతానం కలిసి శ్రీను దగ్గరే ఉంటున్నారు. ఈ నెల 6న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రీను కూల్‌డ్రింక్, చికెన్ కూరలో పురుగుమందును కలిపి ఏమీ తెలియనట్టు తన కుమార్తెలకు తినిపించాడు. అది తిన్న ఇద్దరు కుమార్తెలు వాంతులు విరేచనాలతో అస్వస్థతకు గురవుతారు. ధనలక్ష్మి వారిని జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం చేయించాలని సూచించగా వరంగల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ పెద్దకుమార్తె నాగప్రియ సోమవారం మృతి చెందింది. చిన్నకూతురు నందిని ఆరోగ్యంకూడా విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీఆస్పత్రికి తరలించారు.శ్రీను భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



న్యూఢిల్లీలో ప్రదర్శనను తిలకిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఫైన్ ప్రదర్శనలో ఆకట్టుకున్న జిల్లా విద్యార్థినిల ప్రదర్శనలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రం (ఆర్‌బిసిసి) ఢిల్లీ వేదికగా 4 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఫైన్ ప్రదర్శనలో జిల్లా విద్యార్థినీల ఎగ్జిబిట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లో ఎన్ఐఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ 2023 కార్యక్రమం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలంగాణ స్టాల్స్‌ను రాష్ట్రపతి ప్రత్యేకంగా తిలకించారు. జిల్లాకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్ విద్యార్థిని దాసరి హర్షిత, అల్ఫోర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ముస్త్యాల పూజశ్రీల ప్రదర్శనలను తిలకించి రాష్ట్రపతి ఈ మేరకు ఎగ్జిబిట్స్ వివరా లను విద్యార్థినీలను అడిగితెలుసుకున్నారు. రాష్ట్రంనుంచి ఈ ప్రదర్శనలో మొత్తం 8మంది పాల్గొంటుండగా ఉమ్మడి కరీంనగర్‌జిల్లా నుంచి ఈ ఇరువురు విద్యార్థినీలు హాజరవుతున్నారు. జిల్లాకలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఫైన్‌లో పాల్గొంటున్న విద్యార్థినీలకు, ఉపాధ్యాయ బృందాన్ని సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావుతోపాటు గైడ్ టీచర్ సంపత్ కుమార్ తదితరులున్నారు.



## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ నిరసన దీక్షలో వక్తలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించిన పోటీ పరీక్షల పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ అంశంపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ నాయకత్వంలో హిమాయత్‌నగర్‌లో నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మద్ధతు ప్రకటించి నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిరుద్యోగులకు భరోసా కల్పించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్ పేపర్ లీకేజీలో ఏ1గా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్‌పై న్యాయ విచారణ జరిపించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి.. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. దీక్షకు మద్ధతు తెలిపిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యా కాషాయీకరణ, కార్పొరేటీకరణకు దోహద చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే కుట్రలను బీజేపీ చేస్తోందని మండిపడ్డారు. సినీ నటుడు, దర్శక, నిర్మాత ఆర్ నారాయణ మూర్తి దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ విద్యార్థులే దేశానికి భవిష్యత్తు అన్నారు. వారి జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడటం దారుణమన్నారు. సమస్యలు పరిష్కరిం చుకోవడానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టిన దీక్షకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్ యూ(విజృంభణ) సంఘాలు మద్ధతు ప్రకటించాయి.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి, చరస్ స్మగ్లర్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. ఓవైపు పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు వరుసగా మాదకద్ర వ్యాల స్మగ్లర్లను అరెస్టు చేస్తున్నా మరోవైపు కొత్తవారు వస్తూనే వున్నారు. ఈ క్రమంలోనే తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఓ స్మగ్లర్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 183 గ్రాముల చరస్, 340 గ్రాముల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి సోమవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని కాటేదాన్‌కు చెందిన సయ్యద్ షర్ఫుద్దీన్ (23) కొంత కాలంగా చరస్, గంజాయిని స్మగ్లింగ్ చేయసాగాడు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చె ందిన ఇతను కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు మకాం మార్చి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. మొదట మాదకద్రవ్యాలకు బానిసగా మారిన ఇతను ఆ తరువాత స్మగ్లర్ అవతారం ఎత్తాడు. స్థానికంగా వుండే స్మగ్లర్ల నుంచి వీటిని కొంటూ అధిక ధరకు ఇతరుఅకు అమ్మసాగాడు. ఏడాది క్రితం ఓసారి ఇతను రాంగోపాల్‌పేట్ పోలీ సులకు మాదకద్రవ్యాల కేసులో అరెస్టయి జైలుకు వెళ్లాడు. జైల్లో వున్న తరుణంలో అక్కడ పరిచయం అయిన మహారాష్ట్రకు చెందిన మాదకద్రవ్యాల స్మగ్లర్లతోనూ పరి చయం పెంచుకుని వారితోనూ నేరాలు చేయసాగాడు. తాజాగా ఇతను మహారాష్ట్రలోని తనకు పరిచయం అయిన స్మగ్లర్ల నుంచి గంజాయి, చరస్ వంటి మాదకద్రవ్యా లను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని కాటేదాన్, మైలార్‌దేవుపల్లిలో ఎక్కువ ధరకు అమ్మసాగాడు. కాగా ఇతని గురించి పక్కా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం నిఘా వుంచగా కాటేదాన్‌లో దొరికిపోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద వన్న 183 గ్రాముల చరస్, 340 గ్రాముల గంజాయిని, రెండు తుకం యంత్రాలను జప్తు చేశారు. వీటి విలువ నాలుగు లక్షల 57 వేల రూపాయలుగా తేలింది. ప ట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవుపల్లి పోలీసులకు అప్పగించారు.

## హోటళ్లు, రెస్టారెంట్లు స్వచ్ఛ తాగునీటిని ఉచితంగా అందించాలి

### మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలోని అన్ని హోటళ్లు, రెస్టారెంటు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, వీధి వ్యాపారులు తప్పని సరిగా జలమండలి సరఫరా చేసే తాగునీటిని, ఆర్‌ఓ వాటర్, శుద్ధి చేసిన నీటిని తప్పని సరిగాఉచితంగా అందించాలని ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశించారు. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్‌ఎంసి కమిషనర్‌ను ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ హోటళ్లు,రెస్టారెంట్‌లలో తప్పనిసరి పరిస్థితుల్లో వాటర్ బాటిళ్లను సరఫరా చేస్తే ఆయా బాటిల్స్‌పై ముద్రించిన గరిష్ట ధరనుమాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ..


'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి', మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రం థియేటర్లలో విడుదల ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.. ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టిన చిత్రంగా నిలిచింది.. ఇపుడు ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. త్వరలో 'స్టార్‌మా'లో ఈచిత్రం వరల్డ్ టెలివిన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించనుంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. వరలక్ష్మీశరత్‌కుమార్, హనీరోజ్, దునియా విజయ్ కీలకపాత్రల్లో అలరించిన సంగతి తెలిసిందే. థమన్ సంగీతం అందించారు.

## 'కిసీకా భాయ్ కిసీకి జాన్'

బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్‌తాజాగా ఈ ఈద్‌కు కిసీకా భాయ్ కిసీకి జాన్ అనే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం అజిత్ వీరమ్‌కి అధికారిక రీమేక్. తాజాగా సోమవారం చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. రామ్‌చరణ్‌తో సహా కొన్ని పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సల్మాన్‌తో మంచి బాండింగ్‌ను పంచుకున్న విక్టరీ వెంకటేష్ కీలకపాత్రలో నటించారు. ఫర్హాద్ సంజీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సల్మాన్‌ఖాన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సల్మాన్‌ఖాన్ బిగ్గని నిర్మించారు. భూమిక, జగపతిబాబు, షెహనాజ్ గిల్, విజేందర్ సింగ్, పాలక్ తివారీ కీలకపాత్రలో నటించారు.



## 'వకీల్ సాబ్2' కన్ఫర్మ్!



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ తన కెరీర్‌లోనే భారీగ్యాప్ తీసుకుని మళ్లీ సినిమాల్లోకి బ్లాస్టింగ్ లాంటి రీ ఎంట్రీ ఇచ్చిన మూవీ 'వకీల్‌సాబ్‌న.. వేణు శ్రీరామ్ ఈచిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే.. ఈ సోషల్ డ్రామా పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినంత సాలిడ్ మూమెంట్స్, ఎక్కడా మిస్ కాకుండా వచ్చింది.. దీంతో వేణు శ్రీరామ్‌ను మాస్‌గాడ్‌గా అనుకుంటూ అప్పటి నుంచి అలా పిలవటం మొదలెట్టారు. అప్పట్లో ఈచిత్రం భారీ వసూళ్లనే రాబట్టింది. తాజాగా ఈచిత్రం రిలీజై రెండేళ్లు పూర్తిచేసుకుంది.. కాగా ఆయన అభిమానులు వేణు శ్రీరామ్‌తో ఓ ట్విట్టర్ స్పేస్ నిర్వహించుకోగా, అందులో వకీల్ సాబ్2 పై వేణు క్లారిటీ ఇవ్వటం ఇపుడు క్రేజీగా మారింది.. ఈసినిమాకు సీక్వెల్ ఉందని ప్రస్తుతం స్క్రిప్టు రాస్తున్నానని తెలిపారు. ఈమేరకు కన్ఫర్మ్ చేశారు. దీంతో వకీల్ సాబ్2 ట్యాగ్ ట్విట్టర్‌లో దేశవ్యాప్తంగా ట్రెండవుతోంది..

## 'విరూపాక్ష' ప్రీరిలీజ్ ఈవెంట్ సన్నాహాలు



మెగా హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా, దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష... సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది..తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌పై మేకర్స్ అధికారిక ప్రకటన చేయటం జరిగింది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాల మైదానంలో ఏప్రిలన 16 నిర్వహించనున్నట్టు మేకర్స్ తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి ఈ వేడుక ప్రారంభం అవుతుందని అన్నారు.. శ్రీ వెంకటేశ్వర సినీచిత్రం పతాకంపై బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'జవాన్'లో గెస్ట్ రోల్ షూట్ కంప్లీట్?!



బాలీవుడ్ స్టార్‌హీరో షారూఖ్‌ఖాన్ తాజా చిత్రం 'జవాన్'. ఈచిత్రంలో ముఖ్యమైన పాత్ర కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను తీసుకుంటున్నారని అప్పట్లో వైరల్ అయ్యాయి.. అయితే ప్రస్తుతం అల్లు అర్జున్ జవాన్‌లో గెస్ట్‌రోల్‌కోసం ఇప్పటికేషూటింగ్ పూర్తిచేసినట్టు తెలిసింది.. బన్నీ 'జవాన్'లో తన పాత్రకు సంబంధించిన షూట్ కావటం మాత్రమే కాకుండా, త్వరలో విడుదల కానున్న ఈచిత్రం టీజర్‌లో కన్పించే అవకాశం ఉన్నట్టు తెలి సింది.. ఇది ప్రస్తుతానికి ఇది ఊహాగానం మాత్రమే అని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

## 'ఆస్కార్' విజేతల సన్మానసభకు పిలుపులేవీ?

తెలుగు చిత్ర పరిశ్రమ తరపున ఆదివారం జరిగిన ఆస్కార్ విజేతల సన్మాన సభను మొక్కుబడిగా నిర్వహించినట్టుగా ఉందని ప్రముఖ నిర్మాత , డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటరన నట్టి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు అత్యంత ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు లభించటం చాలా సంతోషం అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు చాలా గర్వించదగ్గ అంశమన్నారు. ఈ తరుణంలో ఆస్కార్ విజేతలకు తెలుగు చిత్ర పరిశ్రమ సన్మానం జరిపిన తీరు మాత్రం విమర్శలకు తావిస్తోందన్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్,తెలుగు నిర్మాతల మండలి వాళ్లు అంతా హడావుడిగా , మొక్కు బడిగా ఈ వేడుకను నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. చిత్ర పరిశ్రమలోని వివిధ శాఖల కు, వివిధ



### నట్టి కుమార్ ఆగ్రహం

అసోసియేషన్లకు, వివిధ ప్రము ఖులకు, సాంకేతిక నిపుణులకు పిలుపులు లేకుండా ఎవరో థర్డ్ పార్టీ ఆర్గనైజర్లకు వేడుక నిర్వహించమని చేతులు దులిపేసు కోవటం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. నిర్మా తల మండలిలో జాయింట్ సెక్రటరీగా ఉన్న తనకు ఆదివారం వేడుక అయితేశుక్రవారం మీటింగ్‌లో వేడుకకు రమ్మని బాధ్యతలు పంచుకోమని చెప్పారని,దీంతో వారి నిర్వహణ తీరు నచ్చక, నేను వేడుకకు అసలు పోదలచుకోలేదని అన్నారు. ఇతర నిర్మాతలను, ఇతర ప్రముఖు లను పిలకవపోవటం అటుంచి కనీసం ఆర్‌ఆర్‌ఆర్ హీరోలు కానీ నిర్మాత కానీ హాజరుకాలేదంటే, వారి వీలు చూసుకోకుండా అంత అర్జెంట్‌గా పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చిందన్నారు. అలాగే వేదికపై తెలంగాణ మంత్రులు, ఎఫ్‌డిసి చైర్మన్ వంటి ప్రముఖులు హాజరుకాటం సంతోషం అన్నారు. అయితే ఎపి ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు, ఎఫ్‌డిసి చైర్మన్, ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్ వంటి ప్రముఖులు ఎందుకు హాజరుకాలేదో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ఓ రకంగా ఎపి ప్రభుత్వాన్ని అవమానించినట్టుగా తాను భావిస్తున్నానని అన్నారు.

### న్యూ ఫొటో లుక్: అనన్యా పాండే



## టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డులు సౌత్ ఇండియా–2023 వేడుకలు దుబాయ్‌లో ఘనంగా నిర్వహించేందుకు డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం ఫిలింఛాంబర్‌లో ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ చేతులమీదుగా ఆవిష్కరణ గావించారు.. కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.. విజయేంద్రప్రాసద్, కెకె సెంథిల్‌కుమార్, టిఎఫ్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, ప్రసన్నకుమార్, కెఎల్ఎన్‌ప్రసాద్, శంకర్ గౌడ్, అశోక్



గౌడ్,వంశీ శ్రీశైలం, నటి శుభశ్రీ తదితరులు పాల్గొన్నారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన నంది అవార్డులను మళ్లీ ప్రతాని గారుప్రభుత్వ సాయంతో ఇవ్వటం సంతోషదాయకం అన్నారు. అయితే తెలంగాణ సంస్కృతిని ప్రతిబింభించేలా తీసేచిత్రాలకు స్పెషల్‌గా నంది అవార్డులు కేటాయిస్తే బావుంటుందనేది తన ఆలోచనగా చెప్పారు.తెలంగాణలో అద్భుతమైన టూరింగ్ స్పాట్స్ ఉన్నాయన్నారు.వాటిని బేస్ చేసుకుని 90శాతం అక్కడే షూటింగ్ చేసే సినిమాలకు నందిఅవార్డులతోపాటు నగదు ప్రోత్సాహకాలిస్తే మరిన్ని చిత్రాలు రూపొందించటంతోపాటు తెలంగాణలోటూరిజమ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.

## రింకూ సింగ్‌పై షారూక్ క్రేజీ పోస్ట్

మనదేశంలో సినిమాలు, క్రికెట్ మంచి ఎంటర్‌టైనర్స్‌ను అందిస్తున్నాయనే విషయం తెలిసిందే. ఒకవైపు సినిమాలు పాన్‌ఇండియాస్థాయిలో ప్రేక్షకులను అలరిస్తుంటే మరోవైపు క్రికెట్‌కూడ అంతే క్రేజ్ ఏర్పడింది. ఇక క్రికెట్‌లో ఐపిఎల్‌కు ఎనలేని అభిమానులున్నారు. ఐపిఎల్‌లో లాసన ఓవర్ అంటే ఎక్కడా లేని ఉత్కంఠ రేకెత్తిస్తుందనే సంగతి విదితమే. ఆ ఒక్క ఓవర్‌లోనే ఎన్నో





విజయాలు మలుపు తిరిగిపోతుంటాయి.. తాజాగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ కోల్‌కతా టీం మ్యాచ్‌లో లాస్ట్ ఓవర్‌లో రింకూ సింగ్ అనే యువ ఆటగాడు ఏకంగా 5 సిక్సర్లు కొట్టి ఒక్కసారిగా ఓవర్ నైట్ హీరో అయ్యాడు. కోల్‌కతా టీం మ్యాచ్ ఆల్‌మోస్ట్ పోయిందనుకునే సమయంలో ఈ యువ ఆటగాడు ఇన్నింగ్స్ ఒక్కొక్కరికి మైండ్ బ్లాక్ చేసింది.. దీంతో తన టీం విజయంపై అసలు వదిలేసుకున్న షారూక్‌ఖాన్ కూడ ఆశ్చర్యపోయారు. దీంతో మ్యాచ్ అనంతరం రింకూ సింగ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అంతేకాదు సోషల్ మీడియాలో క్రేజీ పోస్ట్ కూడ పెట్టారా యన.. తన లేటెస్ట్ భారీ హిట్ 'పఠాన్' పోస్టర్‌లో రింకూ సింగ్‌ను మార్ఫ్‌చేసి చాలా పెద్ద థాంక్స్‌అని తెలిపారు. మరో ఇద్దరు ఆటగాళ్లు వెంకటేష్ అయ్యర్,నితీష్ రానాలకు కూడ షారూక్ థాంక్స్ తెలిపారు. ఈ సెన్సేషనల్ ఇన్నింగ్స్‌పై షారూక్ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది,

## మహేష్ స్టైలిష్ లుక్ షేర్ చేసిన నమ్రత

సూపర్‌స్టార్ మహేష్‌బాబు 47 ఏళ్ల వయసులో కూడ సూపర్ యంగ్‌గా కన్పిస్తున్నారు. ఆయన గత కొన్నేళ్లుగా రివర్ ఏజింగ్‌లో ఉన్నట్టు కన్పిస్తున్నారు.. ఇపుడు మహేష్ భార్య, ఒకప్పటి నటి నమ్రతా శిరోద్కర్ సోమవారం ఉదయం ఆయన స్టైలిష్ పిక్‌ను చేశారు. బ్లూ సూట్‌లో ఉన్న మహేష్‌బాబు సూపర్‌స్టైలిష్‌గా ఉన్నారు. మహేష్ కొద్దిగా జుత్తుతో , తెల్లటి చొక్కాను ధరించి నెటిజన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. సూట్ గేమ్ అనన పాయింట్ ..అంటూ నమత్ర పేర్కొం ది. ఈ తాజా చిత్రం ఓ ప్రముఖ దుస్తుల బ్రాండ్ కోసం మహేష్ చేసిన ఇటీవల ప్రచార కార్యక్రమాల్లో ఒకటి.. తాజాగా విడుదల చేసిన ఈఫొటో లో మహేష్ అల్ట్రా స్టైలిష్ అవతార్‌లో కన్పింస్తున్నారు. కెరీర్‌గా పరంగా చూస్తే మహేష్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో తన 28వ చిత్రం చేస్తున్నారు.. ఈసినిమాపై ఇప్పటికే ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడిన విషయం



## అల్లు అర్హ స్పెషల్ అట్రాక్షన్: సమంత

స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు, మోహన్ హీరో హీరోయిన్లుగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్‌ఇండియా పౌరాణిక చిత్రం 'శాకుంతలం'.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. ఈమూవీలో శకుంతలగా సమంత నటించగా, దుష్యంతుడిగా దేవ్ మోహన్ కన్పించనున్నారు. అల్లు అర్జున్ కుమారెర్త అల్లు అర్హ బాల భరతుడు పాత్రలో నటించింది.




శాకుంతలం ప్రమోషనర్లలో సమంత, ఈచిత్రంలో అల్లు అర్హ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. సమంత మాట్లాడుతూ, అల్లు అర్హ ఆలోచనా శక్తి అద్భుతం .. ఈ బాలికలకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. అర్హ భవిష్యత్తు విషయంలో అల్లు అర్జున్ జోక్యం చేసుకోవాల్సి అవసరం ఉండకపోవచ్చు అని పేర్కొంది. ఆమె సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని, శాకుంతలంలో ఆమె పాత్ర నటన అద్భుతంగా చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయన్నారు. గుణటీమ్ వర్క్స్ , దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో సమంత గెటప్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. సమంత నటిస్తున్న తొలి పౌరాణిక చిత్రం కావటంతో 'శాకుంతలం'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

## 'సీతారామం2' పై స్పందన



క్లాసిక్ ప్రేమకథా చిత్రంగా 'సీతారామం' నిలిచింది.. దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించారు. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. క్లాస్ సినిమాలు బాగా తీస్తే మాస్ కూడ అదరిస్తారని ఈసినిమా మరోసారి నిరూపించింది.. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ ఈచిత్రాన్ని నిర్మించారు. ఈచిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వంలో వహించారు. మృణాల్ ఈచిత్రంలో తన అందం, అభినయంతో ప్రేక్షకులకు మరింత చేరువైంది.. తాజాగా ఈ భామ తన ట్విట్టర్‌లో ప్రశ్నోత్తరాల సెషన్‌ను నిర్వహించింది.. ఈతరుణం లో ఒక అభిమాని సీతారామం–2 సాధ్యమేనా? అని ప్రశ్నించారు. అందుకు మృణాల్ స్పందిస్తూ.. 'నాకు నిజంగా ఆలోచన లేదు. కానీ నేను ఉండాలనుకుంటున్నాను.' అంటూ పేర్కొంది.. ఈ ఎపిక్ లవ్‌స్టోరీకి సీక్వెల్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది.. మృణాల్ చివరగా హిందీ చిత్రం 'గుమ్రా'లో కన్పించింది. ప్రస్తుతం నాని 30వ చిత్రంలో ఆమె లేడీ లీడ్‌రోల్‌లో నటిస్తోంది.

## తిరువీర్‌తో రవికుమార్ నిర్మాతగా చిత్రం







ఏషియన్ ఫిలిమ్స్ నారాయణదాస్ నారంగ్ సమర్పణలో ఒక పిరియడ్ ఫిల్మ్ రూపొం దుతోంది. రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై ప్రొడక్షన్‌నెం1గా రూపొందుతున్న ఈచిత్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త రవికుమార్ పనస అత్యున్నత సాంకేతిక విలువలతో నిర్మిస్తున్నారు. 'మసూద' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు హీరోగా చేరు వైన తిరువీర్ ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. విభిన్న కథాంశంతో నూతన దర్శకుడు జిజి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి.. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈచిత్రాన్ని ప్రస్తుతానికి ప్రొడక్షన్ నెం1గా పరిగణిస్తున్నారు. ఎక్కడా రాజీపడకుండా మునుపెన్నడూ చూడని కథాంశంతో ప్రతిభావంతమైన నటులతో, దర్శకుడితో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈచిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని రవికుమార్ పనస తెలిపారు. ఏషియన్ ఫిలింస్ సమర్పణలో ఈ సినిమాను తీస్తుండటం మరింత సంతోషదాయకమని అన్నారు. ఇది ఒక పీరియడ్ యాక్షన్ డ్రామా జానర్‌లో రూపొందుతోందని తెలిపారు.

# డిప్రెషన్ నుండి బయటపడండిలా..



**డిప్రెషన్ ఇతరులతో చెప్పుకోవడానికి ఇష్టపడని ఆరోగ్య సమస్యల్లో ఇదీ ఒకటి. ఇలా దీని బారిన పడిన వారు దాన్నుంచి బయటపడడం అంత సులభం కాదు. ఆత్మహత్యకు దారి తీసే ముఖ్యకారణాల్లో డిప్రెషన్ కూడా ఒకటి. ఇలా ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందిని మానసిక వైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలకు గురి చేస్తోంది. జయించడానికి మార్గాలు...**

- బావోద్వేగాల్ని మీలోనే దాచుకుంటూ కుమిలిపోవద్దు. భయపెట్టే సంఘటనలు కావచ్చు. ఇబ్బందులకు గురి చేసే పరిణామాలు కావచ్చు. సమస్యలేవైనా.. ఎలాంటివైనా.. సరే ఎప్పటికప్పుడు డైరీలో నోట్ చేసుకోవడం ఉత్తమం. దీనివల్ల చాలా వరకు మానసిక ప్రశాంతత లభిస్తుంది. కొంత భారం తీరినట్లు అనిపిస్తుంది కూడా. వీలైతే మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మీ సమస్యల గురించి వివరించండి. దీనివల్ల మనసు తేలికపడే అవకాశమూ లేకపోలేదు.
- ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి మేలైన ప్రత్యామ్నాయాల్లో ధ్యానం కూడా ఒకటి. ప్రతి రోజూ కనీసం 15 నిమిషాలు ప్రశాంతమైన వాతావరణంలో ధ్యానం చేసుకోండి. ఫలితంగా ఒత్తిడి నుంచి విముక్తి కలుగుతుంది.



- మనసుకు మరింత బాధ కలిగినప్పుడు మీరు సాధించిన చిన్న చిన్న విజయాలను నెమరువేసుకోండి. మిమ్మల్ని మీరు ఉన్నతంగా ఊహించుకోండి. అలాగే మీ చిన్నా నాటి విశేషాలు గుర్తుకు తెచ్చుకోవడం. మంచి మ్యూజిక్ వినడం.. ఇలా మీకు నచ్చిన పనిలో నిమగ్న మైపోయి బాధ నుంచి విముక్తి పొందండి. అప్పటికీ ఫలితం లేక పోతే ఓ వారం పాటు నచ్చిన ప్రదేశాలకు వెళ్లి రండి.
- మీరు అమితంగా ఆరాధించే, బాగా ఇష్టపడే వ్యక్తులతో వీలైనప్పుడల్లా మాట్లాడుతూనే ఉండండి.
- మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి, శారీరక ఫిట్‌నెస్‌ను సొంతం చేసుకోవడానికి సరైన వ్యాయామం కూడా కీలకమే. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి. దీనివల్ల ఫీల్‌గుడ్ ఎండార్ఫిన్లు విడుదలై మనసు ఆనందంగా, ఆహ్లాదంగా ఉండేలా చేస్తాయి. అందుకే వాకింగ్, జాగింగ్ స్విమ్మింగ్, యోగా, ఏరోబిక్స్, టెన్నిస్..ఇలా నచ్చి అంశానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు కేటాయించండి. రోజంతా ఆనందంగా గడిపేయండి.



- ఒత్తిడి పెరిగిపోవడం, మానసిక ప్రశాంతత కరువవడం..ఇలాంటి సమస్యలన్నింటికీ నిద్ర లేకపోవడమే ప్రధాన కారణమని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే ప్రతి రోజూ కనీసం ఏడెనిమిది గంటలైనా నిద్రపోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఒకవేల నిద్ర పట్టకపోతే?అంటారా.. అయితే రాత్రుళ్లు బాగా నిద్ర పట్టాలంటే సాయంత్రం ఆరు తర్వాత కాఫీ, టీ వంటి కెఫీన్ ఉండే ఆహార పదార్థాలు తీసుకోకపోవడమే మంచిది.
- సరైన మెతాదులో నీరు తాగడమూ ముఖ్యమేనని మర్చిపోకండి. అలాగని శీతల పానీయాలు, సోడాలు తీసుకోకపోవడం మంచిది. వీటికి బదులుగా పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ.. లాంటివి అటు ఆరోగ్యానికి.. ఇటు మనసుకు హాయినిచ్చే పానీయాలు. అలాగే కాఫీ, టీలను కూడా సాధ్యమైనంత మితంగా తాగడం మంచిది.



- తీసుకునే ఆహారంలో పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోండి. జంక్ ఫుడ్‌కు సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిది. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు మరింత బద్దకానికి కారణమవుతూాయి. కాబట్టి వీటినీ వీలైనంత దూరం పెట్టడానికి ప్రయత్నించండి. మీ అలవాట్లలోనూ, జీవన శైలిలోనూ తగినన్ని మార్పులు చేసుకున్నప్పటికీ డిప్రెషన్ లక్షణాలు ఇంకి వేధిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనేసంబంధిత నిపుణులను

# తపనను నెరవేర్చుకోవడానికి వయసుతో పనిలేదు..



**పదవీ విరమణ అంటే.. పని నుంచి విరామం పొంది విశ్రాంతి తీసుకునే సమయం. కానీ తనకు పనిలోనే విశ్రాంతి దొరుకు తుందంటారు రాయ్‌పూర్‌కు చెందిన శుభాంగి ఆప్టే. ఉద్యోగంలో కొనసాగుతున్నంత సేపూ తీరిక లేకుండా గడిపిన ఆమె. పదవీ విరమణ పొందాక తన మనసులోని అభిరుచులపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో కీ రింగ్ సేకరణ దగ్గర్నుంచి పర్వతారోహణ వంటి సాహసాల దాకా.. ఆమె దృష్టి పెట్టని అంశం లేదంటే అతిశయోక్తి కాదు. అంతేనా.. తన వంతుగా సమాజ సేవకూ పూనుకున్నారు శుభాంగి. ఇలా తన ఆసక్తులకు పదును పెడుతూ పలు రికార్డుల్నీ సొంతం చేసుకున్నారు. తపనను నెరవేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదంటోన్న ఈ రికార్డుల బామ్మ స్ఫూర్తి గాథ తెలుసుకుందాం.**

రాయ్‌పూర్‌కు చెందిన శుభాంగి ఆప్టే వయసు 70 ఏళ్లు. హోమ్‌సైన్స్‌లో బిఎస్సీ, సైకాలజీలో ఎంఎ పూర్తిచేసిన ఆమె. చదువుకు తగ్గ ఉద్యోగం సంపాదించుకున్నారు. అయితే పెళ్లయ్యాక ఇంట్లో అత్తమామల బాధ్యత ఉండడంతో ఆమె ఉద్యోగం చేయకుండా అడ్డుపడాలని చూశారు. అయినా ఈ రెండింటినీ బ్యాలన్స్ చేస్తూ మరీ ఉద్యోగం చేశారు శుభాంగి.

**పనిలోనే సంతోషం...** శుభాంగి-సంజయ్ ఆప్టే దంపతులకు ఇద్దరు పిల్లలు సంతానం. కొడుకు దుబాయ్‌లో, కూతురు ముంబయిలో స్థిరపడ్డారు. ఇద్దరికీ పెళ్లిళ్లు, సంతానం.. ఇలా బాధ్యతలన్నీ తీరి పోయాయి. దీంతో రిటైర్మెంట్ తర్వాత ఓ ఆలోచన ఆమె మనసులో మొదలైంది. అలాగని ఖాళీగా విశ్రాంతి తీసుకోవడం ఆమెకు ఇష్టం లేదు. ఇదే విషయాన్ని భర్తతో చర్చించి.. పదవీ విరమణ తర్వాత తన అభిరుచులపై దృష్టి పెట్టాలనుకున్నారామె. ఇందుకు ఆమె భర్త కూడా ప్రోత్సహిందంతో ఆనందంగా అడుగు ముందుకు వేశారు. రిటైరయ్యాక హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చుగా అన్నారు చాలామంది. కానీ నాకు పనిలోనే విశ్రాంతి దొరుకుతుంది. ఖాళీగా కూర్చొని అనవసరమైన ఆలోచనలతో మనసు పాడుచేసుకోవడం కంటే. నచ్చిన పనులు చేస్తూ ప్రశాంతంగా ఉండడం మేలనిపించింది. అందుకే పదవీ విరమణ తర్వాత నా అభిరుచులపై దృష్టి పెట్టా..' అంటారు శుభాంగి.

**'కీ రింగ్ కలెక్షన్'తో మొదలుపెట్టి!** అరవై ఏళ్ల వయసులో ఉద్యోగ విరమణ చేసిన శుభాంగి.. ఆపై కీ రింగ్ కలెక్షన్‌తో తన అభిరుచుల చిట్టా విప్పారు. బంధువులు తెలిసిన వాళ్లు, ఇరుగుపొరుగు వాళ్లు, దుకాణదారులు.. ఇలా అందరి దగ్గర్నుంచి సుమారు 3,500లకు పైగా కీ రింగ్స్‌ని పోగు చేసి వాటితో ఓ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. అలాగే తాను వెళ్లిన చోట కూడా విభిన్న కీ రింగ్స్‌ని కనిపిస్తే వాటినీ కొనేవారు. ఇలా ఈ అభిరుచి ఆమెను 2007లో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో' చోటు సంపాదించేలా చేసింది. ఆ తర్వాత ఆసక్తితో హోటల్ మెనూ, ఫుడ్ మెనూ.. వంటివీ పోగు చేశారు శుభాంగి. ఇక ప్రయాణాలంటే ఆమెకు మరీ మక్కువ . ఉద్యోగం చేస్తున్నప్పుడు తీర్చుకోలేని ఈ ముచ్చటనూ రిటైరయ్యాక తీర్చుకున్నానంటున్నారీ బామ్మ. 'పదవీ వివరమణ పొందాక నా కాళ్లకు రెక్కలొచ్చిన్నట్లనిపించింది. అందుకే ఓ ఏడాది కాలంలోనే సుమారు 145 రోజులు ప్రయాణాల్లోనే గడిపా. ఈ క్రమంలో ఢిల్లీ, మహారాష్ట్ర, బిహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు.. ఇలా సుమారు 13 రాష్ట్రాల్లో పర్యటించా.



**బ్యాగ్ ఆంటీ !..........** తన లక్ష్యాల్లో సమాజ సేవకూ అత్యంత ప్రాధాన్యమిచ్చారీ రాయ్‌పూర్ బామ్మ. ఈ క్రమంలో అంద బాలల కోసం హనుమాన్ చాలీసా, రామాయణం, మహాభారతం.. వంటి ఇతిహాస పుస్తకాలు, భక్తి శ్లోకాల్ని బ్రెయిలీలిపిలో అచ్చు వేయించి ఉచితంగా పంపిణీ చేశారు. మరోవైపు ప్లాస్టిక్ పైనా యుద్ధం ప్రకటించారు శుభాంగి. రాయ్‌పూర్ నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి కంకణం కట్టుకున్న ఆమె.. ఈ క్రమంలో తనకు ప్రావీణ్యం ఉన్న కుట్టు మిషన్ నైపుణ్యాల్ని వినియోగించుకున్నారు. వేల సంఖ్యలో క్లాత్, కాటన్ బ్యాగ్స్ కుట్టి ఉచితంగా పంపిణీ చేసేవారు. ఇలా ఇప్పటిదాకా సుమారు 40 వేలకు పైగా బ్యాగ్స్‌ని అందించారామె. ఇలా పర్యావరణహితం కోరి ఆమె చేస్తోన్న ప్రయత్నాన్ని గుర్తించిన రాయ్‌పూర్ ప్రభుత్వం.. ఆమెను 'నో ప్లాస్టిక్ క్యాంపెయిన్'కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించి గౌరవించింది. దీంతో పాటు నేషనల్ హ్యూమన్ రీసెర్చ్ అవార్డ్-2019తో పాటు మరెన్నో అవార్డులు ఆమెను వరించాయి. అంతేకాదు. అక్కడి ప్రజలు తనను ముద్దుగా ఆంటీ విత్ ఎ బ్యాగ్ అంటూ పిలుచుకుంటారని చెబుతూ సంతోషపడుతున్నారామె.

**మహిళలకు అండగా....** గృహహింస, ఇతర సమస్యలతో కొంత మంది మహిళలు స్థానిక మహిళా పోలీస్ స్టేషన్‌ని ఆశ్రయిస్తుం టారు. అలాంటి వారికీ అండగా నిబడుతున్నారు శుభాంగి. గత 12 ఏళ్లుగా రాయ్‌పూర్‌లోని మహిళా పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలర్‌గా కొనసాగుతోన్న ఆమె. తన మాటలతో మహిళల్లో ఉన్న భయాల్ని పోగొట్టి ధైర్యాన్ని నింపుతున్నారు. 'రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికే కానీ వయసుకు కాదు. కాబట్టి మన లక్ష్యాలు, అభిరుచులపై దృష్టి పెట్టేందుకు ఇదే మంచి సమయం. మావారు, పిల్లల ప్రోత్సాహంతో ఏడు పదుల వయసులోనూ ఎంతో చురుగ్గా ముందుకు సాగుతున్నా. అంటోన్న ఈ రాయ్‌పూర్ దాదీకి పర్వాతారోహణలోనూ ప్రవేశం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సర్పాస్, నైనిటాల్,డల్హౌసీ.. వంటి పర్వతాల్ని అధిరోహించిన శుభాంగి.. భవిష్యత్తులో మరిన్ని పర్వతాలను లక్ష్యంగా చేసుకున్నానంటున్నారు. ❑

## చెలి చిట్కా

ఉన్ని వస్త్రాలపై పడిన నూనె మరకలు పోవాలంటే కొద్దిగా పెరుగును ఆ ప్రాంతంలో రాసి పావు గంటాగి ఉతి కేయాలి. ❑



తల దువ్వుకునేప్పుడు జుట్టురాలితే అది దుస్తులపైనే ఎక్కువగా అంటుకుంటుంది. ఇంకా కొన్ని రకాల వస్త్రాలైతే ఒకటి రెండు సార్లు ఉతికితే దాంట్లోంచి పీచులు బయటికొస్తాయి. వీటన్నింటిని శుభ్రం చేయటానికి

# దుస్తులకో దువ్వెన..



వచ్చిన కొత్త పరికరమే హెయిర్, లింట్ రోలర్. దీంతో డ్రెస్సులపై అటూ, ఇటూ రుద్దితే పైన ఉన్న వెంట్రుకలు, పీచులు బయటికొస్తాయి. పీచు ఈ రోలర్‌కున్న ప్లాస్టర్‌కు అంటుకుంటాయి. బాగుంది కదూ. మీరూ ప్రయత్నించేయండి మరి. ❑

# విన్యాసాల వీర వనితలు..



**90** మంది బైకర్ణీలు దేశ రాజధాని నుంచి బయల్దేరారు. వివిధ పట్టణాల్లో పర్యటిస్తూ విన్యాసాలు చేస్తున్నారు. సరదాకి కాదు. ఓ సందేశాన్నీ మోసుకొస్తున్నారు. మహిళా సాధికారతకు, స్త్రీ శక్తికీ చిహ్నంగా ఈ పర్యటనను ప్రారంభించారు. ఇంతకీ వీళ్లవరంటారా? డేర్‌డెవిల్స్ మహిళా బైకర్ల బృందం. సైనికులతో పోటీగా బైకులపై గణతంత్ర వేడుకలు సహా వివిధ సందర్భాల్లో తమ సత్తా చాటింది వీళ్లే ! తాజా సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో దేశ్ కే హమ్ హై రక్షక్ అభియాన్ పేరుతో మహిళా సాధికారతపై అవగాహనను కల్పిస్తున్నారు. మార్చి 9న 75 బైకులపై వీళ్లు ఇండియా గేట్ నుంచి ప్రారంభిమయ్యారు.



ఈ పర్యటన చత్తీస్‌గఢ్‌లో ముగిసింది. తాజాగా ఈ బృందం భోపాల్‌లో పర్యటిస్తోంది. అక్కడ విన్యాసాలు చేసి అందరినీ అబ్బుర పరిచినప్పటిదీ చిత్రం. రోజుకు 300-350 కిమీలు ప్రయాణిస్తున్నాం. మాకు మద్దతుగా ఎంతోమంది మహిళలు ర్యాలీలో పాల్గొంటున్నారు. వాళ్ల ప్రేమ, అభిమానాలు, గౌరవం మర్చిపోలేం. ఈ ర్యాలీతో ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలవడం ఆనందంగా ఉంది అన్నారు ర్యాలీకి నాయకత్వం వహిస్తోన్న డిప్యూటీ కమాండెంట్ తారాదేవి. 37 ఏళ్ల అనుభవం ఈవిడది. శ్రీనగర్ నుంచి శ్రీలంక వరకు ఎన్నో ప్రాంతాల్లో పనిచేసిందావిడ. ఈ బృందం ప్రయాణించిన ప్రాంతాల్లో సిఆర్‌పిఎఫ్ బృందం, అధికారులు ఎదురేగి స్వాగతం పలుకుతున్నారు. వారి విన్యాసాలు, ఆ ధైర్యానికి సలాం కొడుతున్నారు. మనమూ సెల్యూట్ కొడదామా మరి. ❑

ఇంటి పనీ, ఆఫీసు పనీ అంటూ మన ఆహారం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టం. దాంతో వేసవిలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశాలూ ఉన్నాయి. అలా కాకుండా నీటిశాతం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు.

- పెరుగులో విటమిన్ ఎ,బి-12, క్యాల్షియం, సోడియం, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. దీంతో శరీరానికి కావాల్సిన పోషకాలను ఇది ఎక్కువ మోతాదులో ఇస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి, ఎముకలు బలంగా ఉండేలా చేస్తుంది. ఒత్తిడిని అదుపులో ఉంచడమే కాక చర్మం నిగారించేలా

# వేసవిలో ఇవి తిందాం



చేస్తుంది. వేసవిలో పెరుగు రోజూ తీసుకుంటే ఎండ తాపం నుంచి కాపాడుతుంది.

- వడదెబ్బ తగలకుండా కాపాడేందుకు ముందు వరుసలో ఉండేవి కొబ్బరినీళ్లు. వీటిలో ఉండే పాస్ఫరస్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రోజంతా తాజాగా ఉంచడమే కాకుండా కిడ్నీలో రాళ్లనూ కరిగిస్తుంది. కొబ్బరినీళ్లు ఎలక్ట్రోలైట్లతో నిండి ఉండటం వలన మంచినీళ్ల కంటే ఇవే మేలని నిపుణులు అంటున్నారు.
- వేసవిలో వేపుళ్లు, మసాలా ఆహారం ఎంత తక్కువ తీసుకుంటే అంత మంచిది. మాంసాహారం తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. దానికి బదులుగా ఎక్కువ శాతం ఆకుకూరలకే ప్రాధాన్యం ఇస్తే శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. ఆహారం తేలికగా కూడా అవుతుంది.
- కూరగాయలు, పండ్లతో చేసిన సలాడ్లు తీసుకుంటే వేసవి తాపం దరిచేరదు. కావాల్సిన పోషకాలన్నీ అందటమే కాకుండా, శరీరాన్ని చల్లగా ఉండేలా చేస్తాయి. పండ్ల రసాలు వేసవిలో ఎక్కువ తీసుకోవాలి. వాటిల్లో పంచదారకు బదులుగా బెల్లం వినియోగిస్తే మంచిదంటున్నారు నిపుణులు. ❑

# సర్వజన హితం



**బహుజన హితాయ, బహుజన సుఖాయ** అంటుంది బౌద్ధం. అంటే బహుజనుల హితం కొరకు, సుఖం కొరకు అని అర్థం.

భగవద్గీత, భారతాలు సర్వజనుల హితం కొరకు, సుఖం కొరకు చెప్పబడ్డాయి. అవి కేవలం భారతీయుల కొరకు, అందులోనూ హిందువుల కొరకు ఉన్నాయన్న భ్రమ చాల మందికుంది. కారణం అవి ఈ దేశంలో రూపు దిద్దుకున్నాయి కాబట్టి. సరే, ఈనాడు కరోనా లాంటి రోగాలు విజృంభించి లక్షలాది మందిని కుల, మత, ప్రాంత భేదాలు లేక ప్రాణాలు తీస్తున్నాయి. ఆ రోగాల నుంచి ప్రాణాలను కాపాడ గలిగే మందులు, మాత్రలు, వాక్సిన్లు నేడు ఈ దేశంలో పుష్కలంగా తయారు చేయబడు తున్నాయి. హిందూదేశంలో అవి తయారయ్యాయి కాబట్టి వాటిని హిందూమత ఔషదాలుగా పరిగణించి హిందూవేతరలు, విదేశీయులు వాటిని వాడటానికి తిరస్కరిస్తే వారిని ఏమంటాము? భగవద్గీత, భారతాలు ఈ గడ్డ మీద జన్మించిన వైనప్పటికీ ప్రపంచంలో ఏ మూలలో వున్న ఏ వ్యక్తియైనా మానసిక రుగ్మతలతో బాధపడుతుంటే ఆ వ్యక్తి రోగాన్ని సమూలంగా రూపుణుడు శ్రీ కృష్ణుడే' అని అంటారు భారత వైద్యమండలి అధ్యక్షులు కె.కె.అగర్వాల్. భగవద్గీత మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి, శారీరక రుగ్మతలను పటాపంచలు చేసే సంజీవని' అని మధుమేహం లాంటి దీర్ఘ కలిక వ్యాధులకు గీత శ్రవణం దివ్య ఔషదం అని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఎండోక్రైనాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఒక డాక్టర్ అంటారు. కుల, మత, ప్రాంత, లింగ భేదాలను పాటింపక వినియోగింపబడాల్సిన దివ్య ఔషదాలు భగవద్గీత భారతాలు. వాటి సారాన్ని పిండి, ధారాళంగా పంచుదాం ప్రపంచానికి కంతటికీ.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# మధ్యాహ్నం పూట కునుకు మంచిదట

సంపూర్ణ ఆరోగ్యానికి రాత్రుళ్లు ఎనిమిది గంటలు నిద్రపోతే చాలనుకుంటారు చాలా మంది. కానీ రాత్రి సుఖనిద్రకు తోడు మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు కునుకు కూడా ముఖ్యమే అంటున్నారు ప్రముఖ సెలబ్రిటీ పోషకాహార నిపుణులు అయితే చాలా మంది వృత్తిఉద్యోగాలు, వ్యక్తిగత పనుల రీత్యా మధ్యాహ్నం నిద్రను త్యాగం చేస్తుంటారు. కానీ ఎక్కడున్నా, ఏం చేస్తున్నా.. ఓ అరగంట విరామమిచ్చి కునుకు తీయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయంటున్నారామె. ఇంతకీ,ఏంటవి? మధ్యాహనం ఎప్పుడు, ఎంతసేపు నిద్రపోతే మంచిది?ఈ క్రమంలో గుర్తుంచుకోవాల్సిన విషయాలేంటి? తదితర అంశాలు తెలుసుకుందాం..

మధ్యాహ్నం నిద్రపోతే రాత్రి సరిగ్గా నిద్రపట్టదనుకునే వారు ఎంతోమంది? ఇక మరికొందరు ఆఫీస్‌లో ఉండడం, ఇంట్లో పనులతో తీరిక లేకుండా గడపడంతో కునుకు తీసేందుకు వారికి సమయమే దొరకదు. నిజానికి మధ్యవయసులో ఉన్న వారికి మధ్యాహ్నం నిద్ర ఎంతో మేలని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల సోమరితనం తగ్గి.. చేసే మనులపై మరింత శ్రద్ధ పెట్టగలుగుతాం. ఇలా కాసేపు కునుకు తీయడం వల్ల జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు ఉత్సాహం, పనిలో నాణ్యత ప్రదర్శించగలుగుతామంటున్నారు నిపుణులు ❑



# హుమ్మస్ చట్నీ



ఇడ్లీ, దోసె, వడ లాంటి టిఫీన్లను మనం చట్నీలో నంజుకుని తింటుంటాం కదా.. అలాగే ఈ మధ్య ప్రాచ్చత్య దేశాలకు చెందినవాళ్ల హుమ్మస్‌ను ఎంతో ఇష్టంగా తింటుంటారు. బ్రెడ్‌ను దీంట్లో ముంచుకుని తింటే భలే ఉంటుందంటారు. ఇంతకీ దీన్నెలా చేస్తారంటే పెద్ద సెనగలను ఉడికించి, నీళ్లు వడకట్టి దాంట్లో నువ్వులు, వెల్లుల్లిరేకలు వేసి మెత్తగా మిక్సి పడ తారు. చివరగా కాసత్త నిమ్మరసం పిండుతారు. అలాగే ఉడికించిన సెనగల్లో బీట్‌రూట్ కలిపితే గులాబీరంగు హుమ్మస్ సిద్ధమవుతుంది. దీంట్లో పాలకూరను కలిపితే పచ్చగా, చూడముచ్చటగా ఉండి కనువిందు చేస్తుంది. రకరకాల రంగులు, రుచుల్లోని హుమ్మస్‌లు ఇప్పుడు అమెరికా సూపర్ మార్కెట్లలోనూ అందుబాటులో ఉంటున్నాయట. అయినా కమ్మగా, రుచిగా ఉండే సెనగల పచ్చడి పాచ్యత్యుల మనసులనూ దోచేయడంలో ఆశ్చర్యం ఏముంది. ❑



# ఐపిఎల్ పాయింట్లపట్టికలో రాజస్థాన్ రాయల్స్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌ప్రారంభం అయి పదిరోజులు గడిచింది. టోర్నీలోని పదిజట్లలో ఓ రెండు టీమ్స్ మినహాయిస్తే మిగిలిన జట్లన్నీ మూడేసి మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఓరెండుజట్లు మాత్రం ఇంకా గెలుపు ప్రారంభించలేదు. పంజాబ్‌కింగ్స్‌పై గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయంతో పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచి చిట్టచివరిస్థానంనుంచి 8వ స్థానానికి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ పట్టికలో నంబర్‌వన్ స్థానంలో నిలవగా టోర్నీలోని పది జట్లు కనీసం ఒక్క మ్యాచ్‌లోనయినా ఓటమిని ఎదుర్కొన్నాయి. దాంతో ఏటీమ్‌ని కూడా ఫేవరేట్‌గాపరిగణించేపరిస్థితి లేదు. ఐపిఎల్ పాయింట్లపట్టికలో తొలతి ఆరుస్థానాల్లో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్, గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్,పంజాబ్‌కింగ్స్ జట్లు మూడేసి మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలు ఒక ఓటమితో నిలిచాయి. దాంతో ఈ ఆరుజట్లు నాలుగేసి పాయింట్లతోనిలిచినా నెట్‌రన్‌రేట్‌లో తేడాలకారణంగా టాప్ ఆరుస్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు రెండుమ్యాచ్‌లు ఆడి ఒక విజయంతో ఏడోస్థానంలో నిలవగా సన్‌రైజర్స హైదరాబాద్‌మూడు మ్యాచ్‌లు ఆడి రెండు ఓటములతో ఎనిమిదోస్తానంలో ఉంది. ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబయి ఇండియన్స్‌మాత్రం రెండు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ ఓడింది. దాంతో ఆజట్టు తొమ్మిదవ స్థానానికి పరిమితం కాగా ఢిల్లీక్యాపిటల్స్‌మూడు మ్యాచ్లఉ ఆడి మూడింటా ఓటమి పాలయింది. చివరిస్థానంలో నిలిచింది. మే 20 వరకూ ఐపిఎల్ 2023 సీజన్‌లీగ్‌దశమ్యాచ్‌లు జరుగుతాయి. అప్పటికి పాయింట్ల పట్టికలో టాప్‌ఫోర్‌లోనిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తాయి. మిగిలిన ఆరుజట్లు ఇంటిబాట పట్టకతప్పదు. వచ్చేనెల 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. గత ఏడాది గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్‌రాయల్స్ జట్లుమధ్య ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద వేదికగా జరిగింది. గుజరాత్ విజేతగా నిలిచింది. 2019 తర్వాత అన్నిజట్లు తమ సొంతగడ్డపై ఏడుమ్యాచ్‌లు, ప్రత్యర్థి సొంతగడ్డపై మిగిలిన ఏడు మ్యాచ్‌లు ఆడుతున్నాయి. లీగ్‌దశలోప్రతిజట్టు 14 మ్యాచ్‌లను ఆడనున్నది.

# మైబేబీ రింకూసింగ్.. షారూక్ పొగడ్తలు





**ముంబయి:** కోల్‌కత్తానైట్‌రైడర్స్ మ్యాచ్‌కు అనూహ్యరీతిలో విజయం తెచ్చిపెట్టిన రింకూసింగ్‌ను ఫ్రాంచైజీ యజమాని బాలివుడ్ బాద్‌షా ప్రశంసలతో ముంచెత్తాడు. రింకూసింగ్‌తనకు కొడుకులాంటివాడని వ్యాఖ్యానించాడు. కెకెఆర్‌లో ఆతడు ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టమైన ఆటగాడని ఎన్నో ఏళ్లుగా జట్టులో ఉన్నాడని, ప్రతి ఒక్కరూ ఆతడిని ఇష్టపడతారని అన్నాడు. తనకు ఇచ్చిన ఛాన్స్ సద్వినియోగంచేసుకునేందుకు తన ఒంట్లోనిప్రతి రక్తపు బొట్టును అణువణువులో దాడున్న శక్తిని వినియోగిస్తాడని ప్రశంసించాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ కోల్‌కత్తాజట్టుకు స్టార్‌రింకూసింగ్ అని ఆకాశానికి ఎత్తేసాడు. షారూక్‌ఖాన్ తన వ్యాఖ్యల్లో రింకూ మైబేబీ అంటూ ఆకాశానికి ఎత్తేశాడు. కెకెఆర్‌మాజీ ప్లేయర్‌కూడా రింకూ ఇన్నింగ్స్‌పై స్పందించి అంతటి ఒత్తిడిలో కూడా రింకూ వరుసగా ఐదు సిక్సర్లు బాదేశాడు. కఠిన పరిస్థితుల్లో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం మామూలు విషయం కాదని, తను ఒక బంతిని మిస్‌చేసినా మ్యాచ్‌చేజారిపోయేది. కానీ తను అలా కానివ్వలేదని భజ్జీ ప్రశంసించాడు. దేశవాళి క్రికెట్‌లో సత్తాచాటిన లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్ రింకూను కెకెఆర్‌కొనుగోలుచేసిఐపిఎల్‌లో ఛాన్స్ ఇచ్చింది.



# విజయ్‌శంకర్‌కు వరల్డ్‌కప్‌ఛాన్స్?

## సోషల్ మీడియాలో ఫ్యాన్స్ డిమాండ్

కోల్‌కత్తా: ఐపిఎల్ సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆల్ రౌండర్ విజయ్ శంకర్ బ్యాట్‌తో చెలరేగిపోయాడు. 18 ఓవర్లుముగిసేనాటికి 13 బంతుల్లో 22పరుగులతో క్రీజ్‌లో ఉన్న విజయ్‌శంకర్ చివరిరెండుఓవర్లలో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 19వ ఓవర్‌లో రెండుఫోర్లు, రెండు సిక్సులుబాదినశంకర్‌చివరిలో హ్యాట్రిక్‌సిక్స్‌లు బాదేసాడు. ఈక్రమంలో 21 బంతుల్లోనే అర్ధశతకం పూర్తిచేసుకున్న విజయ్‌శంకర్ మ్యాచ్‌ముగిసే సమయానికి 24 బంతుల్లో 63 పరుగులతో విజేతగా నిలిచాడు. అంటే చివరి 11 బంతుల్లో ఆతడు 41 పరుగులుచేసాడు. దీనితో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లుముగిసేసమయానికి నాలుగు వికెట్లనష్టానికి 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ కొంతకాలంగా మంచి ఫామ్‌లో ఉన్నాడు. రంజీట్రోఫీలో తొమ్మిది ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, రెండు అర్ధశతకాలు ఈ తమిళనాడు బ్యాటర్ బాదాడు. 483 పరుగులు చేసాడు. ఐపిఎల్‌లో ఇప్పటివరకూ మూడు ఇన్నింగ్స్‌లో 175 స్ట్రైకరేట్‌తో 119 పరుగులుతీసాడు. దీనితోప్రపంచకప్‌లో ఆతడు ఆడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ మీమ్స్ ట్వీట్లు వెల్లువెత్తించారు. ఈ ఏడాది భారత గడ్డపైనే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో టీమిండియాలో ఖాళీగా ఉన్న నాలుగోస్థానంపై విజయ్‌శంకర్‌ను తీసుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి.

# మళ్లీ లవ్ ఇన్నింగ్స్ షురూ చేసిన శిఖర్‌ధావన్

**ఛండీఘర్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమి చవిచూసినా అజేయంగా 99 పరుగులుచేసి తన సత్తాచూపించి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును గెలిచిన శిఖర్‌ధావన్ మళ్లీప్రేమలో పడ్డాడు. తన వ్యక్తిగత జీవితానికి






సంబంధించిన ఈ కీలక అంశాన్ని ఎవరితోనో షేర్‌చేస్తూ కనిపించాడు. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ధవన్ ఈ విడియోలో మాట్లాడుతూ ఢిల్లీలోని ఓఫామ్‌హౌస్ పార్టీలోఒక వ్యక్తిని కలిసానని, ఆమెను తొలిచూపులోనే ప్రేమించానని, ఆమెను చూడగానే తన జీవితంలో ఎన్నడూలేని క్లారిటీ వచ్చిందని, ఆమెను అలాగే చూస్తూ ఉండిపోయానని, ఆమె మాట్లాడుతుంటే వింటూ ఉండిపోయానని అన్నాడు. ఆ తర్వాత రెండురోజుల్లో తామిద్దరం కలిసి ఒకే ఇంట్లో ఉన్నామన్నాడు. ఓవ్యక్తితో సెట్ అవుతుందనిఅనిపిస్తే వెయిట్‌చేయడం దేనికి పాతవిషయాలు మర్చిపోయి కొత్తజీవితం ప్రారంభించడమేనన్నాడు. ధావన్ వ్యాఖ్యలను బట్టి ఆ మహిళ తెలియకపోయినా కొత్తజీవితంలోకి వచ్చిందని మాత్రం క్లియరయింది. ధావన్ కొత్త ఇన్నింగ్స్‌ప్రారంభించాడంటూ పోస్టులు వెల్లువెత్తాయి. ఎనిమిదేళ్ల వివాహ బంధం తర్వాత ధావన్ 2021లో భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయి ఒంటరిగానే కొనసాగుతున్నాడు.



# ఆఫీస్‌బేరర్స్ భత్యాలు పెంచిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బిసిసిఐలోపనిచేసే ఆఫీస్ బేరర్స్ భత్యాల పరంగా సంస్థ కీలకనిర్ణయం తీసుకుంది. విదేశీ పర్యటనలకువెళ్లే ఆఫీస్ బేరర్స్ భత్యా లను ఎంచింది. అలాగే ఫస్ట్‌క్లాస్ టికెట్‌తోప్రయాణించేందుకు అనుమతి నిచ్చింది. రోజువారి అలవెన్సును వెయ్యిడాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తాజాగా అపెక్స్ కౌన్సిల్ భేటీలో బిసిసిఐ ప్రతిపాదించినా ఇలాంటి సౌకర్యాలు గత ఏడాది అక్టోబరునుంచే అమలుకు తెచ్చింది. సుమారు ఏడేళ్ల తర్వాత రోజువారి అలవెన్స్‌ల్లో మార్పులుచేసింది. అంతకుముందు 750డార్లు ఉండే అలవెన్స్‌ను వెయ్యిడాలర్లకుపెంచింది. ఇక దేశంలో జరిగే సమావేశాలకు హాజరయ్యే బిసిసిఐ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్తకార్యదర్శి సహా ఆఫీస్ బేరర్లకు రోజుకు రూ.40వేల అలవెన్స్‌ను బిసిసిఐ చెల్లిస్తోంది. బిజినెస్ క్లాస్ టికెట్‌ప్రయాణ సదుపాయం కల్పిస్తుంది. వర్క్‌ట్రావెల్‌కోసం రోజుకు 30వేలు, సూట్‌రూమ్ బుక్‌చేసుకునే వెసులుబాటు ఉంది. ఐపిఎల్ ఛైర్మన్‌కు కూడా ఆఫీస్‌బేరర్స్ కేటగిరీలో అలవెన్సులు వర్తిస్తాయి. బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్, ఇండియన్‌క్రికెటర్స్ అసోసియేసన్ సభ్యులుకూడాత్రైమాసిక సమావేశాలకువెళితే రూ.40వేలు, విదేశీపర్యటనలకు వెళితే 500 డాలర్లను రోజువారి అలవెన్సులుగా చెల్లిస్తుంది. ముగ్గురుసభ్యులున్న క్రికెట్ సలహా కమిటీ, పురుష మహిళా జట్లప్రధానకోచ్‌లు హాజరయ్యే ప్రతి సమావేశానికి రూ.3.5 లక్షలు ఇస్తుంది. సమావేశాలకోసం విదేశీ టూర్లు అవసరం లేనప్పటికీ ఒకవేళ వెళితే రోజుకు 400 డాలర్లుచెల్లిస్తారు. వీరంతా గౌరవ పదవుల్లో ఉండే ఆఫీస్ బేరర్ల కేటగిరీలోనికి వస్తున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. బిసిసిఐ సిఇఒకు విదేశీపర్యటనకువెళితే 650 డాలర్లు, స్వదేశంలో అయితే 15 వేలు భత్యంగా చెల్లిస్తారు.

# రింకూసింగ్ బ్యాట్ నాదే!: నితీష్‌రాణా



కోల్‌కత్తా: ఓటమినిరాశలో కూరుకుపోయిన సమయంలో సహచరుల్లో ఉత్తేజాన్ని పంచిన బ్యాట్‌కావడంతో చివరి ఐదు బంతులను గ్రౌండ్ వెలుపలకు పంపించిన యువబ్యాటర్‌చేతిలోని అస్త్రం ఎవరిది? రింకూసింగ్‌ది కాదా అంటే అవుననే సమాధానం వస్తోంది. రింకూసింగ్ ఆడిన బ్యాట్ ఆతడిది కాదట. బ్యాట్‌వెనుక ఉన్న రహస్యాన్ని కోల్‌కత్తా కెప్టెన్ నితీష్‌రాణా బయటపెట్టాడు. ఈ బ్యాట్ తనదేనని తొలుత ఇవ్వకూడదని అనుకున్నట్లు చెప్పాడు. ఈ సీజన్‌లో తొలిరెండు మ్యాచ్‌లను ఇదే బ్యాట్‌తో ఆడాను. ఇంతకుముందు సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలోను చాలా మ్యాచ్‌లు ఆడా. గత ఏడాది ఐపిఎల్‌లోనూ ఇదే బ్యాట్‌తో నాలుగైదు మ్యాచ్‌లను బ్యాటింగ్‌చేసా. గుజరాత్‌తోమ్యాచ్ సందర్భంగా రింకూసింగ్ నా బ్యాట్‌ను అడిగాడు. అయితే ఆతడికి ఇవ్వాలని అనుకోలేదు.డ్రెస్సింగ్‌రూమ్‌నుంచి ఎవరో దానిని రింకూసింగ్‌కు ఇచ్చారు. గుజరాత్‌మీద అదరగొట్టేశాడు. కాబటి ఈబ్యాట్ ఇకనుంచి రింకూదే అవుతుంది. ఆ లక్కీబ్యాట్‌ను ఆతడినుంచి నేను వెనక్కి తీసుకోబోనని నితీష్ వెల్లడిస్తూ రింకూసింగ్‌ను భుజాలపైకి ఎత్తుకుని అభినందనలతో ముంచెత్తాడు. మరోపక్క లార్డ్ రింకూసింగ్ అంటూ ఐదు సిక్సర్లు సాధించిన రింకూకు అభినందనలు వెల్లువెత్తాయి. అనన్యపాండే, ఐసిసి, మహ్మద్‌కైఫ్, శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్ వంటి మహామహులు రింకూసింగ్ ఆటతీరును ఆకాశానికి ఎత్తేస్తూ అభినందించారు.

# వాణిజ్యం


# వడ్డీరేట్ల పెంపునకు ఆర్‌బిఐ బ్రేక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మళ్లీ వడ్డీరేట్లను పెంచేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఏప్రిల్ సమావేశాల్లో వడ్డీరేట్ల పెంపు పాస్ చేసినట్లు వెల్లడించింది. అయితే చాలా మంది ఈ క్రమంలో 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు పెంపును అంచనా వేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు కూడా రేట్ల పెంపుకు బ్రేకులు వేయాలని యోచిస్తున్నాయి. ఇండియాచాట్స్ డాట్ కామ్ వ్యవస్థాపకుడు శ్రీవాస్తవ అంచనాల ప్రకారం రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను ప్రస్తుతం ఉన్న స్థాయిలోనే దీర్ఘకాలం కొనసాగించవచ్చని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం పూర్తిగా తగ్గలేదని, ఈ అంశంలో జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, పోలాండ్ సెంట్రల్ బ్యాంకులు రేట్లపెంపును ఇప్పటికేనిలిపివేశాయి. యుఎస్ బ్యాంకింగ్ సంక్షోభం భయాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు తాకుతాయనే ఆందోళనల నేపథ్యంలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 6న నిర్వహించిన ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంలో రెపో రేటును యధాతథంగా ఉంచాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. ఏప్రిల్5న పోలాండ్ సెంట్రల్ బ్యాంకు ప్రస్తుత వడ్డీరేట్లను 6.75 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించింది. ఆర్‌బిఐ పాలసీ ప్రకటనపై భారతీయ బాండ్ ఈల్డ్ మార్కెట్ హర్షం వ్యక్తంచేసింది. ఈ క్రమంలో 10 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.267శాతం నుంచి 6బిపిఎస్ తగ్గి 7.204 శాతానికి చేరుకుంది. 5 సంవత్సరాల బాండ్ ఈల్డ్ మునుపటి ముగింపు 7.142 శాతం నుంచి 13 బిపిఎస్ తగ్గి 7.008 శాతం వద్దకు చేరుకుంది. అయితే ఒక సంవత్సరం బాండ్ ఈల్డ్ 23 బేసిస్ పాయింట్లు కోల్పోయి 6.896శాతం వద్ద ముగిసింది.



# పావు గంటలో రూ.400కోట్లు సంపాదించిన రేఖా ఝున్‌ఝున్‌వాలా

**ముంబై, ఏప్రిల్ 10:** ప్రముఖ మహిళా వ్యాపారవేత్త రేఖా ఝున్‌ఝున్‌వాలా మరోసారి వార్తల్లో నిలిచారు. కేవలం 15 నిమిషాల్లో కోట్లాది రూపాయలను ఆర్జించారు. తన పోర్ట్ ఫోలియోలోని టాటా గ్రూపునకు చెందిన టైటాన్, టాటా మోటార్స్ షేర్ల లాభాలతో ఆమె మరింత ధనవంతురాలిగా మారిపోయారు. ఏకంగా 400 కోట్ల రూపాయలను తన నెట్ వర్త్‌కు జోడించుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యాపార వృద్ధి, ఇతర వ్యాపార అప్‌డేట్స్‌తో సోమవారం నాటి మార్కెట్‌లో టైటాన్, టాటా మోటార్స్ షేర్లలో భారీ కొనుగోళ్లు జరిగాయి. రేఖా పోర్ట్‌ఫోలియోలోని షేర్ల మార్కింగ్స్ డీల్స్‌తో ఆమె నికర విలువ ఆకాశానికి ఎగిసింది. ట్రేడింగ్ ఆరంభం 15 నిమిషాల్లోనే టైటాన్ షేరు ధర రూ.2,598.70 గరిష్టానికి చేరింది. క్రితం ముగింపుతో పోలిస్తే రూ.50కుపైనే పెరిగింది. అదేవిధంగా టాటా మోటార్స్ షేరు ధర రూ.32.75కి చేరింది. 2022 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి టైటాన్ కంపెనీ షేర్‌హోల్డింగ్ డేటా ప్రకారం, రేఖాకు 4,58,95,970 టైటాన్ షేర్లున్నాయి. ఇది కంపెనీ మొత్తం చెల్లించిన మూలధనంలో 5.17 శాతం. కాబట్టి సోమవారం సెషన్‌లో మొదటి 15 నిమిషాల్లో టైటాన్ షేరు ధర పెరిగిన తర్వాత రేఖా నికర విలువ దాదాపు రూ.230 కోట్లు పెరిగింది. అలాగే టాటా మోటార్స్ షేర్లు 5,22,56,000షేర్లు లేదా కంపెనీలో 1.57 శాతం వాటి. కాబట్టి రేఖా నికరవిలువలో మొత్తం పెరుగుదల దాదాపు రూ.170 కోట్లు. కాగా ప్రముఖ పెట్టుబడిదారుడు, దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా సతీమణి రేఖా ఝున్‌ఝున్‌వాలా.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో సెషన్‌లోనూ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు నాలుగు వారాల గరిష్టం వద్ద స్థిరపడడం విశేషం. చివరికి సెన్సెక్స్ 13.54 పాయింట్ల స్వల్ప లాభంతో 59,846.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.90 పాయింట్ల లాభంతో 17,624.05 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టిసిఎస్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, సన్‌ఫార్మా వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. యునైటెడ్‌బ్రూవరీస్ షేరు ఇంట్రాదేలో రూ.1,388.30 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. కంపెనీ భవిష్యత్తు వృద్ధిపై ప్రతికూల అంచనాల నేపథ్యంలో గత మూడు నెలల్లో ఈ స్టాక్ 17 శాతం క్షీణించింది. చివరికి 0.80 శాతం క్షీణించి రూ.1,397.15 వద్ద నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా మోటార్స్ విక్రయాల్లో ఎనిమిది శాతం వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు సోమవారం ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.31 శాతం లాభంతో రూ.460.90 వద్ద నిలిచింది.



# అదానీ గ్రూప్ షేర్ల ర్యాలీ





**ముంబై, ఏప్రిల్ 10:** గురువారం మార్కెట్ల ముగింపు ధరల కంటే అధిక రేట్లలో అదానీ గ్రూప్ షేర్లు ట్రేడవుతున్నాయి. సోమవారం మార్కెట్లో దాదాపు 10 అదానీ గ్రూప్ కంపెనీలు భారీ లాభాల్లో ట్రేడయ్యాయి. మూడు కంపెనీలు 5శాతం అప్పర్ సర్క్యూట్‌లో లాక్-ఇన్ కావడంతో బుల్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీల షేర్లు ఎన్‌ఎస్ఇ, బిఎస్ఇలలో అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. మిగిలిన ఏడు అదానీ షేర్లలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర 2.50శాతానికిపైగా పెరగ్గా, అదానీ పోర్ట్స్ 1.50శాతం, అదానీ పవర్ షేర్లు ఒక శాతం మేర పెరిగాయి. బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ థర్మల్ విద్యుత్ సరఫరా వార్తల నేపథ్యంలో అదానీ పవర్ షేర్లు లాభపడ్డాయి. ఈ ప్రభావం అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లపై కూడా పడింది. భారత ప్రభుత్వం సిఎన్‌జి, పిఎన్‌జీ విషయంలో కొత్త ధరల లెక్కింపు ఫార్ములాను తీసుకొచ్చిన తరుణంలో అదానీ టోటల్ గ్యాస్ షేర్లు లాభపడ్డాయి. ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రారంభించగానే ఆ ప్రయోజనాలను ముందుగా కస్టమర్లకు అందించిన కంపెనీ అదానీ గ్రూప్ కావడం విశేషం. ఈ క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1,792 రూపాయలు, అదానీ గ్రీన్ ఎనర్జీ 899.15 రూపాయలు, అదానీ పోర్ట్స్ 649.2 రూపాయలు, అదానీ పవర్ 194.1రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 1,000.85రూపాయలు, అదానీ విల్మర్ 409.2రూపాయలు, అదానీ టోటల్ గ్యాస్ 906.15రూపాయలు, ఎన్‌డిటివి 195.65 రూపాయలు, ఎసిసి సిమెంట్స్ 1,738 రూపాయలు, అంబుజా సిమెంట్స్ 384.30 రూపాయల వద్ద ట్రేడవుతున్నాయి.

# ఫ్యూచర్ రిటైల్ కోసం 49 కంపెనీల క్యూ..

**ముంబై, ఏప్రిల్ 10:** అప్పుల్లో కూరుకుపోయిన ఫ్యూచర్ రిటైల్ కంపెనీని సొంతం చేసుకోవాలని చాలా సంస్థలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో దాదాపు 49 సంస్థలు తమ ఆసక్తిని వ్యక్తీకరణలను సమర్పించాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం రిలయన్స్ రిటైల్, డబ్ల్యూహెచ్‌ఎస్‌మిత్ ట్రావెల్ లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, జెపి ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, గోర్డాన్ బ్రదర్స్ నేతృత్వంలోని కన్సార్టియం, సహారా ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీలు ఫ్యూచర్ రిటైల్ కోసం తమ ఇఒఐలను సమర్పించిన 49 కంపెనీల్లో ఉన్నాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో ఫ్యూచర్ రిటైల్ షేర్లు 4.17 శాతం పెరిగింది. గత నెలలో ఫ్యూచర్ రిటైల్ లిమిటెడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ డైరెక్టర్ పదవికి కిషోర్ బియానీ చేసిన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం ఫ్యూచర్ రిటైల్ దివాలా ప్రక్రియలో ఉంది. రిజల్యూషన్ ప్రొఫెషనల్ లేఖలోని విషయాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పైగా లేఖను రీకాల్ చేయమని అభ్యర్థించారు. దీనికి ముందు ఫ్యూచర్ రిటైల్ ఆస్తులను ముఖేష్ అంబానీ నేతృత్వంలోని దేశీయ రిటైల్ దిగ్గజం చేజిక్కించుకోవాలని ప్రయత్నించింది. అయితే అప్పట్లో ఫ్యూచర్ గ్రూప్ అమెజాన్ సంస్థలకు మధ్య ఉన్న గొడవల కారణంగా ఆ డీల్ కొలిక్కిరాలేదు. ఆ తర్వాత కంపెనీ మరిన్న ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిన విషయం విదితమే.





# గూగుల్ పేలో లోపం.. ఖాతాల్లోకి 80వేలు

**ముంబై, ఏప్రిల్ 10:** గూగుల్ పే యూజర్ల ఖాతాల్లోకి అకస్మాత్తుగా డబ్బులు వచ్చిపడుతున్నాయి. దీంతో చాలా మందికి అసలు ఏం జరుగుతుందో తెలియడం లేదు. చాలా మంది రెడ్డిట్ వినియోగదారులు తమఖాతాల్లో ఊహించనివిధంగా డబ్బు క్రెడిట్ అయిందని తెలిపారు. ఈ క్రమంలో కొంత మంది ఖాతాల్లో ఏకంగా 1,072 డాలర్లు అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.80వేలు వచ్చాయి. అయితే కంపెనీ కొత్త ఫీచర్లను లాంచ్ చేయడానికి ముందు చేసిన పరీక్షల్లో భాగంగా ఇది జరిగిందని తెలుస్తోంది. సాంకతిక లోపం కారణంగా దీనికి కారణంగా గుర్తించారు. ఈ క్రమంలో గూగుల్ కంపెనీ నుంచి కొంత మందికి ఇప్పటికే ఇ-మెయిల్స్ వచ్చాయని వెల్లడైంది. ఇప్పటి వరకు ఎంత మంది వినియోగదారులు అనుకోకుండా డబ్బు క్రెడిట్‌లను అందుకున్నారనేది అస్పష్టంగా ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో కొంత మందికి చిన్న మొత్తంలో డబ్బు క్రెడిట్ కాగా మరికొందరికి మాత్రం 1000డాలర్ల కంటే ఎక్కువ మొత్తం వచ్చిచేరింది. అయితే ఈమొత్తాన్ని తిరిగి రివర్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు గూగుల్‌తెలిపింది. అయితే అలా చేయలేని పక్షంలో నగదును తమ వద్దేఉంచుకోవాలి. ప్రస్తుతం ఈతప్పిదంవల్లడబ్బు కేవలం గూగుల్ పిక్సెల్ యూజర్లకు మాత్రమే డబ్బు వెళ్లిందా అనే ఆండ్రాయిడ్ యూజర్లకు కూడా జరిగిందాఅనేది ఇప్పటి వరకు తెలియదు.

## ఎక్స్‌ఎల్6, సియజ్ కార్ల ధరలు పెంచిన మారుతి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహనాల తయారీ సంస్థ మారుతి సుజుకి తన ప్రీమియం మోడల్‌కార్లు ఎక్స్‌ఎల్6, సియాజ్ సెడాన్‌ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ద్రవ్యోల్బణ పరిస్థితులు, నియంత్రణ అవసరాల కారణంగా పెరుగుతున్న వ్యయ ఒత్తిడి కారణంగా ఎక్స్‌ఎల్6 మోడల్ ధరలను అన్ని వేరియంట్లపై రూ.15వేలు, సియాజ్ ధరను రూ.11వేల వరకు పెంచినట్లు కంపెనీ తెలిపింది. ధరలను సవరించిన తర్వాత ఎక్స్‌ఎల్6 మోడల్ ప్రారంభ ధర రూ.11.56 లక్షల నుంచి మొదలవనుంది. ఇక సెడాన్ మోడల్‌లో బేసిక్ వేరియంట్‌పై రూ.10,500, మిడ్‌రేంజ్‌పై రూ,6,500, టాప్ మోడల్‌పై రూ.11వేలు పెరిగినట్లు కంపెనీ వివరించింది. ధరల పెంపు ప్రభావాన్ని వీలైనంత వరకు వినియోగదారులకు బదలీ కాకుండా అవసరమైన చర్యలను చేపడుతున్నామని, పెరుగుతున్న తయారీ ఖర్చులు, ముడిసరుకుల పెరుగుదల భారం మధ్య తప్పని సరై కార్ల ధరలను పెంచామని కంపెనీ పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.